

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

పేదలను సంపన్నులను చేయడమే నా లక్ష్యం. పేదరికం లేని సమాజం కోసం రేయింబవళ్లు కృషి చేశాను. ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్నా నెంబర్ వన్‌గా నిలవాలన్న సంకల్పంతోనే నేను పని చేశాను. ఈ క్రమంలో నాపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. నిప్పులా బతికా... నేను ఏ తప్పు చేయలేదు. అంతిమంగా ప్రజాస్వామ్యానిదే విజయం. - నారా చంద్రబాబునాయుడు

**FIRST TELUGU MULTIMEDIA E-PAPER**






# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**Voice of the leader**

పేదలను సంపన్నులను చేయడమే నా లక్ష్యం. పేదరికం లేని సమాజం కోసం రేయింబవళ్ళు కృషి చేశాను. ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్నా నెంబర్ వన్‌గా నిలవాలన్న సంకల్పంతోనే నేను పని చేశాను. ఈ క్రమంలో నాపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. నిప్పులా బతికా... నేను ఏ తప్పు చేయలేదు. అంతిమంగా ప్రజాస్వామ్యానిదే విజయం. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


శాసనసభకు దుర్దినం: అచ్చెన్నాయుడు 3

ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటాం: బాలకృష్ణ 5

అక్రమంగా సస్పెండ్ చేశారు: నిమ్మల 3

వైసీపీ పుట్టిందే ములాఖత్‌లు.. మిలాఖత్‌ల నుంచే కదా: పయ్యావుల 2


## తొలిరోజే 15 మందిపై..

# సస్పెన్షన్ వేటు

### అసెంబ్లీ నేటికి వాయిదా

అమరావతి: వాడీవేడిగా నడిచిన ఏపీ అసెంబ్లీ శుక్రవారానికి వాయిదా పడింది. గురువారం సభ ప్రారంభం నుంచి సభ చంద్రబాబు అరెస్ట్‌పై దద్దరిల్లింది. ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన వెంటనే సభ అట్టుడికింది. చంద్రబాబు అరెస్టు అక్రమమంటూ టీడీపీ సభ్యులు నినాదాలు చేశారు. స్పీకర్ పోడియంలోకి చొచ్చుకుపోయారు. ప్లకార్డులు చేతపట్టి స్పీకర్ ను చుట్టుముట్టారు. ఈ నేపథ్యంలో టీడీపీ సభ్యులపై మంత్రులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వీడియోలు ప్లే చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. దీంతో, తమ వద్ద కూడా మీ వీడియోలు ఉన్నాయని, వాటిని తాము కూడా ప్లే చేస్తామని టీడీపీ సభ్యులు అన్నారు. ఈ గందరగోళం మధ్య సభను స్పీకర్ 10 నిమిషాల పాటు వాయిదా వేశారు. సభ ప్రారంభమైప తరువాత కూడా పరిస్థితిలో మార్పు రాలేదు. సవాళ్లు, ప్రతి సవాళ్లతో హెూరెత్తింది. దీంతో ఎప్పటి మాదిరిగానే టీడీపీ సభ్యుల సస్పెన్షన్‌కు స్పీకర్ తమ్మినేని సీతారాం తెరదీశారు. ఈసారి తొలిరోజే ఏకంగా 15 మంది టీడీపీ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేశారు. అయితే ముగ్గురిని మాత్రం అసెంబ్లీ సెషన్ ముగిసే వరకూ సస్పెండ్ చేశారు. ఎమ్మెల్యేలు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలను

- మిగతా 2లో..





## సభలో భౌతిక దాడులకూ దిగుతారేమో..!

- టీడీఎల్పీ సమావేశంలో సభ్యుల అనుమానం
- చంద్రబాబు అరెస్ట్ అక్రమం.. నేడు కూడా ఈ అంశంపైనే పట్టుబట్టాలని నిర్ణయం
- స్పీకర్ పక్షపాత వైఖరినీ ప్రస్తావించాలన్న ఎమ్మెల్యేలు
- వైసీపీ సభ్యులు ఎంత దుందుడుకుగా వ్యవహరించినా వెనక్కు తగ్గేదే లేదన్న బాలకృష్ణ

2

## హే.. సీతారాం..!

- ఎప్పటికప్పుడు అంతకు మించి అన్నట్లుగా.. అనుచిత వ్యాఖ్యలు, పక్షపాత వైఖరి
- అసెంబ్లీలో స్పీకర్ ఏ విధంగా వ్యవహరించకూడదో మరోసారి చూపించిన తమ్మినేని!



అమరావతి: సమన్వయం, ఓర్పుతో సభను సజావుగా నడిపించాల్సిన స్పీకర్ అనుచితంగా వ్యవహరిస్తే సభలు ఎంతగా పరిహాసమవుతాయో గురువారం నాటి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశం జరిగిన తీరు ప్రత్యక్ష ఉదాహరణగా చెప్పుకోవచ్చు. వాట్ ఈజ్ దిస్. యూ.. పో.. త్... యూజ్‌లెస్ ఫెలో.. ఎవడ్రా చెప్పాడు నీకు... అంటూ విపక్ష సభ్యులైన టీడీపీ ఎమ్మెల్యేలను అసహ్యించుకుంటూ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం చేసిన వ్యాఖ్యలు విస్మయం కలిగించాయి.

2

**తమ్మినేని లీలలు**

- సీఎం మెప్పు కోసం రాజ్యాంగ విలువలకు తిలోదకాలు
- అక్రమార్జన కోసం అడ్డదారులు
- వ్యక్తిగత జీవితంలోనూ అదే విశృంఖలత

4,5






రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం అసెంబ్లీకి ప్రదర్శనగా బయలుదేరిన టీడీపీ ఎమ్మెల్యేలు.

మా అనుమానాలు బలపడుతున్నాయ్..

## జైలులో అంతం చేసేందుకే చంద్రబాబు అక్రమ అరెస్ట్

- లోకేష్ ఆందోళన



అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబును ఏపీ సీఎం జగన్ అక్రమంగా అరెస్ట్ చేయించింది జైలులోనే అంతం చేయడానికేనని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజమండ్రి సెంట్రల్ జైలులోనే ఆయనను హత్య చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబుని సైకో జగన్ అక్రమంగా అరెస్ట్ చేయించింది, జైలులోనే అంతం చేసేందుకే అనే అనుమానాలు బలపడుతున్నాయి. అధారాలు లేని కేసులో అరెస్టు చేసి బెయిల్ రాకుండా రాజమండ్రి సెంట్రల్ జైల్లోనే చంపేందుకు ప్లాన్ చేస్తున్నారు. జెడ్ ప్లస్ భద్రతలో ఉన్న ప్రతిపక్షనేతకి జైలులో హాని తలపెట్టేలా సర్కారు కుట్ర సాగుతోంది. చంద్రబాబుకి జైలులో భద్రత లేదు, విపరీతమైన దోమలు కుడుతున్నాయని చెప్పినా జైలు అధికారులు పట్టించుకోవడం లేదు. జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న రాజమండ్రి రూరల్ మండలం ధవళేశ్వరానికి చెందిన గంజేటి వీరవెంకట సత్యనారాయణ తాజాగా డెంగ్యూ బారినపడి మరణించాడు. చంద్రబాబుకీ ఇలాగే చేయాలని సైకో కుతంత్రాలు అమలు చేస్తున్నాడు. చంద్రబాబుకి ఏం జరిగినా సైకో జగన్ దే బాధ్యత అని నారా లోకేష్ ట్వీట్ చేశారు.

# సభలో భౌతిక దాడులకూ దిగుతారేమో..!

(మొదటి పేజీ తరువాయి)

అమరావతి: తెదేపా అధినేత చంద్రబాబును అరెస్టు చేయడం అక్రమం అనేఅంశంపై అసెంబ్లీలో శుక్రవారం కూడా పట్టుబట్టాలని తెదేపా శాసనసభా పక్షం నిర్ణయించింది. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సభాపతి తమ్మినేని సీతారాం వ్యాఖ్యల పైనా చర్చించారు. సభలో గురువారం జరిగిన పరిణామాలపై పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు విశ్లేషించారు. నిష్పక్షపాతంగా ఉండాల్సిన స్పీకర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని శాసనసభాపక్షం అభిప్రాయపడింది. టీడీపీ సభ్యులను యూజ్ లెస్ ఫెలోస్ అనడం.. వైసీపీని మన వాళ్లంటూ స్పీకర్ సంబోధించడంపై టీడీఎల్పీ అభ్యంతరం వ్యక్తం చేసింది. నిష్పక్షపతంగా ఉండాల్సిన స్పీకర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని నేతలు అభిప్రాయపడ్డారు. స్పీకర్ ఏకపక్ష తీరును శుక్రవారం సభలో ప్రస్తావించాలని ఎమ్మెల్యేలు నిర్ణయించారు. సభలో వైకాపా నేతల తీరు చూస్తుంటే భౌతిక దాడులకు దిగే సూచనలు కన్పిస్తున్నాయని పలువురు నేతలు అభిప్రాయం వ్యక్తం చేశారు. వైసీపీ సభ్యులు ఎంత దుందుడుకుగా వ్యవహరించినా వెనక్కు తగ్గేదే లేదని ఎమ్మెల్యే బాలకృష్ణ అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ అంశంపై శుక్రవారం సభలో ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వొచ్చని ఏపీ తెదేపా అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అభిప్రాయపడ్డారు. ఒక వేళ అదేజరిగితే.. తమకు కూడా అవకాశం ఇవ్వాలని స్పీకర్‌ను పట్టుబట్టాలని నేతలకు సూచించారు. స్పీకర్ అనుమతి ఇవ్వకుంటే అసెంబ్లీ బయట అయినా ప్రజెంటేషన్ ఇచ్చేందుకు సిద్ధమవ్వాలని నిర్ణయించారు. శాసన మండలిలోనూ ఇదే అంశంపై తెదేపా ఎమ్మెల్సీలు పట్టుబట్టనున్నారు.

## టీడీపీ దీక్షా శిబిరంపై వైసీపీ రౌడీమూకల రాళ్లదాడి దుర్మార్గం

**ప్రజలు త్వరలోనే వైసీపీని బంగాళాఖాతంలో నిమజ్జనం చేస్తారు: అచ్చెన్నాయుడు**

అమరావతి: తాడికొండలో టీడీపీ దీక్షా శిబిరంపై వైసీపీ రౌడీమూకల రాళ్లదాడి దుర్మార్గమని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. వినాయక నిమజ్జనానికి వెళ్తూ దీక్షా శిబిరంపై దాడి చేయడానికి సిగ్గుగా లేదా? టీడీపీ కార్య కర్తలపై దాడి చేసి దేవుడిని నిమజ్జనం చేశారు. ప్రజలు త్వరలోనే వైసీపీని బంగాళాఖాతంలో నిమజ్జనం చేస్తారు. ఎమ్మెల్యే నంబూరి శంకర్రావు అనుచరులే దాడికి పాల్పడ్డారు. దీనికి శంకర్రావు బాధ్యత వహించాలి. దాడి చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

**ఇస్రో మాజీ సైంటిస్ట్ నిర్బంధంతో**

## చంద్రబాబు అరెస్ట్‌ను పోల్చిన రామ్మోహన్ నాయుడు

న్యూఢిల్లీ: టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌ను ఆ పార్టీ ఎంపీ రామ్మోహన్ నాయుడు లోక్ సభలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఇస్రో మాజీ శాస్త్రవేత్త నంబినారాయణ్ అక్రమ కేసులను ఉటంకించారు. గురువారం లోక్ సభలో ఆయన మాట్లాడుతూ... నంబి నారాయణ్‌ను తప్పుడు కేసులతో ఎలా అయితే నిర్బంధించారో తమ పార్టీ అధినేతను కూడా అలాగే అరెస్ట్ చేశారని మండిపడ్డారు. ఎంతోమంది యువనాయకులకు స్ఫూర్తినిచ్చిన చంద్రబాబుపై రాజకీయ కక్ష సాధింపులో భాగంగా తప్పుడు కేసులు పెట్టారన్నారు. రూ.43వేల కోట్లను దోచుకున్న నాయకుడు బెయిల్ పై వచ్చి పదేళ్లయినందుకు కొంతమంది సంబరాలు చేసుకుంటున్నారని మండిపడ్డారు.

## చంద్రబాబు అరెస్టయిన రోజు నుంచీ నల్లటి వస్త్రాలు, కాళ్లకు చెప్పులు లేకుండా...



చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేసి, జైలుకు పంపినందుకు నిరసనగా, తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలోని ఉపాధిహామీ ఫిర్యాదుల విభాగం కన్వీనర్ పోతుగంటి వీరయ్య నల్ల చొక్కా, నల్ల ఫ్యాంటు ధరిస్తూ, కాళ్ళకు పాదరక్షలు లేకుండా కొనసాగాలని నిర్ణయించుకున్నారు. చంద్రబాబు అరెస్టయిన రోజు నుంచీ ఆయన అదే విధంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వచ్చేంత వరకు ఇలాగే ఉంటానని, అపవాదులన్నీ ఛేదించుకుని చంద్రబాబు త్వరలోనే బయటకు వస్తారని వీరయ్య ఆశాభావం వ్యక్తం చేశారు.

# తొలిరోజే 15 మందిపై.. సస్పెన్షన్ వేటు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమావేశాలు ముగిసే వరకూ సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు. సభ స్థానాన్ని అగౌరవ పరిచారని అందుకే సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ తెలిపారు. వైసీపీ సభ్యులు ఏం చేసినా కూడా స్పీకర్ పట్టనట్టే వ్యవహరించారు. టీడీపీ సభ్యులపైకి దూసుకెళ్లినా మిన్నకుండిపోయారు. కానీ టీడీపీ సభ్యులపై మాత్రం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫైనల్‌గా సస్పెన్షన్ వేటు వేశారు. మరో వైపు సభకు ముఖ్యమంత్రి జగన్ హాజరు కాలేదు.

**ప్రతిపక్ష సభ్యులవైపు దూసుకొచ్చిన అధికార పార్టీ ఎమ్మెల్యేలు**

శాసనసభలో ప్రతిపక్ష ఎమ్మెల్యేల వైపు అధికార పార్టీ ఎమ్మెల్యేలు దూసుకొచ్చారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదనరెడ్డి దూసుకు రావడంతో మంత్రి అంబటి రాంబాబు అడ్డుపడ్డారు. ఒక్క సారిగా వచ్చిన అధికార పార్టీ ఎమ్మెల్యేలను ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి నిలువరించారు. దీంతో అధికార, ప్రతిపక్ష నేతలు పోటాపోటీగా నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో సభలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. గందరగోళం మధ్య సభాపతి సభను కొద్దిసేపు వాయిదా వేశారు.

**బీఏసీ సమావేశానికి వెళ్లని టీడీపీ**

ఈ సమయంలో బీఏసీ సమావేశానికి రావాలని టీడీపీని అసెంబ్లీ డిప్యూటీ సెక్రటరీ సుబ్బారాయుడు ఆహ్వానించారు. ఈ భేటీకి తాము రాబోమని టీడీపీ శాసనసభా పక్ష ఉపనేత అచ్చెన్నాయుడు స్పష్టంచేశారు. తమ నాయకుడు చంద్రబాబు అక్రమ అరెస్టుపై చర్చ తమ సింగిల్ పాయింట్ అజెండా అని టీడీపీ ఎమ్మెల్యేలు తేల్చి చెప్పారు.

**సభా స్థానాన్ని అగౌరవపరిచేలా కాగితాలు చించి వేసారు: స్పీకర్**

శాసనసభలో ప్రతిపక్ష నేతలపై స్పీకర్ తమ్మినేని సీతారాం ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఉదయం సభ ప్రారంభం కాగానే సభా స్థానాన్ని తెలుగుదేశం పార్టీ సభ్యులు చుట్టుముట్టారని, ఈ స్థానాన్ని అగౌరవపరిచేలా కాగితాలు చించి వేసారని అన్నారు. ప్రజాస్వామ్యన్ని అగౌరవ పరిచేలా మీసాలు మెలివేయడం, తొడలు చరచడం లాంటి వికృత చేష్టలు చేశారని మండిపడ్డారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇలాంటి చర్యలు చేయడం పై అయనకు.. సభకు హెచ్చరిక చేస్తున్నా మన్నారు. బాలకృష్ణకు ఇది మొదటితప్పుగా భావించి ఆయనకు మొదటి హెచ్చరిక జారీ చేస్తున్నామని, ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని అన్నారు.

365 నియమం ప్రకారం సభ ఆస్తులకు సభ్యులు ఉద్దేశ పూర్వకంగా నష్టం చేసినప్పుడు ఆమొత్తాన్ని సభ్యుల నుండి రాబట్టడం జరుగుతుందని సభాపతి అన్నారు. అలాగే వైసీపీ సభ్యులు కూడా తమ స్థానాల్లో కుర్చోవాలని పదే పదే స్పీకర్ చెప్పారు. తాను అనౌన్స్‌మెంట్ చేస్తున్నప్పుడు మీ సీట్లలోకి వెళ్లాలని వైసీపీ సభ్యులను కోరారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, అనగాని సత్య ప్రసాద్ ఫైళ్లను చించి వేయడంతో పాటు, మానిటర్‌ను పగలగొట్టారని, సభ స్థానాన్ని అగౌరవ పరచిన సభ్యులు పయ్యావుల, అనగాని, శ్రీధర్ రెడ్డిలను ఈ సమావేశాలు ముగిసే వరకూ సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రకటించారు.

# హే.. సీతారాం..!



(మొదటి పేజీ తరువాయి)

టీడీపీ అధినేత నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ గురించి సభలో ఎక్కడా వినిపించకూడదని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్టుగా ఆయన వ్యవహార శైలి చూస్తే అర్థమవుతోంది. స్పీకర్ స్థానాన్ని గౌరవించలేదనే కారణాన్ని చూపుతూ మొదటి రోజు సమావేశాల నుంచి ఏకంగా 15 మంది ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు వేశారు. అంతేకాదు మరో ముగ్గురు ఎమ్మెల్యేలపైనైతే ఏకంగా సమావేశాలు అయిపోయే వరకు సస్పెన్షన్ విధించడం ఏపీ రాజకీయాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు వేయడం ఒక ఎత్తైతే.. అంతకుమించి అన్నట్టు స్పీకర్ వాడిన భాష ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

ఏపీ అసెంబ్లీ సమావేశాలు మొదలైన తొలి రోజే స్పీకర్ తమ్మినేని సీతారాం ఎప్పటిలాగానే తన మార్క్‌ను ప్రదర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను నిరసించిన టీడీపీ ఎమ్మెల్యేలపై వెంటనే చర్యలకు పూనుకున్నారు. ఓపిక పట్టలేదు.. పెద్దగా సర్దిచెప్పే ప్రయత్నమూ చేయకుండానే ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటేశారు. స్పీకర్ స్థానాన్ని అగౌరవపరిచేలా కాగితాలు చించివేశారని, మీసాలు మెలివేయడం, తొడలు చరచడం లాంటి వికృత చేష్టలకు పాల్పడ్డారని కారణాలుగా చెప్పారు. కానీ స్పీకర్ తమ్మినేని సీతారాం మాత్రం అనుచిత వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి 'యూజ్‌లెస్ ఫెలోస్', 'ఎవడ్రా చెప్పాడు నీకు' వంటి భాషను వాడడంతో ఆయనవైపే వేళ్లన్ని చూపిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. స్పీకర్ ఈ విధంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం? స్పీకర్ స్థాయి వ్యక్తికి ఇది తగునా? అనే ప్రశ్నలు వస్తున్నాయి.

అనుచితంగా వ్యవహరించిన స్పీకర్‌పై ప్రతిపక్ష టీడీపీ మండిపడింది. ఆయన తీరును ఎక్స్ (గతంలో ట్విట్టర్) వేదికగా ఖండించింది. ఈయన అసలు స్పీకర్ పదవికి అర్హుడేనా? అని నిలదీసింది. 'టీడీపీ వాళ్ళని యూజ్ లెస్ ఫెలో అంటాడు.. వైసీపీ వాళ్ళని 'మన వాళ్ళు' అంటాడు' అని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు స్పీకర్ తమ్మినేని సీతారాం అసెంబ్లీలో మాట్లాడిన వీడియో క్లిప్‌ను టీడీపీ షేర్ చేసింది. దీంతో స్పీకర్ తీరుపై విమర్శలు వెల్లువెత్తున్నాయి. అయితే స్పీకర్‌గా తమ్మినేని సీతారాం ఈ విధంగా వ్యవహరించడం కొత్తేమీ కాదని, ఆయనలో తీరులో మార్పురాదని మరోసారి చాటి చెప్పినట్టు అయ్యిందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇక అనుచితంగా ప్రవర్తించారని ఎమ్మెల్యేలపై వేటు వేసిన స్పీకర్ ఇలా మాట్లాడొచ్చా అని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. వీటిపై స్పీకర్ స్పందిస్తారో లేదో వేచిచూడాలి మరి.

# వైసీపీ పుట్టిందే ములాఖత్‌లు.. మిలాఖత్‌ల నుంచే కదా: పయ్యావుల

ఈ వాస్తవం జగన్ రెడ్డి మర్చిపోతే ఎలా?

ఆయనపై కేసుల విచారణ ఆగిపోవడానికి కారణమేమిటో చెప్పాలి

ముఖ్యమంత్రి పబ్లిక్ మీటింగుల్లో టీడీపీని తిడితే, వైసీపీ ఎమ్మెల్యేలు సభలో తిడుతున్నారు

అరెస్ట్ చేశాక ఆధారాలు చూపిస్తామని నిస్సిగ్గుగా కోర్టులకు చెప్పడం వీళ్లకే చెల్లింది

అమరావతి: శాసనసభ అంటే వైసీపీ కార్యాలయం అనే భావనలో ఉన్నారు.. సభలో ఎలా వ్యవహరించాలో తెలియదు..ఎవరైనా చెబితే అభద్రతా భావంతో ఇష్టమొచ్చినట్టు మాట్లాడతారని టీడీపీ సీనియర్ నాయకుడు, శాసనసభ ప్రజాపద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్ పయ్యావుల కేశవ్ విమర్శించారు. అసెంబ్లీ నుంచి సస్పెండ్ అయ్యాక సహచర ఎమ్మెల్యేలతో కలిసి కేశవ్ విలేకరులతో మాట్లాడుతూ కొంచెం గట్టిగా చెబితే చివరకు సస్పెన్షన్ వరకు వెళ్తున్నారన్నారు. పాలకుల విధానం బుల్డోజ్ చేయడమే. ముఖ్యమంత్రి పబ్లిక్ మీటింగుల్లో తెలుగుదేశాన్ని తిడతాడు... అధికారపార్టీ వాళ్లు బయటతిట్టింది చాలక..అసెంబ్లీలో కూడా తిడుతున్నారు. శాసనసభలో ఉన్నామా.. బయట పబ్లిక్ మీటింగ్‌లో ఉన్నామా అనే ఆలోచన వాళ్లకు ఉండటంలేదని ఆరోపించారు.



వైసీపీ పుట్టిందే ములాఖత్‌లు.. మిలాఖత్‌ల నుంచి అనే వాస్తవం ముఖ్యమంత్రి మర్చిపోతే ఎలా?

చంద్రబాబునాయుడిని జైల్లో పవన్ కల్యాణ్ కలిస్తే దానిపై ముఖ్యమంత్రి ములాఖత్ లో మిలాఖత్ అయ్యారని మాట్లాడారు. ఆయన మాటలు విన్నాక ఆయనకు ఆలోచనా శక్తి తగ్గిందనే అనుమానం కలిగింది. ఈ ముఖ్యమంత్రి ఒక్కసారి గతం గుర్తుచేసుకోవాలి. ఆయన చంచల్ గూడ జైల్లో ఉన్నప్పుడు ఎన్ని మిలాఖత్ లు అయ్యాయి... వైసీపీ పుట్టుక మొదలైందే ములాఖత్ లు.. మిలాఖత్‌లతో కదా! ఆ విషయం మర్చిపోయి అయన మాట్లాడితే ఎలా? అయన ఢిల్లీ వెళ్లి ఎవరితో ఎప్పుడు ములాఖత్ అయ్యి.. మిలాఖత్ లు జరుపుతున్నారో తెలియదా? ఆయనపై ఉన్న కేసుల విచారణ ఆగిపోవడానికి ఏ ములాఖత్ లు.. ఏ మిలాఖత్ లు కారణమో అయనే చెప్పాలని కేశవ్ డిమాండ్ చేశారు.

అధికారపార్టీ ఎమ్మెల్యేలకు అసెంబ్లీకి, బహిరంగ సభకు తేడా తెలియకపోతే ఎలా? వారు మాట్లాడే దానికంటే మేం గట్టిగానే పాయింట్లు మాట్లాడగలం. కానీ సమయం... సందర్భం చూస్తున్నాం. వీళ్లెన్ని చెప్పినా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ లో ఎక్కడా రూపాయి కూడా పక్కకు పోలేదు. పక్కకు పోనప్పుడు అది చంద్రబాబుకో, మరొకరికో వచ్చే అవకాశమే లేదు. ఫలానా రూపాయి .. ఫలానా దగ్గరకు పోయి.. ఫలానా చోటకు చేరిందని ఈ రోజుకీ నిరూపించలేకపోయారు. ఒక్క ఆధారం బయటపెట్టలేదు. ఎవరైనా ఆధారాలుంటే అరెస్ట్ చేస్తారు... కానీ అరెస్ట్ చేశాక ఆధారాలు చూపిస్తామని నిస్సిగ్గుగా కోర్టులకు చెప్పడం వీళ్లకే చెల్లిందని పయ్యావుల కేశవ్ ఎద్దేవాచేశారు.

పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తే

## ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయనే..

**అక్రమంగా సస్పెండ్ చేశారు: నిమ్మల**



అమరావతి: రాష్ట్ర చరిత్రలో, అసెంబ్లీ చరిత్రలో నేడు బ్లాక్ డే అని టీడీఎల్పీ ఉపనేత నిమ్మల రామానాయుడు అన్నారు. అసెంబ్లీ నుంచి సస్పెండ్ అయ్యాక సహచర ఎమ్మెల్యేలతో కలిసి నిమ్మల విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ఎమ్మెల్యేలు గూండాల మాదిరి ప్రవర్తించారని విమర్శించారు. 200 మంది మార్షల్స్ తో టీడీపీ సభ్యుల్ని అడ్డుకోవాలని చూసిన ఈ రోజు నిజంగా బ్లాక్ డేనే. ఈ ముఖ్యమంత్రి బయటకు రావాలంటే 144 సెక్షన్... 30 యాక్ట్.... ముందస్తు అరెస్ట్ లు, పరదాలు, పోలీసుల మాటున బయటకొచ్చే పరిస్థితి. అలానే సభలో మార్షల్స్‌ను అడ్డం పెట్టుకొని ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడిపై పెట్టిన అక్రమ కేసులపై, పాలకులు చేస్తున్న నిరాధార ఆరోపణలపై తాము వాస్తవాలతో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తామని.. అందుకు అనుమతించాలని మేం వాయిదా తీర్మానం ప్రవేశపెట్టాం. నిజంగా వీళ్లకు నీతినిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే, మాకు ఎందుకు అవకాశమివ్వలేదు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై మేం ప్రజంటేషన్ ఇస్తే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయి.. ప్రభుత్వం పెట్టిన కేసుల డొల్లతనం ప్రజలకు తెలుస్తుందనే మమ్మల్ని అక్రమంగా సస్పెండ్‌చేశారు. ఇలాంటి వాటికి తెలుగుదేశం వెనక్కు తగ్గదు. ఎంతగా అణచివేయాలని చూస్తే, రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తామని రామానాయుడు స్పష్టం చేశారు.

### జైల్లో చంద్రబాబు ఆరోగ్యంపై ఆందోళన కలుగుతోంది: నందమూరి రామకృష్ణ

రాజమహేంద్రవరం: రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం రిమాండ్ ఖైదీ మృతి చెందడంపై ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ధవళేశ్వరానికి చెందిన 19ఏళ్ల గంజేటి వీర వెంకట సత్యనారాయణ.. డెంగ్యూతో మృతి చెందారని జైలు అధికారులు తెలిపారన్నారు. మృతుడి కుటుంబసభ్యులకు రామకృష్ణ ప్రగాఢ సానుభూతి తెలిపారు. చంద్రబాబు ఇదే జైలులో ఉండటంతో.. ఈ అంశం తమకు తీవ్ర ఆందోళన కలిగిస్తోందని రామకృష్ణ చెప్పారు. చంద్రబాబుకు జైలులో సరైన రక్షణ కల్పించాలని నందమూరి రామకృష్ణ డిమాండ్ చేశారు.

# శాసనసభకు దుర్దినం: అచ్చెన్నాయుడు

- స్పీకర్ తీరు దారుణం.. ఒక వైపే చూస్తున్నారు
- వైసీపీ ఎమ్మెల్యేల వెకిలి చేష్టలు ఆయనకు కనిపించలేదు
- 17 మందికి సమాధానం చెప్పలేక సస్పెండ్ చేశారు
- 200 మంది మార్షల్స్ సాయంతో నచ్చినట్టు సభను నడిపించుకోవడానికే మమ్మల్ని బయటకు పంపారు
- చంద్రబాబుని ఇబ్బందిపెట్టాలనే జగన్ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు

అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిని అక్రమంగా అరెస్ట్‌చేసి జైలుకు పంపితే, మా నాయకుడికి జరిగిన అన్యాయంపై మేం అసెంబ్లీలో మాట్లాడకూడదా అని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. అసెంబ్లీ నుంచి సస్పెండ్ అయ్యాక సహచర ఎమ్మెల్యేలతో కలిసి అచ్చెన్నాయుడు విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబుపై పెట్టిన అక్రమకేసుల్ని తొలగించాలని.. ఆయన్ని వెంటనే విడుదల చేయాలని...శాసనసభ సాక్షిగా ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలన్న డిమాండ్లతో టీడీపీ సభ్యు లందరం సభకు వెళ్లామన్నారు. రాష్ట్ర శాసనసభ ఏర్పడినప్పటి నుంచీ ఏనాడు సభలో జరగనివి నేడు జరిగాయి.. ఈ రోజు నిజంగా శాసనసభకు దుర్దినమేనన్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు 17మందికి సమాధానం చెప్పలేక 200మంది మార్షల్స్ సాయంతో తమకు బయటకి పంపించారన్నారు. వైసీపీ వారికి నచ్చినట్టు సభను నడిపించుకోవడానికే తమను బయటకు పంపారని విమర్శించారు.



**మంత్రిగా ఉన్న వ్యక్తి మీసం తిప్పి తొడగొడితే.. దానికి మా సభ్యుడు బాలకృష్ణ స్పందించారు.**

శాసనసభ సాక్షిగా ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చేందుకు సాక్షాత్తూ స్పీకరే ప్రయత్నించారు. స్పీకర్ స్థానంలో ఉన్న వ్యక్తికి అధికారపార్టీ శాసనసభ్యుల వెకిలిచేష్టలు, వెర్రిమొర్రివేషాలు కనిపించలేదు. సభ్యసమాజం తలదించుకునేలా వారు మాట్లాడిన మాటలు ఆయనకు వినిపించలేదు. సాక్షాత్తూ రాష్ట్రమంత్రిగా ఉన్న వ్యక్తి, కావాలనే తొడగొట్టి మీసం మెలెస్తే, దానికి ప్రతిగా మా పార్టీ సభ్యుడు నందమూరి బాలకృష్ణ స్పందించారు. అంతేగానీ ఆయన ఎక్కడా అనుచితంగా, హద్దులు మీరి ప్రవర్తించలేదు. మా సభ్యులు ఏం తప్పుచేశారని శాసనసభ నుంచి సస్పెండ్ చేశారో ప్రభుత్వమే చెప్పాలి. మేం 17 మంది ఉంటే, మాకు సమాధానం చెప్పే ధైర్యంలేక ఈ ప్రభుత్వం 200 మంది మార్షల్స్‌ను పెట్టి సభ నడుపుతోందని అచ్చెన్నాయుడు అగ్రహం వ్యక్తం చేశారు.

నేడు సభలో స్పీకర్ వ్యవహరించిన తీరు చాలా దారుణంగా ఉంది. మంత్రి మమ్మల్ని రెచ్చగొడితే ఆయనపై ఎలాంటి చర్యలు లేవు. కొందరు అధికారపార్టీ ఎమ్మెల్యేలు మమ్మల్ని బూతులు తిట్టినా స్పీకర్ పట్టించుకోలేదు. వారిని ఏమీ అనే ధైర్యంలేక, మమ్మల్ని తప్పుపట్టి, బయటకు పంపించారు. చంద్రబాబునాయుడిని అన్యాయంగా జైలుకు పంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇదే అంశాన్ని మేం సభలో లేవనెత్తితే, మాకు సమాధానం చెప్పలేక చర్చిస్తామంటూ కట్టు కథలు చెప్పారు. ఏముందని ఈ వ్యవహారంపై చర్చించాలి? ఏమీ లేని దానిలో ఏదో జరిగిందని తప్పుడు ప్రచారం చేసి, తప్పుడు కేసులతో మా అధినేతను జైలుకు పంపారనే విషయాన్ని ప్రజలు గ్రహించారని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

**చంద్రబాబుని ఇబ్బంది పెట్టాలనే ముఖ్యమంత్రి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు**

జైల్లో జరుగుతున్న పరిణామాలు.. అక్కడి వసతులు.. మా నాయకుడి భద్రతపై మేం తొలినుంచీ ఆందోళన వ్యక్తం చేస్తున్నాం. నేడు లోకేశ్ అన్నది నిజమే. జైల్లో ఒక ఖైదీ డెంగీ వ్యాధితో మరణించడం నిజంగా ఆందోళనకర అంశం. చంద్రబాబుకి తగిన భద్రత కల్పించాలి.. కనీసం ఆయన్ని గృహనిర్బంధంలో ఉంచాలని మేం డిమాండ్ చేస్తున్నాం. చంద్రబాబుని ఇబ్బంది పెట్టాలనే ముఖ్యమంత్రి ఇలా వ్యవహరిస్తున్నారు. అసెంబ్లీలో జరిగిన పరిణామాలపై సమావేశమై ఏం చేయాలో, ఎలా ముందుకెళ్లాలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అచ్చెన్నాయుడు తెలిపారు.

కొత్త ఓడరేవు సముద్ర తీరంలో

## చంద్రబాబు సైకత శిల్పం

**చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ బాపట్ల మండలం కొత్త ఓడరేవు సముద్ర తీరంలో తీర్చిదిద్దిన చంద్రబాబు సైకత శిల్పం. తెదేపా సామాజిక మాధ్యమాల విభాగం బాధ్యుడు చింతకాయల విజయ్, తెదేపా బాపట్ల నియోజకవర్గ బాధ్యుడు నరేంద్ర వర్మ అధ్వర్యంలో అంతర్జాతీయ సైకతశిల్పి బాలాజీ వరప్రసాద్ దీనిని రూపొందించారు.**






**ఎయిర్‌పోర్ట్‌ల రూపకల్పన**

విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం, వరంగల్ నగరాలలో ఎయిర్‌పోర్ట్‌ల నిర్మాణానికి ప్రణాళిక రూపొందించిన అన్న ఎన్.టి.ఆర్.

– టి.డి.జనార్ధన్

# చంద్రబాబు తప్పుచేసే వ్యక్తి కాదు

**ఆయన యోగ క్షేమాల గురించి కేశినేని నానిని అడిగిన గడ్కరీ**



న్యూఢిల్లీ: తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు యోగ క్షేమాల గురించి కేంద్రమంత్రి, బీజేపీ నేత నితిన్ గడ్కరీ ఆరా తీశారు. పార్లమెంట్ ఆవరణలో గురువారం ఎదురుపడిన టీడీపీ ఎంపీ కేశినేని నానిని చంద్రబాబు గురించి కేంద్రమంత్రి అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించి తనతో గడ్కరీ మాట్లాడినట్లుగా చెబుతూ టీడీపీ ఎంపీ తన సోషల్ మీడియా అనుసంధాన వేదిక ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ రోజు పార్లమెంటు ఆవరణలో ఎదురుపడి చంద్రబాబు యోగక్షేమాలు అడిగి తెలుసుకొని ఆయన ఒక్క గొప్ప నాయకుడని, ఎటువంటి తప్పు చేసే వ్యక్తి కాదని, మచ్చలేని ప్రజా సేవకుడని, భగవంతుని ఆశీస్సులతో అన్ని విఘ్నాలు తొలగించుకొని కడిగిన ముత్యంలాగ బయటపడతారని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ విశ్వాసం వ్యక్తం చేశారని నానీ ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోను కేశినేని నాని తన ట్విటర్ ఖాతాలో పంచుకున్నారు.

**మన చంద్రన్న**

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



**బూచోళ్లకు చెక్**

ప్రభుత్వాసుపత్రుల్లో శిశువుల అపహరణ నివారించేందుకు తల్లీ బిడ్డలకు ఆర్ఎఫ్ఐడి ట్యాగ్‌లు అమర్చే విధానానికి శ్రీకారం చుట్టారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

**కోటి మంది డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?**

212 99% హామీల అమలు అంటే ఇదేనా?




వైఎస్సార్ చేయూత

నేడు

45 ఏళ్లు నిండిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నెలకు రూ.3 వేలు పెన్షన్ ఇస్తానని మాయ మాటలు - 4 విడతల్లో 75 వేలు ఇచ్చి లక్షా 5 వేలకు ఎగనామం.

**చేయూత పేరుతో మహిళలను వంచించిన జగన్‌రెడ్డి**

# తమ్మినేని లీలలు

రాజకీయాల పట్ల ప్రజల్లో ఏవగింపు కలుగుతోందంటే అందుకు ప్రధాన కారణం అధికార పార్టీ నేతలు వాడుతున్న భాష, వారి అడ్డగోలు దోపిడీలే. అలాంటి వారిలో ముందు వరుసలో ఉంటారు మన శాసనసభాధ్యక్షుడు తమ్మినేని సీతారాం. ప్రతిపక్ష నేతలపై ఆయన నోరు పారేసుకుంటున్న తీరు, సాగిస్తున్న దూషణల పర్వం తెలిసిందే. అంతే కాకుండా తమ్మినేని కనుసన్నల్లో ఆయన కుటుంబ, మిత్ర, అనుచరగణం అక్రమార్జనలో మునిగి తేలుతున్నారు. శృతిమించిన సీతారామలీలలు ఆముదాలవలసలో కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. క్రమేణా రాజకీయాల పట్ల ప్రజల్లో ఏహ్యా భావం పెరుగుతోంది. దీనికి ప్రధాన కారణం రాజకీయ నాయకుల భాష, వ్యవహారతీరు. కొంత మంది నాయకులు సంయమనంతో వ్యవహరిస్తున్నా ఎక్కువ శాతం రాజకీయ విలువలకు తిలోదకాలిచ్చి స్వార్థమే పరమావధిగా అడ్డదారులుతొక్కడం ప్రజాస్వామ్య ప్రియులకు ఇబ్బందిగా మారుతోంది. రాష్ట్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం వ్యవహారశైలి, నడవడిక తాను నిర్వహిస్తున్న ఉన్నత రాజ్యాంగ పదవికి కళంకం కలిగించే విధంగా ఉంది. అధికారం కోసం అహర్నిశలు వెంపర్లాడే సీతారాం స్పీకర్‌గా గద్దెనెక్కి నప్ప టి నుండి రాజ్యాంగ విధులు, నియమాలను ఉల్లంఘించి కేవలం ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మెప్పు కోసమే వ్యవహరించడం ప్రజలను, పరిశీలకులను నివ్వెరపరుస్తోంది. శాసనసభ నిర్వహణ విషయాల నుండి అక్రమార్జన కోసం పలు అడ్డదారులు తొక్కడం అయనకు పరిపాటి అయ్యింది. చట్టసభలో ప్రతిపక్షాల హక్కులను కాపాడవలసిన స్పీకర్ సీతారాం పూర్తిగా ముఖ్యమంత్రి జగన్‌పక్షం వహించి రాష్ట్ర ప్రభుత్వ రక్షణ బాధ్యతనంతా తన భుజాలపైనే ఉన్నట్లు బిల్డప్ ఇచ్చుకుంటున్నారు. శాసనసభలో ప్రతిపక్ష నాయకులను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయి. తాను స్పీకర్ అయినా అధికార వైసీపీ కార్యకర్తనేనని బహిరంగంగా ప్రకటించుకుంటూ ఆ విధంగా నడుచుకుంటూ అ పదవికే మచ్చ తెచ్చారాయన. ఈ విధంగా రాజ్యాంగ విలువలకే తిలోదకాలిస్తున్న తమ్మినేని సీతారాం వ్యక్తిగత జీవితంలో అదే విశృంఖలతతో నానా అడ్డదారులు తొక్కుతున్నారు. గతంలో ఒక మహిళతో వివాహేతర సంబంధాలు నెరపి కుటుంబసభ్యుల, ప్రజల ఛీత్కారానికి గురయ్యారు. విలువల వన్నె తెలియని సీతారాం సభాధ్యక్షుడయినంత మాత్రాన సంస్కారవంతుడు అవుతాడని ఆశించడం అడియాసే కదా!

## భూములు మాయం

ఖాళీ భూములు కనిపిస్తే తమ్మినేని కుటుంబం గద్దల్లా వాలిపోయి భూములు మింగేస్తున్నారు. ఆముదాలవలసలో ఒక వైశ్య కుటుంబంలో వచ్చిన విభేదాలు పరిష్కరించమని ఎమ్మెల్యే తమ్మినేని సీతారాంను ఆశ్రయిస్తే ఆయన కుటుంబం రంగంలోకి దిగి రూ.5 కోట్ల బంగ్లాను తన పేర రాయించుకుంది. తొగరాం గ్రామంలో ఎకరం భూమి రాత్రికి రాత్రే పట్టాలు పుట్టించి మాయం చేశారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో అక్రమంగా పెట్రోల్ బంక్ నడుపుతున్నారు. ఆముదాలవలసలో 8 ఎకరాలు, బూర్జలో 21ఎకరాలు, తొగరాంలో 41 ఎకరాలు బినామీ పేర్లతో తమ్మినేని కుటుంబం చేజిక్కించుకుంది. వీరి భూదాహానికి వందలాది మంది రోడ్డునపడ్డారు. పేదల భూములు, గిరిజనుల భూముల తోపాటు చేపల చెరువులు, కొండలు కూడా ఆక్రమించేశారు. వాటిలో తోటలు వేసి దర్జాగా సాగు చేసుకుంటున్నారు. పొందూరు, సరుబుజ్జిలి, ఆమదాలవలసల్లో చెరువులు ఆక్రమించి స్వాధీనం చేసుకున్నారు. బూర్జ మండలం పెయ్యలదేవు పేటలో దళితులు నివాస ముంటున్న గ్రామకంఠం స్థలం కబ్జా చేశారు.

అనుకోకుండా రాష్ట్రంలో 2019లో రాజ్యాంగ పదవిని పొంది తన పక్షపాత రాజకీయ వైఖరితో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అండ ఉందన్న ధైర్యంతో తమ్మినేని సీతారాం అక్రమార్జన కోసం పలు అడ్డదారులు తొక్కారు. ఆముదాలవలసలో తన విలాస భవనంపైకి కారు పోవడానికి ఎంతో ఖర్చుతో ర్యాంప్ వేయించుకుని ప్రజల ఛీత్కారానికి గురైనప్పటికీ ఆయనకు కనువిప్పు కలగలేదు. డబ్బే సర్వస్వమనుకునే తమ్మినేని తొక్కని అడ్డదారులులేవు. శృతిమించిన సీతారామ లీలలు ఆముదాలవలసలో కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. క్షేత్రస్థాయి నుంచి అందిన సమాచారం మేరకు తమ్మినేని కనుసన్నల్లో ఆయన కుటుంబ, మిత్ర,అనుచరగణం అక్రమార్జనలో మునిగి తేలుతున్నారు. ఆయన లీలలకు సంబంధించి కొంత సమాచారం చూడండిక...

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో తొగరాంలో అగ్రికల్చర్ కాలేజీ ఏర్పాటుకు అనుమతులిస్తే తమ్మినేని సీతారాం 2019లో ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత పంటలు పండని ఇసుక మేటల్లో కాలేజీ ఏర్పాటుచేసి పెద్దఎత్తున దందాకు పాల్పడ్డారు. ఆముదాలవలస బూర్జ మండలంలో కొబ్బరి,జీడి రైతులకోసం టీడీపీ హయాంలో ఏర్పాటు చేసిన హార్టీకల్చర్ రీసెర్చ్‌సెంటర్ ప్రతి కాంట్రాక్టు తమ్మినేని కుటుంబ సభ్యులే దక్కించుకున్నారు.

### ఇసుక దందా

ఇసుక అనేది ఆముదాల వలసలో అత్యంత ఖరీదైన వస్తువుగా మారింది. ఇందుకు తమ్మినేని కుటుంబ సభ్యుల ధనదాహమే కారణం. ప్రభుత్వం ఇసుక అమ్మకాలు నిర్వహించే సమయంలో ప్రత్యేకంగా ఒక మిషన్ సిద్ధంచేసి ఆన్‌లైన్ బిల్లులు మాదిరి బిల్లులు వచ్చేలా ప్రత్యేక పరికరం రూపొందించారు. దీనిమీద సాక్ష్యాలతో సహా ఫిర్యాదు చేసినా ఇంతవరకు చర్యలు లేవంటే ఏ విధంగా దందా కొనసాగిస్తున్నారో అర్ధమవుతోంది. ఆముదాలవలసలో 12ర్యాంపులు, పురోషోత్తమపురంలో 2ర్యాంపులు, పెద్ద షవలాపురం,చెవుకులపేట,సింగూరు, అక్కవరం, దూసి ప్రాంతాల్లో ఉన్న ఇసుక ర్యాంపులన్నింటినీ తమ్మి నేని కుటుంబ సభ్యులు ఆధీనంలోకి తీసుకుని రోజుకు 1500లారీలు ఇసుక విశాఖకు తరలిస్తున్నాయి.నాగావళి ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా తమ్మినేని గ్యాంగ్ చేస్తున్న ఇసుక దోపిడీకి భూగర్భ జలాలు కూడా పడిపోయి రైతులు రోడ్డున పడుతున్నారు.

### వసూళ్ల దందాకు ప్రత్యేక ఏర్పాట్లు

**అజయ్:** ఆముదాలవలసలో ఇసుక దోపిడీ మొత్తం ఇతని పర్యవేక్షణలోనే జరుగుతుంది. సాయంత్రానికల్లా సూట్ కేసులు అందజేసి ఎంత ఇచ్చారో పుస్తకంలో నమోదు చేయాలి.

**చిరంజీవి నాగ్:** మైనింగ్, సెటిల్‌మెంట్లు, భూదందాలు, ఇతని ఆధ్వర్యంలో జరుగుతాయి.

**వాణిశ్రీ(తమ్మినేని భార్య):** ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల నుంచి వసూలు చేయడం, ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేయడంలో సిద్ధహస్తురాలు. అక్రమ వసూళ్లకు అకౌంటెంట్.

**శ్రీరామమూర్తి:** తమ్మినేని సీతారాంకు దూరపు బంధువైన ఇతను అధికారుల నుంచి, షాపుల నుంచి పైసలు వసూలు చేసే బాధ్యత నిర్వహిస్తుంటారు.

**చనపల లక్ష్మీనరసింహం:** ఎమ్మెల్యేతో ఏ పనిఉన్నా ఇతన్ని కలిసి కప్పం కట్టి పనిచేయించుకోవాలి.

### తమ్మినేని కుటుంబం అమ్ముకున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు

| వివరాలు | పోస్టులు | వసూళ్లు (రూ.కోట్లలో) |
|---|---|---|
| పొందూరు డిగ్రీ కళాశాల | 30 | 1.55 |
| పొందూరు బాలుర రెసిడెన్షియల్ స్కూల్ | 20 | 1.00 |
| బీసీ రెసిడెన్షియల్ పాఠశాల | 20 | 1.00 |
| తొగరాం అగ్రికల్చర్ కళాశాల | 40 | 1.70 |
| తొగరాం పాలిటెక్నిక్ కళాశాల | 25 | 0.50 |
| హార్టీకల్చర్ రీసెర్చ్ సెంటర్ | 50 | 2.00 |
| వాలంటీర్లు (రూ.5వేలు చొప్పున) | 500 | 0.25 |
| మద్యం దుకాణాల్లో సిబ్బంది | 300 | 5.00 |
| పవర్ స్టేషన్ ఆపరేటర్లు | 50 | 1.00 |
| అగ్రికల్చర్ మార్కెట్ యార్డు సిబ్బంది | 120 | 1.00 |
| ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో మోసం | | 5.00 |
| | మొత్తం | 20.00 |



## తమ్మినేని కుమారుడు చిరంజీవి నాగ్ భాగోతాలు

అవినీతి, అరాచకంలో తండ్రి సీతారాంని మించి ఆయన తనయుడు చిరంజీవి నాగ్ కాలనాగులా ప్రజలను కాటేస్తున్నాడు. ఏదైనా, దేనినైనా ఖాళీగా ఉంటే చాలు సొంతం చేసుకోవటమే ఇతని ప్రత్యేకత. బెల్లుకోల రెవెన్యూ గ్రామం నందిగాంలో 10 హెక్టార్ల గ్రానైట్ భూమిని చేజిక్కించుకుని నిబంధనలకు విరుద్ధంగా రాత్రింబవళ్లు తవ్వకాలు జరుపుతున్నారు. అక్రమ తవ్వకాలపై అధికారులకు ప్రజలు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడానికి వెనకాడుతున్నారు.

చింతామణి రెవెన్యూ గ్రామం టెక్కలిలో 21 ఎకరాలు చిరంజీవి నాగ్ అక్రమణలోనే ఉన్నాయి. కుటుంబాల మధ్య చిచ్చులు పెట్టి భూములు లాక్కోవడంలో ఇతడు సిద్ధహస్తుడు. హరిశ్చంద్ర జంతాయత్ కుటుంబంలో చిచ్చుపెట్టి దశాబ్దాల క్రితం వాళ్ల పేద గిరిజనులకు ఇచ్చిన భూములను వెనక్కు లాక్కున్నారు.

వివరాల్లోకి వెళ్తే.. దశాబ్దాల కిందట లక్ష్మీకాంత్ జంతాయత్, హరిశ్చంద్ర జంతాయత్,జగన్నాథ్ జంతాయత్ కుటుంబాలు 80 ఎకరాల భూమిని గిరిజనులకు ఇచ్చారు. వారి కోడలు సరోజిని జంతాయత్‌ను అడ్డం పెట్టుకుని ఆ భూములు వెనక్కు లాక్కొని అందులో 20 ఎకరాలు అప్పగించి 60 ఎకరాలు మింగిన కాలనాగు తమ్మినేని కుమారుడే.

నేను ఓపెన్‌గా చెబుతున్నా. పదవి మాత్రమే మీది.. కానీ పవర్ మాది.. ఇది గుర్తు పెట్టుకోండంటూ టీడీపీ మద్దతుతో గెలిచిన సర్పంచులను పబ్లిక్‌గా స్పీకర్ తమ్మినేని సీతారాం పుత్రరత్నం చిరంజీవినాగ్ బెదిరించడం ఆముదాల వలసలో జరుగుతున్న చట్టవ్యతిరేక పనులకు అద్దం పడుతుంది.

### అక్రమార్జనతో కోట్లు కూడబెట్టారు

1. శ్రీకాకుళం న్యూ కాలనీలో 1000చ.గ. -రూ.10కోట్లు
2. విశాఖలో బీచ్ రోడ్‌లో బంగ్లా-రూ.15కోట్లు
3. ఆనందపురంలో 60ఎకరాలు - రూ.400కోట్లు
4. నూజివీడులో 80ఎకరాలు - రూ.30 కోట్లు
5. ఆముదాలవలసలో 180ఎకరాలు - రూ.25కోట్లు

(మిగతా వివరాలు 5వ పేజీలో)

# టీడీపీ నేతలకు ఊరట

## పుంగనూరు కేసులో 79 మందికి బెయిల్

అమరావతి: చిత్తూరు జిల్లా పుంగనూరు, అంగళ్లు కేసుల్లో టీడీపీ నేతలు 79మందికి షరతులతో కూడిన బెయిల్ మంజూరైంది. ఇప్పటి వరకూ ఈ టీడీపీ నేతలంతా చిత్తూరు, మదనపల్లి, కడప జైళ్లలో ఉన్నారు. టీడీపీ ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డికి కూడా ఉపశమనం కలిగింది. మండలి సమావేశాలు జరుగుతుండటంతో ఆయనను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రతి మంగళవారం సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో హాజరు కావాలని కోర్టు ఆదేశాలు జారీచేసింది. ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ వేసిన మరికొందరికి కూడా వూరట లభించింది. అంతకు ముందు హైకోర్ట్ ముందస్తు బెయిల్ ఇవ్వడంతో సీఐడీ సుప్రీం కోర్టును ఆశ్రయించిందని హైకోర్టు గుర్తు చేసింది. తదుపరి విచారణ వరకూ వీరిని అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు జారీ చేసింది. టీడీపీ నేతల తరపున సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు.

### పుంగనూరు, అంగళ్లు ఘటన..

వైసీపీ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులపై కొనసాగిస్తున్న విధ్వంసంపై యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా.. టీడీపీ అధినేత ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పర్యటించారు. ఈ పర్యటన సందర్భంగా ఆయన జిల్లాలోని పుంగనూరు బయల్దేరగా.. అంగళ్లు వద్ద చంద్రబాబును అడ్డుకునేందుకు వైసీపీనేతలు విశ్వప్రయత్నాలు చేశారు. అడ్డుకోవటం మాత్రమే కాకుండా వైసీపీ శ్రేణులు మరింత రెచ్చిపోయి రాళ్లు, కర్రలతో టీడీపీ నేతలపై దాడికి దిగారు. ఈ దాడిలో చాలామంది టీడీపీ నేతలు తీవ్రంగా గాయపడ్డారు. మరో వైపు చంద్రబాబు పర్యటనకు అనుమతి లేదంటూ పోలీసులు కూడా అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దీంతో టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తంచేశారు. టీడీపీ ఫ్లెక్సీలను వైసీపీ శ్రేణులు చించి వేయటంతో మరింత ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు మాత్రం రాళ్లదాడికి పాల్పడిన వైసీపీ కార్యకర్తలను వదిలేసి వందల సంఖ్యలో టీడీపీ కార్యకర్తలపైనే హత్యాయత్నం కేసులు నమోదు చేసింది.

### చంద్రబాబు కస్టడీ పిటిషన్‌పై

# తీర్పు నేటికి వాయిదా

విజయవాడ: టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కస్టడీ పిటిషన్‌పై తీర్పును ఏసీబీ కోర్టు శుక్రవారం ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసింది. హైకోర్టులో క్వాష్ పిటిషన్ తీర్పు పెండింగ్‌లో ఉన్నందున కస్టడీ పిటిషన్‌పై తీర్పును వాయిదా వేస్తున్నామని న్యాయమూర్తి పేర్కొన్నారు. రిమాండ్ ముగుస్తున్నందున కస్టడీ ఇవ్వాలని సీఐడీ తరపు న్యాయవాదులు ఏసీబీ కోర్టును కోరారు. ఆర్డర్ ఇప్పుడు ఇస్తే.. రేపు క్వాష్ పిటిషన్ బట్టి చర్యలు తీసుకుంటామని సీఐడీ తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. రేపే తీర్పు ఇస్తానని న్యాయమూర్తి పేర్కొన్నారు.

### భయపెడితే భయపడతామా?

# ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటాం: బాలకృష్ణ

- చంద్రబాబు తప్పు చేశాడనడానికి ప్రభుత్వం వద్ద ఎలాంటి ఆధారాలు లేవు
- అంబటి నా వృత్తిని అవమానించి, అతిగా స్పందించాకే నేను మీసం మెలేశాను



అమరావతి: అధికార పార్టీ వాళ్లు భయపెడితే భయపడేవాళ్లం కాము.. ఎంత దూరమైనా వెళతాము, ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటామని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పష్టం చేశారు. అసెంబ్లీ నుంచి సస్పెండ్ అయ్యాక సహచర ఎమ్మెల్యేలతో కలిసి బాలకృష్ణ విలేకరులతో మాట్లాడుతూ మంత్రి అంబటి రాంబాబు నాకు వేలు చూపించి మీసం మెలేసి తొడకొట్టాడు.. నటన,నావృత్తి.. దాన్ని అవమానిందాడు.. అతను అతిగా స్పందించాకే నేను మీసం తిప్పి తొడకొట్టానని తెలిపారు. అసెంబ్లీలో జరిగింది తలుచుకుంటే చాలా బాధగా ఉంది. పవిత్రమైన దేవాలయం లాంటి అసెంబ్లీలో నేడు నియంత్రత్వధోరణి రాజ్యమేలుతోంది. మా పైకి కొందరిని ఉసిగొల్పి, కావాలనే మమ్మల్ని రెచ్చగొట్టే ప్రయత్నంచేశారు. ప్రపంచంలో ఎవరూ అమలు చేయనన్ని సంక్షేమ పథకాలు ప్రజలకోసం అమలు చేసిన ఘనతతెలుగుదేశానిది. చంద్రబాబును అన్యాయంగా జైలుకు పంపిన ముఖ్యమంత్రి ఉద్దేశం ఏమిటో అర్థం కావడంలేదు. ప్రజాసంక్షేమాన్ని గాలికి వదిలేసి ప్రతిపక్ష సభ్యులపై కక్ష సాధించడమే తన ధ్యేయమన్నట్టుగా వ్యవహరిస్తు న్నాడు. 16 నెలలు తాను జైల్లో ఉన్నాను కాబట్టి.. 16 రోజులైనా చంద్రబాబుని జైల్లో పెట్టాలని చేశారు తప్ప.. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఎలాంటి ఆధారాలు లేవు. చంద్రబాబు తప్పుచేశాడని చెప్పడానికి ప్రభుత్వం వద్ద ఎలాంటి రుజువులు లేవు. చంద్రబాబు చేసిన అభివృద్ధి, దూరదృష్టితో ఆలోచించి ఆయన యువతకు కల్పించిన గొప్ప భవిష్యత్ పై ప్రపంచ వ్యాప్తంగా చర్చజరుగుతోందని బాలకృష్ణ అన్నారు.

### జైల్లో ఉంది చంద్రబాబునాయుడు కాదు... రాష్ట్ర భవిష్యత్

చంద్రబాబుపై పెట్టిన తప్పుడుకేసులు ఎత్తేయాలని, బేషరతుగా ఆయనకు క్షమాపణ చెప్పాలని మేం సభలో డిమాండ్ చేశాం. చంద్రబాబునాయుడు అంటే ఒక బ్రాండ్. ఆయన తీసుకొచ్చిన స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వల్ల 2.14లక్షల మంది యువత శిక్షణ పొందితే, దాదాపు 75వేల మంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందారు. గతంలో కోర్టు కూడా స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లో ఎలాంటి అవినీతి జరగలేదని తేల్చేసింది. జైల్లో ఉంది చంద్రబాబునాయుడు కాదు... రాష్ట్ర భవిష్యత్. ఈ విషయం ప్రజలు కూడా గ్రహించారు.వారే రోడ్లపైకి వచ్చి, ఈ దుర్మార్గాలను అడ్డుకుంటారు. మరలా జగన్ ముఖ్యమంత్రి అయితే అందరూ రాష్ట్రం వదిలిపోవాలని బాలకృష్ణ విమర్శించారు.

### అంబటి నా వృత్తిని అవమానించి, అతిగా స్పందించాకే నేను మీసం మెలేశాను

అంబటి రాంబాబు నాకు వేలు చూపించి మీసం మెలేసి తొడకొట్టాడు. నటన.. నా వృత్తి. దాన్ని అవమానించాడు. అతను అతిగా స్పందించాకే నేను మీసం తిప్పి తొడకొట్టాను. వీళ్ల భయపెడితే భయపడేవాళ్లం కాము.. ఎంతదూరమైనా వెళ్తాం. ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటాం. నేను హుందాగా ఉంటాను కాబట్టి.. ఏంచేసినా మౌనంగా ఉంటాననుకున్నారు. నేను స్పందించాక, వాళ్లకు మతిపోయినంత పనైంది. అంబటి రాంబాబు తనకు మీసం చూపించి, తొడగొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమాను అవమానిస్తే నేనే కాదు, న స్థానంలో ఉన్న ఎవరైనా ఇలాగే రియాక్ట్ అవుతారని చెప్పారు. నా వృత్తి నాకు తల్లిలాంటిది.. తల్లినిఅవమానిస్తే ఊరుకుంటానా? వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు మొత్తం సినీ పరిశ్రమనే కించపరిచారని మండిపడ్డారు. తప్పుడు కేసులకు తాను కూడా భయపడేది లేదని అన్నారు. తాను ఎవరికీ భయపడనని, భయపడాల్సిన అవసరం కూడా తనకు లేదని చెప్పారు. చంద్రబాబును జైలుకు పంపడంపై సినీ పరిశ్రమలో ఎవరి అభిప్రాయాలు వాళ్లవి. నాలాగా అందరూ ధైర్యంగా మాట్లాడలేరని బాలకృష్ణ అన్నారు.

# మండలి నేటికి వాయిదా

అమరావతి: ఏపీ శాసనమండలి సమావేశాల తొలిరోజు గురువారం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకుండానే వాయిదా పడింది. సభ ప్రారంభమైన కొద్ది సేపటికే గందరగోళం మధ్య కొద్దిసేపు వాయిదా పడింది. విరామం అనంతరం తిరిగి ఏపీ శాసనమండలి ప్రారంభమైంది. పలు బిల్లులు టేబుల్ చేస్తున్నట్టు ఛైర్మన్ ప్రకటించారు. దీంతో మళ్లీ టీడీపీ ఎమ్మెల్సీలు నినాదాలతో హోరెత్తించి, పోడియంపైకి దూసుకువెళ్లి నిరసన తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండించాలంటూ ఆందోళన చేశారు. ఈ క్రమంలో మంత్రి జోగి రమేష్ జోక్యం చేసుకుంటూ పెద్దల సభలో ఛైర్మన్‌ను అగౌరవ పరుస్తూ వ్యవహరించడం దారుణమన్నారు.

చంద్రబాబు ఎందుకు అరెస్టు అయ్యారు అనే దానిపై చర్చించాలంటున్నారు.. దానిపై చర్చకు తాము సిద్ధమని అన్నారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా మంత్రి మాట్లాడుతుండగానే వైసీపీ ఎమ్మెల్సీలు నిరసన చేపట్టారు. చంద్రబాబు అవినీతిపై చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నామని, సొమ్ము వారికి ఎలా చేరిందో చెపుతామని మంత్రి అన్నారు. ఈ క్రమంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా టీడీపీ సభ్యులు ప్లకార్డులు పట్టుకుని ఛైర్మన్ పోడియం వద్ద ప్రదర్శించారు. దీంతో సభలో గందరగోళం నెలకొనడంతో ఛైర్మన్ సభను శుక్రవారం నాటికి వాయిదా వేశారు.

# తమ్మినేని లీలలు

### కాంట్రాక్టర్ల దగ్గర నుంచి వసూళ్లు

నాగావళి-వంశధార కాంట్రాక్టరు దగ్గర నుం చి రూ.10కోట్లు, రెల్లగడ్డ రెనోవేషన్ కాంట్రాక్టర్ దగ్గర నుంచి రూ.10కోట్లు, శ్రీకాకుళం, ఆము దాల వలస రోడ్డు కాంట్రాక్టర్ దగ్గర నుంచి రూ.20 కోట్లు వసూలు చేశారు.

### పోస్టింగ్‌ల కోసం రేట్లు

నియోజకవర్గంలో ఉద్యోగులకు పోస్టింగ్ ఇవ్వాలంటే ప్రతి దానికి ఒక రేటు నిర్ణయించి వసూలు చేస్తున్నారు. ఎస్ఐకి రూ.5 లక్షలు, సీఐకి 10 లక్షలు, డీయస్పీకి 25 లక్షలు, జిల్లా స్థాయి అధికారుల నుంచి రూ.30 లక్షలు, సబ్ రిజిస్ట్రార్ పోస్టుకి రూ.25 లక్షలు వసూళ్లు. ఈ దందా ద్వారా ఏడాదికి రూ.50 కోట్ల మేర వసూళ్లు సాగిస్తున్నారు. ఉన్నత స్పీకర్ పదవిలో ఉన్న తమ్మినేని సీతారాం ఇకనైనా తమ లీలలకు తెరదించి రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతారని ఆశిద్దాం.

### తమ్మినేని నకిలీ డిగ్రీ భాగోతాలు

ఉస్మానియా యూనివర్శిటీ పరిధిలోని మహాత్మాగాంధీ లా కాలేజీలో మూడేళ్ల లా కోర్సు అడ్మిషన్ కోసం తమ్మినేని సీతారాం సమర్పించిన డిగ్రీ సర్టిఫికెట్లు నకిలీవే అని తేలింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ చదివినట్లుగా తమ్మినేని సర్టిఫికెట్లు సమర్పించారు. అయితే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రికార్డుల్లో తన పేరు లేకుండానే సర్టిఫికెట్లు ఎలా వచ్చాయో స్పీకర్ తమ్మినేని సమాధానం చెప్పాలి. ఆయన డిగ్రీ చదివినట్లు ప్రకటించుకున్న నాగర్‌కర్నూలు స్టడీ సెంటర్ రిజిస్టర్‌లో అసలు ఆయన వివరాలే లేవు. ఆయన పేర్కొన్న హాల్ టిక్కెట్టు కూడా వేరొకరి పేరుతో ఉంది. అలాంటప్పుడు ఆయన వద్ద ఉన్న సర్టిఫికెట్లు ఎవరు తయారు చేశారనే విషయం తేలాల్సి ఉంది. ఈ విషయమై టీడీపీ నాయకులు ఉస్మానియా యూనివర్శిటీ అధికారులను విచారిస్తే తమ్మినేని.. అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ పరిధిలోని నాగర్ కర్నూలు స్టడీ సెంటర్‌లో 2015-18 మధ్య (హాల్‌టిక్కెట్ 1791548430) బీకాం పూర్తిచేసినట్లు సర్టిఫికెట్లు సమర్పించారని యూనివర్శిటీ అధికారులు తెలిపారు. అందుకు సంబంధించిన కాపీలను ఓయూ అధికారులు ఇచ్చారు. వాటిపై టీడీపీ నాయకులు సమాచార హక్కు చట్టం కింద వివరాలు కోరగా విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. నాగర్‌కర్నూలు స్టడీ సెంటర్‌లో 2015 - 18 మధ్య మొత్తం 839 విద్యార్థులు చదివారని, వారిలో తమ్మినేని సీతారాం పేరు లేదని సమచార చట్టం అధికారులు స్పష్టం చేశారు. స్పీకర్ ఇచ్చిన సర్టిఫికెట్లు నకిలీవని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఏవీఎన్ రెడ్డి కూడా తెలిపారు. దీన్నిబట్టి చూస్తే తమ్మినేని బీకాం డిగ్రీ సర్టిఫికెట్టు, ప్రొవిజినల్, మైగ్రేషన్, టీసీ అన్నీ కూడా నకిలీవే అని స్పష్టమవుతోంది. డిగ్రీ చదవకపోయినా చదివినట్లు దొంగ సర్టిఫికెట్‌తో అడ్మిషన్ పొందినందుకు ఆయనపై చర్య తీసుకోవాలి.



## ప్రాణాంతకంగా నాసిరకం మద్యం: పురంధేశ్వరి

**- బీజేపీ ఆధ్వర్యంలో మద్యం దుకాణాల వద్ద ఆందోళన**



నరసాపురం: రాష్ట్రంలో నాసిరకం మద్యం విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యంతో వైకాపా ప్రభుత్వం ఆటలాడుతోందని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ధ్వజమెత్తారు. మద్యపాన నిషేధం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భాజపా మహిళా మోర్చా ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో గురువారం నాడు పురంధేశ్వరి పర్యటించారు. ప్రభుత్వ దుకాణాల్లో మద్యం తాగి అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. మద్యం సీసాలతో నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం ప్రభుత్వ మద్యం దుకాణం దగ్గర మద్యం సీసాలను పగలగొట్టారు. నకిలీ మద్యం సరఫరా చేస్తున్నా సీఎం డౌన్ డౌన్ అంటూ దుకాణం వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. గుర్రబల్ల సెంటర్లోని మద్యం దుకాణాన్ని సందర్శించి అమ్మకం వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా పురంధేశ్వరి మాట్లాడుతూ.. నకిలీ మద్యాన్ని వెంటనే అరికట్టాలని వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఏపీలో మద్యం మాఫియా చెలరేగిపోతోందని, నాసిరకం మద్యం ప్రజలకు ప్రాణాంతకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. దశలవారీగా సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తామని చెప్పిన వైకాపా ప్రభుత్వం మాట తప్పిందన్నారు. మద్యం బాండ్లు తాకట్టు పెట్టి ప్రభుత్వం భారీగా అప్పులు తెచ్చుకుంటోందని విమర్శించారు. అధికారంలోకి రాగానే రాష్ట్రంలో మద్యం అమ్మకాలపై జగన్‌రెడ్డి పూర్తి నిషేధం విధిస్తామని చెప్పి ఇప్పుడు తుంగలో తొక్కారని పురంధేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తాడికొండలో టీడీపీ దీక్షా శిబిరంపై రాళ్ల దాడి.. పరిస్థితి ఉద్రిక్తం

గుంటూరు: తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ఏపీ వ్యాప్తంగా ఆ పార్టీ నేతలు ఆందోళనలు చేపడుతున్నారు. పలు పార్టీలు వైసీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల్లో రోజురోజుకూ టీడీపీ పార్టీపై ప్రజల్లో అపూర్వ స్పందన లభిస్తోండడంతో వైసీపీ నేతలు కుయుక్తులకు పాల్పడుతున్నారు. గురువారం తాడికొండ అడ్డరోడ్డులో తెలుగుదేశం పార్టీ నాయకులు శాంతియుతంగా నిరసన తెలుపుతుండగా.. వైసీపీ నేతలు ఒక్కసారిగా తెలుగుదేశం దీక్ష శిబిరంపై విరుచుకుపడి అక్కడున్న నాయకులు, కార్యకర్తలపై మూకుమ్మడిగా దాడి చేశారు. పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు అనుచరులు ఒక్కసారిగా శిబిరంపై రాళ్లు రువ్వారు. దీంతో టీడీపీ శిబిరం దగ్గర పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. వినాయక నిమజ్జనానికి వెళ్తూ టీడీపీ శిబిరంపై వైసీపీ శ్రేణులు రాళ్ల దాడి చేశారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రావణ కుమార్ లక్ష్యంగా ఈ దాడి చేసినట్లు తెలుస్తోంది. వైసీపీ మూకల దాడి నుంచి శ్రావణ కుమార్‌ను టీడీపీ నేతలు కాపాడారు. ఈ ఘటనలో పలువురు టీడీపీ కార్యకర్తలకు గాయాలు అయ్యాయి. గాయపడిన నాయకులను ఆస్పత్రికి తరలించారు.

## జగన్ పాలన వెంటిలేటర్‌పై ఉంది : పీతల సుజాత



అనపర్తి (చైతన్యరథం): చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారని, రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబుకు సరైన భద్రత లేదని, జైలులో రిమాండ్‌లో ఉన్న 19 సంవత్సరాల యువకుడు గంజేటి వీరవెంకట సత్యనారాయణ డెంగ్యూతో మృతి చెందాడం బాధాకరమని పీతల సుజాత ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆమె అనపర్తిలో మాట్లాడుతూ... చంద్రబాబు ఉన్న బ్లాక్‌లో దోమలు విపరీతంగా ఉన్నాయని, సౌకర్యాలు కల్పించాలని కోరినా అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. జగన్ ఒక మానసిక రోగి అని... అచ్చెన్నాయుడుకి ఊర్లన్ని తిప్పి కరోనా అంటించారు. చంద్రబాబును డెంగ్యూ లాంటి వ్యాధితో హత్య చేయాలని చూస్తున్నారని అన్నారు. జెడ్ ప్లస్ క్యాటగిరి భద్రత ఉన్న చంద్రబాబును దోమల్లో ఉంచడం భావ్యం కాదన్నారు. జగన్ పాలన వెంటిలేటర్‌పై ఉందని అన్నారు.

### ఇప్పటికే పదిహేను కేసులు పెట్టారు..

# మరో కేసు పెడతారట: అయ్యన్నపాత్రుడు

**- టీడీపీ కోసం ప్రాణాలు వదిలేందుకు సిద్ధమని వ్యాఖ్య**

**- విశాఖలో వైసీపీ నాయకులు భూములు ఆక్రమిస్తున్నారని ఆరోపణ**



విశాఖపట్నం: తనపై ఇప్పటికే పదిహేను కేసులు పెట్టారని, మరో కేసు పెడతారంట.. దేనికీ భయపడేది లేదని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు అన్నారు. తమ పార్టీ అధినేత చంద్రబాబు అరెస్ట్‌ను నిరసిస్తూ విశాఖలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టీడీపీ కోసం ప్రాణాలు కూడా వదిలేందుకు సిద్ధమన్నారు. వైసీపీ నాయకులు రౌడీలను పెట్టి మరీ విశాఖలో భూములు ఆక్రమించారని, నగరంలో దాదాపు రూ.75వేల కోట్ల ఆస్తులను లాక్కున్నారన్నారు.

అతి తక్కువ ధరకు ఫైబర్ నెట్ ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. తమ హయాంలో రూ.149కే ఫైబర్ నెట్ ఇస్తే, ఇప్పుడు దానిని రూ.450కి పెంచారన్నారు. తాను అధికారంలోకి వస్తే మద్యపాన నిషేధం చేస్తానని చెప్పిన జగన్, ఇప్పుడు మద్యం పైనే ఆధారపడ్డారన్నారు. 9.6 శాతం వడ్డీకి పాతికేళ్లకు తనఖా పెట్టి మద్యం అమ్మకాలపై అప్పు తెచ్చారని ఆరోపించారు. ఈ అప్పును ఎవరు తీరుస్తారని ప్రశ్నించారు.

### చంద్రబాబును సీసీ కెమెరాల్లో చూస్తూ

# జగన్ సైకో ఆనందం పొందుతున్నారు: దేవినేని



తిరువూరు: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును అక్రమ కేసులో అరెస్టు చేసి రెండు వారాలుగా ఇబ్బందులు పెడుతూ సీఎం జగన్, వైసీపీ నేతలు పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శలు గుప్పించారు. చంద్రబాబుకు మద్దతుగా చేపట్టిన రిలే దీక్షా శిబిరంలో గురువారం ఉమా మాట్లాడుతూ సీ ఓటర్ సర్వేలు టీడీపీకి అనుకూలంగా రావటంతో జగన్‌కు జ్వరం పట్టుకొందన్నారు. వివిధ్న పార్టీలు, వివిధ రాష్ట్రాల నేతలు చంద్రబాబుకు మద్దతు తెలపటంతో వైసీపీ నేతల్లో వణుకు పుట్టింది. రాజమండ్రి సెంట్రల్ జైలులో ఒక రిమాండ్ ఖైదీ మృతి చెందినట్లు వార్తలు వచ్చాయి. అర్ధరాత్రి కరెంట్ తీస్తున్నారు. 73 సంవత్సరాల వయస్సులో చంద్రబాబునాయుడుని ఇబ్బంది పెడుతున్నారు. జైల్లో చంద్రబాబు ఏం చేస్తున్నారని జగన్ రోజూ తాడేపల్లి కొంప నుంచి జైలు సీసీ టీవీ కెమెరాల్లో చూస్తూ సైకో ఆనందం పొందుతున్నారు. తెలుగు జాతి 14 కోట్ల మంది ఒక సైకో సీఎం చేతిలో నాశనం అవుతుందని, దేశ విదేశాల్లో ఉన్న తెలుగువారు, ప్రముఖులు మాట్లాడుకొంటున్నారు. దేశంలో అతి తక్కువ ఖర్చుతో ఫైబర్ గ్రిడ్ ద్వారా కరెంట్ పోల్స్ కి వైర్లు వేసి అతి తక్కువ ఖర్చుతో ఇంటింటికీ టీవీ, ఇంటర్నెట్ ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిది అయితే.. ఫైబర్ గ్రిడ్ పై మరో కేసు పెట్టి ఇరికించాలని జగన్ రెడ్డి ప్రభుత్వం కుటిల ప్రయత్నం చేస్తుంది. ఏది ఏమైనప్పటికీ ధర్మం గెలుస్తుంది, న్యాయం గెలుస్తుంది, చంద్రబాబునాయుడు త్వరలోనే బయటకు వస్తారని ఉమా ధీమా వ్యక్తం చేశారు.

చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా తిరువూరు నియోజకవర్గ పరిధిలో రిలే నిరాహారదీక్షలు 9వ రోజుకు చేరాయి. ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షకు టీడీపీ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సంఘీభావం తెలిపారు. దీక్ష చేస్తున్న నేతలకు దేవినేని ఉమ నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. అనంతరం టీడీపీ నియోజకవర్గ కార్యాలయం నుంచి బాబుకు మేము సైతం అంటూ మద్దతుగా దేవినేని ఉమామహేశ్వరరావు, ఇన్‌ఛార్జ్ శావల దేవదత్, నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు.

## అధినేతను అరెస్టు చేసిన ప్రాంతంలోనే భూమా అఖిల ప్రియ నిరాహారదీక్ష

**- రాజన్నపాలన తెస్తానని, రాక్షస పాలన తీసుకువచ్చారంటూ మండిపాటు -**



నంద్యాల (చైతన్యరథం): నంద్యాల జిల్లాలో తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టు చేసిన ప్రదేశం.. ఆర్కే ఫంక్షన్ హాలు వద్ద టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, ఆమె సోదరుడు ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు. ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబునాయుడుపై కక్ష సాధింపుతోనే చంద్రబాబును అరెస్ట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టు చేయడం వైసీపీ ప్రభుత్వ పైశాచికానికి నిదర్శనం అని అఖిల మండిపడ్డారు. ఎలాంటి ఆధారాలు చూపకుండా... అరెస్ట్ చేశారని మండిపడ్డారు. పీటీ వారెంట్లతో ఆయనను జైల్లో పెట్టారని పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా ఆయనను అరెస్ట్ చేసిన ప్రదేశంలోనే ఆమరణ నిరాహారా దీక్ష చేపట్టినట్లు తెలిపారు. చంద్రబాబు వయసుకు సైతం గౌరవం ఇవ్వకుండా అరెస్ట్ చేశారని అఖిలప్రియ పేర్కొన్నారు. కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా చంద్రబాబు అరెస్ట్‌ను ఖండిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కక్ష సాధింపు చర్యలో భాగంగానే అరెస్ట్ లు జరుగుతున్నాయని తెలిపారు. రాజన్నపాలన తెస్తానని, రాక్షస పాలన తీసుకువచ్చారంటూ అఖిల ప్రియ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జగన్‌ను గద్దె దింపే వరకు పోరాడుతాం

**- అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో రాజధాని రైతుల నిరసన -**



అమరావతి (చైతన్యరథం): అసెంబ్లీ సమావేశాలకు సీఎం జగన్ వెళుతున్న సమయంలో మందడంలోని దీక్షా శిబిరం వద్ద అమరావతి రైతులు నిరసన తెలిపారు. రైతులు, మహిళలు పెద్ద ఎత్తున జెండాలు పట్టుకుని జగన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు వార్షిక కౌలు చెల్లించకుండా.. సీఎం జగన్ విశాఖ నుంచి పరిపాలన ఎలా చేస్తారని రైతులు ఆందోళనలు చేపట్టారు. దీంతో అక్కడ పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. కాన్వాయ్ అడ్డుకుంటారనే అనుమానంతో పోలీసులు శిబిరాన్ని చుట్టుముట్టారు. రైతులు బయటకు రాకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. రాజధాని అంశం ఇంకా సుప్రీం కోర్టులో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి పరిపాలను విశాఖ నుంచి ఎలా చేస్తారని మండిపడ్డారు. రాజధాని రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చకుండా సీఎం రోజుకో మాట చెప్పడాన్ని వారు తప్పుపట్టారు. అమరావతిని నాశనం చేసి, రాజధాని రైతులను నాశనంచేసి, తమకక్ష నెరవేర్చుకునేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. అమరావతిపై మాట తప్పిన సీఎం జగన్‌ను గద్దె దింపే వరకు పోరాడుతామని రైతులు స్పష్టం చేశారు.

# సీఎం జగన్ ధన దాహ ముఖ్యమంత్రి: మాజీ మంత్రి కోండ్రు

మాజీ ముఖ్యమంత్రి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా"బాబుకి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం" కార్యక్రమం లో భాగంగా రాజాం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద సామూహిక రిలే నిరాహారదీక్షకు రాజాం నియోజక వర్గంలో ఉన్న తెలుగు యువత ఆధ్వర్యంలో నిరుద్యో గులు యువకులు నాయకులు కార్యకర్తలు అభిమా నులు జనసేనా పార్టీ నియోజక వర్గం నాయకులు ఎన్ని రాజు జనసేనా పార్టీ నాయకులు జన సైనికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోండ్రు మురళీమోహన్ మాట్లాడుతూ సీఎం జగన్ ధనదాహ ముఖ్యమంత్రి అని సీఎం జగన్ పై మండిపడ్డారు. అక్రమంగా మాజీ ముఖ్యమంత్రి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబును అరెస్ట్ చెయ్యడం హేయమైన చర్య అన్నారు. సీఐడీ ను అడ్డంపెట్టుకొని వైసీపీ ప్రభుత్వం రాక్షస క్రీడలకు తెరలేపారన్నారు. వైసీపీ ప్రభుత్వం పాలనలో రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం రంగం అభివృద్ధి చెందకపోవడం మౌలిక సదుపా యాలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తయారు చేశారన్నారు.నిరుద్యోగులు రాష్ట్రంలో కోటిన్నర కు పైగా ఉన్నారు.వైసీపీ ప్రభుత్వం పాలనలో నిరుద్యోగ యువతీ యువకులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఈ సీఎం జగన్ పాలనలో రాష్ట్రం గాడితప్పిం దని ఎద్దేవా చేశారు. అడ్డగోలుగా నిత్యావసర ధరలు, ఇసుకమాఫియా, రాష్ట్రంలో తీవ్రమైన తాగునీటి సమస్య, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక.స్వయం ఉపాధికి ప్రభుత్వం నుంచి సహకారం అందక రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థకంగామారిందన్నారు.ఉపాధి.ఉద్యోగాలు లేక రాష్ట్రంలో గత మూడేళ్లలో 21,575 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో పరిశ్రమల ద్వారా 5.13 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం అని గుర్తుచేశారు.కానీ నాలుగున్నర




వైసీపీ పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం.వైసీపీ ప్రభుత్వం కమీషన్ల కక్కుర్తితో 17 లక్షల కోట్ల పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేసి 34 లక్షల మంది యువత ఉపాధికి గండి కొట్టారన్నారు.అమరావతి నిర్మాణంతో 15 లక్షల ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుడితే జగన్ రెడ్డి అమరావతిని సైతం నిర్వీర్యం చేశారు.టీడీపీ హయాంలో 2 సార్లు డీఎస్సీ నిర్వహించి 18 వేల ఉద్యోగాలిచ్చాము.సీఎం జగన్ ప్రతీ ఏటా మెగా డీఎస్సీ నిర్వహిస్తామన్న జగన్ రెడ్డి ఒక్క టీచర్ ఉద్యోగం భర్తీ చేయలేక పోయారు.గత తెదేపా హయాంలో ఐటీ అభివృద్ధితో 34 వేల ఉద్యోగాలు.స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా 64,000 ఉద్యోగాలిచ్చాము. జగన్ రెడ్డి ఐటీ కంపెనీలు తరిమేసి అక్రమ కేసులతో స్కిల్ డెవలప్మెంట్ని నిర్వీర్యం చేశారన్నారు.నిరుద్యోగ యువతకు ప్రభుత్వ పనుల్లో కాంట్రాక్టులు ఇస్తానన్న జగన్ రెడ్డి ఎన్ని కాంట్రాక్టులిచ్చారని ఎంతమందిని కాంట్రాక్టర్లుగా తయారు చేశారని ప్రశ్నించారు.సీఎం జగన్ నిరుద్యోగ సమస్య పరిష్కరించడానికి ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పి నేడు మాటతప్పి మడం తిప్పారు.ఈ సీఎం అసమర్థ పాలనలో యువత ఉద్యోగ.ఉపాధి అవకాశాలు లేక యువతీ యువకులు తీవ్రమైన ఇబ్బందులు పడుతూ సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. వైసీపీ నాలుగేళ్ళలో ఒక జాబ్ కాలండర్ను అమలు చేయడంలో కాని, డిఎస్సీ, గ్రూపు 2 నోటిఫికేషన్ ఇవ్వడంపై కాని శ్రద్ధ చూపలేక పోయారు.పోలీసులను సీఐడీ ను అడ్డంపెట్టుకొని అక్రమకేసులు దాడులకు చేస్తూ రాష్ట్రాన్ని పాలిస్తున్నారన్నారు.ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసేందుకు సిద్ధంగా ఉన్నారు.చంద్రబాబుకు రాష్ట్ర ప్రజల ఆదరణ తట్టుకోలేక అక్రమ అరెస్ట్ లకు సీఎం జగన్ తెరలేపారన్నారు.భవిష్యత్తులో వైసీపీ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని కోండ్రు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కోళ్ళ అప్పలనాయుడు.పార్లమెంటరీ టీసీ సెల్ అధ్యక్షులు గురవాన నారాయణ రావు.రాజాం టౌన్ అధ్యక్షులు నంది సూర్య ప్రకాశరావు. పొట్టా చిట్టిబాబు. ఎస్.రమేష్.రేగిడి మండల పార్టీ అధ్యక్షులు కిమిడి అశోక్. వంగర మండల పార్టీ అధ్యక్షులు పిన్నింటి మోహన్.రాజాం నియోజక వర్గం తెలుగు యువత అధ్యక్షులు సాసపు రాజేష్ కుమార్.రాజాం టౌన్ తెలుగు యువత అధ్యక్షులు కొంపల్లి రవీంద్ర.రేగిడి తెలుగు యువత అధ్యక్షులు మజ్జి శ్రీను. వంగర తెలుగు యువత అధ్యక్షులు బెజ్జిపురపు రవి.సంతకవిటి తెలుగు యువత అధ్యక్షులు వావిలపల్లి శ్రీనివాసరావు.పార్లమెంటరీ తెలుగు యువత అధ్యక్షులు వేమల చైతన్య .పార్లమెంటరీ మహిళా ఉపాధ్యక్షురాలు ఉషారాణి.బాల మురళీ. వల్లూరు గణేష్ టంకాల కన్నం నాయుడు తదితర తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు జనసేనా పార్టీ నేతలు జన సైనికులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# గుండెపోటుతో మరో కార్యకర్త మృతి



శ్రీ సత్యసాయి (చైతన్యరథం): శ్రీ సత్యసాయి జిల్లాలో చంద్రబాబు అరెస్టు చేశారన్న మనోవేదనతో ఓ కార్యకర్త గుండె ఆగింది. జిల్లాలోని తలుపుల మండలం ఎగువపేటకు చెందిన మహేశ్వర్ పార్టీలో చురుకైన కార్యకర్త, చంద్రబాబునాయుడుకు వీరాభిమాని మహేశ్వర్ ఆకస్మిక మృతికి కదిరిలో నిర్వహిస్తున్న రిలే దీక్ష శిబిరంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. చంద్రబాబు అరెస్టై వారం అవుతున్నా.. ఇంకా జైలు నుంచి బయటకు రాకపోవటం వల్ల మహేశ్వర్ గురువారం అస్వస్థతకు గురయ్యారు. గమనించిన మిత్రులు హుటాహుటిన కదిరిలోని ప్రైవేట్ అసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అయన గుండె పోటుతో మృతి చెందినట్లు తెలిపారు. ఎగువపేట బూత్ కన్వీనర్గా ఉన్న మహేశ్వర్ మృతి విషయాన్ని తెలుసుకున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని ప్రకటించారు. మహేశ్వర్ మృతి పార్టీకి తీరని లోటు అని నాయకుల అన్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

# తోట్లవల్లూరులో తెలుగుయువత జల దీక్ష

కృష్ణా (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ శ్రేణులు వినూత్న నిరసనలు తెలుపుతున్నాయి. కృష్ణా జిల్లా తోట్లవల్లూరులో చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసనగా కృష్ణానదిలో కృష్ణాజిల్లా తెలుగుయువత జల దీక్షలు చేపట్టారు. సైకో పోవాలి.. సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. త్వరలోనే వైసీపీని కృష్ణా నదిలో కలిపేస్తామంటూ నిరసన వ్యక్తం చేశారు.



# ఆధారాలు లేకుండా ఏం చేస్తారు

## - సీఐడీని ప్రశ్నించిన ఎంపీ రఘురామ



న్యూఢిల్లీ: కర్ణాటక మాజీముఖ్యమంత్రి యడ్యూరప్పపై అవినీతి కేసులో ఆరోపణలు వస్తే అరెస్టు చేయాలంటే గవర్నర్ అనుమతి అవసరమని న్యాయవాది ముకుల్ రోహత్గి అనాడు అన్నారని, ఇప్పుడు చంద్రబాబు నాయుడు కేసులో గవర్నర్ అనుమతి అవసరం లేదని ఎలా అంటున్నారని ఎంపీ రఘురామకృష్ణరాజు ప్రశ్నించారు. గురువారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ యడ్యూరప్ప విషయంలో అలా.. చంద్రబాబు నాయుడు అంశంలో ఇలా ఎందుకని నిలదీశారు. ఇప్పుడు సీఐడీ అధికారులు చంద్రబాబు నాయుడును రిమాండ్ కు ఇవ్వాలని అడుగుతున్నారని.. ఆధారాలు లేకుండా ఏం చేస్తారని ప్రశ్నించారు. తనకు న్యాయవ్యవస్థపై సంపూర్ణ నమ్మకం ఉందన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల పకారం చంద్రబాబు నాయుడుకు అనుకూలంగా హైకోర్టులో తీర్పు వచ్చే అవకాశం ఉందని రఘురామ కృష్ణరాజు అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం హైకోర్టులో క్వాష్ పిటిషన్పై తీర్పు రాబోతోందన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫైబర్ నెట్లో కూడా 17ఏ వర్తిస్తుందన్నారు. లోకేష్ ఢిల్లీలో ఉన్నారు.. రావడం లేదని ఆరోపణలు చేస్తున్నారని.. జగనే కోర్టుకు వెళ్లకుండా ఉన్నారని కౌంటర్ ఇచ్చారు. లోకేష్ ఢిల్లీలో న్యాయవాదులతో మాట్లాడుతున్నారని, తండ్రి కష్టాల్లో ఉన్నప్పుడు కొడుకు తన బాధ్యత నిర్వహిస్తున్నాడన్నారు. లోకేషను కూడా ఎదో ఒక అక్రమ కేసులో అరెస్ట్ చేయాలని చూస్తున్నారని, రాజకీయ కక్షతోనే కేసు పెడుతున్నట్లు తెలుస్తోందని రఘురామ అన్నారు.

### రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే చంద్రబాబు అరెస్ట్

# అమెరికాలోని టెక్సాస్ రాజధాని ఆస్టిన్‌లో నిరసన వ్యక్తం చేసిన ఎన్నారై టీడీపీ శ్రేణులు




ఆధారాలు లేని రిపోర్టుతో గత 12 రోజులుగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం అమెరికా దేశంలోని టెక్సాస్ రాజధాని ఆస్టిన్ నగరంలో ఆస్టిన్ ఎన్నారై టిడిపి ఆధ్వర్యంలో ప్రవాసాంధ్రులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున, మహిళలు, కుటుంబ సభ్యులతో కలిసి స్వచ్ఛందంగా బాబుతో నేను అనే ప్లకార్డులతో ప్రదర్శన, ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న గన్నవరం నియోజకవర్గానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య ఏపి అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ పథకానికి నిధులు మంజూరు చేసిన అధికారులను కాకుండా అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయటాన్ని తప్పుపట్టారు.

చంద్రబాబు నాయుడు కృషితో ఈరోజు అగ్రరాజ్యంలో తెలుగువారు మంచి హోదాలలో వివిధ కంపెనీలలో లబ్ధి పొందుతున్నారని ఇలా అన్యాయంగా కక్షపూరితంగా నిర్బంధించడం పాలకుల తీరుకు నిదర్శనం అన్నారు. చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా చేస్తున్న నిరసన వెల్లువలో వైసిపి ప్రభుత్వం తుడిచిపెట్టుకుపోవడం ఖాయమని, జైలులో చంద్రబాబు ప్రాణాలకు ముప్పు ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన త్వరలోనే కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్ఆర్ఐ తెలుగుదేశం పార్టీ ఆస్టిన్ అధ్యక్షులు లెనిన్ యర్రం మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన నిరసన తెలిపే హక్కును వైసీపీ ప్రభుత్వం కాలరాస్తుందని సమస్యలపై చేపడుతున్న ప్రజా ఉద్యమాలను అణచివేస్తుందని ధ్వజమెత్తారు.

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అరెస్టును తీవ్రంగా ఖండించారు స్కిల్ డెవలప్మెంట్ కేసులో సిఐడి అధికారులు ప్రెస్ మీట్‌లు పెట్టి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వటాన్ని తప్పుపట్టారు.

చంద్రబాబు నాయుడు త్వరగా ఆరోగ్యంగా గౌరవంగా విడుదల




కావాలని,శాంతియుతంగా జై చంద్రబాబు-ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అనే నినాదాలతో నిరసన, ర్యాలీ కొనసాగించారు.

ఈ కార్యక్రమంలో ఎన్నారై తెలుగుదేశం పార్టీ ఆస్టిన్ కార్యవర్గ సభ్యులు సుమంత్ పుసులూరు, రవి కొత్త, హరి బాచిన, ఉదయ్ మేకా, శ్రీధర్ పోలవరపు, శివ తాళ్లూరి, ప్రసాద్ కాకుమాను, రఘు దొప్పలపూడి, సతీష్ గన్నమనేని, చిరంజీవి ముప్పనేని, యశ్వంత్ పెద్దినేని, కార్తీక్ గోగినేని, సాంబ వెలమ, సదా చిగురుపాటి,రంగా గాడిపర్తి,కృష్ణ ధూళిపాళ్ళ, బాలాజీ పర్వతనేని, శ్రీని వైరపనేని,బాలాజీ గుడి, ఉమాపతి తుమ్మల, ఇతర సభ్యులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టుతో జగన్ రెడ్డికి జ్వరం




- జగన్ రెడ్డికి 2024 తర్వాత భవిష్యత్ కనిపిస్తోంది
- అక్రమ కేసు పెట్టినంత మాత్రాన ఆకాశానికి బురద అంటించలేరు
- జైల్లో పెట్టినంత మాత్రాన చంద్రబాబు నిజాయితీపై మచ్చ వేయలేవు
- అధినేత అరెస్టుకు నిరసనగా హోరెత్తిన టీడీపీ శ్రేణులు







అమరావతి చైతన్యరథం: అక్రమ కేసు పెట్టి చంద్రబాబును అరెస్టు చేశామని జగన్ రెడ్డి చంకలు గుద్దుకోవడం తప్ప సాధించేది ఏమీ లేదు.. నాలుగు దశాబ్దాలుగా చంద్రబాబు మచ్చలేని చంద్రుడిలా బతికారని టీడీపీ నేతలు ధ్వజమెత్తారు. నాలుగేళ్ల పాలనంతా అవినీతి మయమైన జగన్ రెడ్డి, చంద్రబాబుపై అవినీతి ముద్ర వేసేందుకు ప్రయత్నిస్తున్నాడు.. జగన్ రెడ్డి తలకిందులుగా తపస్సు చేసినా చంద్రబాబుకు రూపాయి కూడా అవినీతిని ఆపాదించలేరంటూ టీడీపీ నేతలు పేర్కొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా 9వ రోజు "బాబుతో నేను" దీక్షల్లో భాగంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు జరిగాయి. చంద్రబాబును అరెస్టు చేస్తే జగన్ రెడ్డికి జ్వరం పట్టుకుందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు చేసిన అభివృద్ధి ఏంటో దేశంలోని నలు మూలల నుండి ప్రజలు రోడ్డెక్కి చెబుతున్నారు. ప్రపంచ స్థాయిలో చంద్రబాబు కారణంగా ప్రయోజనం






పొందిన విద్యార్థులు మద్దతుగా ర్యాలీలు చేపడుతున్నారు. కొండను తవ్వి ఎలుక తోకను కూడా పట్టుకోలేని చందంగా, నాలుగున్నరేళ్లుగా చంద్రబాబును ఇరికించాలని నానా ప్రయత్నాలు చేసి చివరికి ఏమీ లేని కేసులో ఏదో జరిగిపోయిందంటూ నానా యాగీ చేస్తున్నారు. చంద్రబాబుకు జైల్లో కనీస సదుపాయాలు కూడా కల్పించకుండా చిత్రహింసలు పెట్టి జగన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నాడు. చంద్రబాబు అరెస్టు సమయంలో సీబీడీ అధికారుల కాల్ రికార్డులు బయట పెట్టాలని అడిగితే ఎందుకు సమాధానం చెప్పడం లేదు? ఎందుకు బయటపెట్టడం లేదో సమాధానం చెప్పాలని నేతలు నిలదీశారు.

రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పేరూరులో తెలుగు మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే దీక్షల్లో మాజీ మంత్రి పరిటాల సునీత పాల్గొన్నారు. మహిళలతో కలిసి పేరూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గంలో పులివర్తి నాని, సుధారెడ్డి ఆధ్వర్యంలో మహిళలు తొండవాడ నుండి చంద్రగిరి బైపాస్ వరకు వేలాది మందితో ర్యాలీ చేపట్టారు. కెనడాలోని సెంట్రల్ టొరంటో నగరంలో 500 మంది యువకులు నిరసన తెలిపారు. బనగానపల్లెలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో (బంజార/సుగాలి) రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. కొత్తపేట నియోజకవర్గం రావులపాలెంలో బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో తెలుగు యువత నాయకులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. చంద్రబాబును అక్రమ కేసులో అరెస్టు చేయడాన్ని తప్పుబడుతూ ఉరితాళ్లకు వేలాడుతూ నిరసన తెలిపారు. అనంతరం ఆంజనేయ స్వామి ఆలయం వద్ద 108 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనకాపల్లి నియోజకవర్గం కశింకోటలో పీలా గోవింద సత్యన్నారాయణ ఆధ్వర్యంలో చంద్రబాబుకు మద్దతుగా అంబేద్కర్ విగ్రహం ముందు జాతీయ జెండాతో మాజీ సైనికులు నిరసన తెలిపారు. బాబుతోనే మేము అంటూ సంఘీభావం తెలిపారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగానికి జగన్ రెడ్డి తూట్లు పొడుస్తున్నాడని, జగన్ సైకో మనస్తత్వంతో పరిశ్రమలు తరలిపోయాయి. పెట్టుబడులు పారిపోయాయి. ఉద్యోగాలు లేకుండా పోయాయని నినదించారు. నెల్లిమర్ల దీక్ష శిబిరంలో గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా నివాళి అర్పించారు.




చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ తెలుగు యువత నాయకులు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం తొస్సిపూడి సెంటర్‌లో మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తొస్సిపూడి, మరియు పందలపాక తెలుగుదేశం పార్టీ నాయకులు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఆలూరు నియోజకవర్గం సిరుగుప్ప పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. మాడుగుల నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్ రాజు ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా రిలే నిరాహార దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగజగదీశ్వరరావు పాల్గొన్నారు. ఒంటి కాలుపై నిలబడి సూర్య నమస్కారం చేస్తూ నిరసన తెలిపారు. నంద్యాలలో చంద్రబాబును అరెస్టు చేసిన ఆర్కే ఫంక్షన్ హాలు వద్ద మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, ఆమె సోదరుడు జగత్ విఖ్యాత్ రెడ్డి అమరణ నిరాహార దీక్ష చేపట్టారు. బాపట్ల నియోజకవర్గం పాండురంగాపురం సముద్రతీరంలో బాపట్ల నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ, తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యదర్శి చింతకాయల విజయ్ అధ్వరంలో చంద్రబాబు నాయుడి సైకత శిల్పాన్ని ఏర్పాటు చేసి సంఘీభావం తెలిపారు.



నిరసన కార్యక్రమాలలో పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్న పాత్రుడు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాలవ శ్రీనివాసులు, వర్ల రామయ్య, నక్కా ఆనంద్ బాబు, బోండా ఉమామహేశ్వరరావు, ఎన్.ఎండీ ఫరూక్, కొల్లు రవీంద్ర, గుమ్మడి సంధ్యారాణి, పార్లమెంట్ అధ్యక్షులు గుమ్మిడి సంధ్యా రాణి, కూన రవి కుమార్, కిమిడి నాగార్జున, పల్లా శ్రీనివాసరావు, బి. నాగ జగదీశ్వరరావు, జ్యోతుల నవీన్, గన్ని వీరాంజనేయులు, కొనకళ్ల నారాయణరావు, నెట్టెం రఘురాం, తెనాలి శ్రావణ్ కుమార్, జి.వి.ఆంజనేయులు, నూకసాని బాలాజీ, బికె పార్థసారథి, మల్లెల లింగారెడ్డి, గొల్లా నరసింహయాదవ్, నియోజకవర్గ ఇంఛార్జులు, రాష్ట్ర, మండల నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.







చైతన్యరథం

# కేసీఆర్‌కి ఓటు, ఆంధ్రప్రదేశ్‌కి చేటు!

కుట్ర రాజకీయం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పెను శాపంగా పరిణమించింది. ఎక్కడాలేని దుష్ట రాజకీయం ఆంధ్రప్రదేశ్‌లో పొగుబడింది. రాష్ట్రం, ప్రజలు ఏమైపోయినా పర్వాలేదు. తాము మాత్రం రాజకీయంగా ప్రయోజనం పొందితే చాలు అన్నవిధంగా దురాశతో వ్యవహరిస్తుంటే రాష్ట్రమేగతిన బాగుపడును? ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాలతో అభివృద్ధి చెందితే తెలంగాణ అభివృద్ధిలో వెనకబడి పోతుందని చంద్రబాబుని ఓడించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అడ్డుకోవాలన్న దురుద్దేశంతో 2019 ఎన్నికల్లో కేసీఆర్, జగన్‌రెడ్డికి పరోక్షంగా సహకారం అందించి ఆంధ్రప్రదేశ్ ఆగం కావడానికి కారకుడు అయ్యారు. కేసీఆర్ ఆడిన అంతర్నాటకం, జగన్ జగన్నాటకానికి ఆంధ్రప్రదేశ్ అధోగతి పాలైంది. ఎవరైనా అభివృద్ధిలో పోటీ పడతారు కానీ ఈ విధమైన కుట్రలతో సమర్థులను, అభివృద్ధి కారకులను ఓడించి అసమర్థులను గెలిపించడానికి ఎదురు డబ్బులు ఇచ్చి గెలిపించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని అడ్డుకొన్నారు. చంద్రబాబుపై ముప్పేట దాడి చేసి జగన్‌రెడ్డికి మద్దతు ఇచ్చి తెలుగు దేశంపార్టీని ఓడించడానికి కేసీఆర్ సర్వశక్తులు ఒడ్డిన విషయం అందరికి తెలిసిందే. కుళ్ళు రాజకీయంతో ఆంధ్రప్రదేశ్‌పై భస్మాసురహస్తం పెట్టారు. 2024 ఎన్నికల్లోనూ జగన్‌రెడ్డే అధికారంలోకి రావాలని, కేసీఆర్ ఆయన కుటుంబం కోరుకొంటున్నట్లు తెలుస్తుంది. విభజనతో అతలాకుతలమైన ఆంధ్రప్రదేశ్ పట్ల పదేళ్లలో ఒక్కసారి కూడా కేసీఆర్ సానుకూలంగా వ్యవహరించకపోగా అవగాహన లేని, అసమర్థుడికి సహకరించి ఆంధ్రప్రదేశ్‌ని కోలుకోలేని దెబ్బతీశారు. తనకు అధికారమే ముఖ్యంగా కేసీఆర్‌తో చేతులు కలిపి రాష్ట్ర ప్రయోజనాలు పణంగా పెట్టారు జగన్. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో వెనకబడి వుండాలని కోరుకొంటున్న వ్యక్తులతో చేతులు కలపడం ఎవరి ప్రయోజనాల కోసం? జగన్ ఎన్నుకున్న రాజకీయ విధానం పూర్తిగా అవకాశవాదంతో కూడుకొన్నది తప్ప రాష్ట్రం కోసం... ప్రజల కోసం మాత్రం కాదు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ రెడ్డే అధికారంలో వుండాలని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ముందుకు పోకూడదని కేసీఆర్ ఆకాంక్ష. ఆంధ్రప్రదేశ్ ఎంత ఆగం అయితే కేసీఆర్‌కి అంత ఆనందం. జగన్‌రెడ్డి కక్ష సాధింపులో భాగంగా చంద్రబాబుపై అక్రమ కేసుపెట్టి అరెస్టు చేస్తే జాతీయ నాయకులతో పాటు, ప్రపంచవ్యాప్తంగా చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తుంటే, పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ మాత్రం ఇప్పటి వరకు స్పందించక పోవడం జగన్‌రెడ్డి-కేసీఆర్ ఒక్కటే అనే భావన ప్రజల్లో కలుగుతుంది. జగన్‌కి-కేసీఆర్ సహకారం లేకపోతె చంద్రబాబు అరెస్టు ఖండించి ఉండేవారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌కి సహకారం అందిస్తున్న కేసీఆర్‌కి తెలంగాణాలో ఓటు వెయ్యడం వలన ఆంధ్రప్రదేశ్ కి చేటు చేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలి. రాష్ట్రం ఏమైపోయినా పర్వాలేదు. జగన్-కేసీఆర్ కుమ్మక్కై రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెడుతున్నారు.

రాజకీయ కుట్రలో భాగంగానే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అరెస్టు చేశారని, హైదరాబాద్‌లోని ఐటీ ఉద్యోగులు నిరసన తెలిపేందుకు రోడ్ల పైకి స్వచ్ఛందంగా ఐయామ్ విత్ సీబీఎన్ అని నినదించారు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఐటీ ఉద్యోగులు రోడ్లెక్కారు. ఏపీ ప్రభుత్వ వైఖరిపై తీవ్రంగా నిరసన తెలిపారు. నానక్‌రామ్‌గూడ ఐటీ జోన్‌లోని విప్రో సర్కిల్‌కు వేల సంఖ్యలో ఐటీ ఉద్యోగులు భారీగా నిరసన ప్రదర్శన చేపట్టారు. ఐయామ్ విత్ సీబీఎన్ అని రాసి ఉన్న ప్లకార్డులను, బ్యానర్లను ప్రదర్శించారు. చంద్రబాబు కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని, రాజకీయ కుట్రలో భాగంగానే చంద్రబాబును అరెస్టు చేశారని, చంద్రబాబు దేశం గర్వించదగిన నాయకుడని, ఆయన వల్లే హైదరాబాద్‌లో సాంకేతిక రంగం విస్తృతంగా అభివృద్ధి చెందిందని, మేమంతా ఐటీ ఉద్యోగులుగా ఇప్పుడు సౌకర్యవంతమైన జీవనం గడుపుతున్నా.. దేశ, విదేశాల్లో మన ఐటీ ఉద్యోగులు పనిచేస్తున్నారంటే దానికి కారణం చంద్రబాబు విజన్ వల్లే జరిగిందని టెకీలు గట్టిగా చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో పేదరికం పోయి కుటుంబాలు ఆనందంగా బతకడానికి చంద్రబాబు ప్రధాన కారకుడని, చంద్రబాబు విజన్‌తో ప్రపంచ వ్యాప్తంగా లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయని, దాదాపు 32 వేల బిలియన్ డాలర్ల ఐటీ ఎగుమతులు జరుగుతున్నాయంటే, ఆయన విజన్ మూలంగానే సాధ్యమైందని, ఆయన తెచ్చిన సాంకేతిక విప్లవాన్ని ప్రపంచ దేశాలు కూడా అమలు చేస్తున్నాయంటూ బాబును కీర్తించారు. కుల మతాలు, రాజకీయాలకతీతంగా హైదరాబాద్ లోని సాఫ్ట్ వేర్ ఉద్యోగులు స్వచ్ఛందగా, శాంతియుతంగా రోడ్లపైకి వచ్చి నిరసన తెలుపుతున్న ఐటీ ఉద్యోగులపై కేసీఆర్ ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి ఉక్కుపాదం మోపి కర్కశంగా వ్యవహరించింది. జగన్ రెడ్డి సూచన మేరకే కేసీఆర్ ప్రభుత్వం ఐటీ ఉద్యోగులపై ఉక్కుపాదం మోపిందన్న అనుమానం అందరిలో కలుగుతుంది.

జగన్ రెడ్డి-కేసీఆర్ మధ్య మరో బంధం బయటపడింది. రాయలసీమకు ఉరి బిగించే రంగారెడ్డి పాలమూరు ఎత్తి పోతల పథకం నిర్మాణం చేసి ప్రారంభించినా జగన్ రెడ్డి ఒక్క మాట మాట్లాడలేదు. విభజన చట్టం 11వ షెడ్యూల్‌లో పేర్కొన్న ప్రాజెక్టుల జాబితాలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం లేదు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఇరు రాష్ట్రాలు కొత్తగా ఏ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టదలన్నా విభజన చట్టం మేరకు అపెక్స్ కౌన్సిల్ ఆమోదం తప్పనిసరి కావడంతో 2016లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా వ్యతిరేకించి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలతో పాటు దిండి ఎత్తిపోతల పథకాల నిర్మాణాన్ని నిలిపి వేయాలని తీర్మానం చేశారు. తర్వాత 2019 ఎన్నికల్లో కేసీఆర్ సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడింది. ఇరువురు అపూర్వ సహోదరులుగా వ్యవహరించారు. తర్వాత కేంద్ర జల వనరుల శాఖ మంత్రి షెకావత్ ఆధ్వర్యంలో జరిగిన రెండవ అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో శ్రీశైలం జలాశయం నుంచి 90 టియంసీలు నీటిని తోడుకొనే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం గురించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నోరు తెరవలేదు. అంతేకాకుండా కృష్ణా నదీ జలాలు తిరిగి రెండు రాష్ట్రాల మధ్య సమానంగా పంపిణీ చేయాలని కేసీఆర్ డిమాండ్ చేసినా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభ్యంతరం చెప్పలేదు. కేసీఆర్ నిర్మించిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అమలులోకి వస్తే తనకు రాజకీయ జన్మనిచ్చిన రాయలసీమకు ఉరి బిగించబోతుందన్న ఆలోచన చెయ్యకుండా, 2016లో జరిగిన తొలి అపెక్స్ కౌన్సిల్ తీర్మానాన్ని గుర్తు చేయ్యకుండా జగన్ రెడ్డి తన రాజకీయ ప్రయోజనాల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను కేసీఆర్ కి తాకట్టు పెట్టారు. తన మిత్రుడు కేసీఆర్‌కి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో జగన్మోహన్ రెడ్డి అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయమని కేంద్ర ప్రభుత్వాన్ని అడగ లేదా అన్న అనుమానం కలుగుతున్నది. కేసీఆర్-జగన్ రెడ్డి ఒక్కటి కాకపోతే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నిలిపి వెయ్యాలని జగన్ ప్రభుత్వం కోర్టుకి ఎందుకు వెళ్ళలేదో జగన్ సమాధానం చెప్పాలి. ప్రతిపక్షనాయకుడుగా కాళేశ్వరం అక్రమం అని దీక్ష చేసిన జగన్ రెడ్డి, ముఖ్యమంత్రి కాగానే, కేసీఆర్ ఆహ్వానం మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి వెళ్లి కొబ్బరికాయ కొట్టి మరీ వచ్చిన సంగతి ప్రజలంతా చూసారు.

అట్లాగే కేసీఆర్‌తో జగన్ జత కట్టి ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారు. తనకు ఎన్నికల్లో సహకరించి నందుకు ఆంధ్రప్రదేశ్‌కి దక్కాల్సిన ఆస్తులను జగన్‌రెడ్డి తెలంగాణాకు దారాదత్తం చేశారు. తెలంగాణాలో తన ఆస్తులు కాపాడుకోవడా నికి ఆంధ్రా ఆస్తులు తెలంగాణాకి కట్టబెట్టారు. ఆంధ్రప్రదేశ్‌కి ఇచ్చిన బిల్డింగులను అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణాకి అప్పగించారు. విభజన చట్టంలోని 9,10షెడ్యూళ్లలోని ఉమ్మడి సంస్థలన్నీ మావేనంటూ కేంద్ర హోంశాఖ సమక్షంలో కేసీఆర్ వాదించి షెడ్యూల్ 10లో సంస్థలు ఆంధ్రాకు సంబంధం లేదని బుకాయించి, రెండు రాష్ట్రాల మధ్య జరగాల్సిన ఆస్తుల పంపకంపై కోర్టుకు వెళ్ళి ఆస్తులు పంపకం జరగకుండా అడ్డుకొన్న కేసీఆర్‌తో జగన్ చేతులు కలిపారు. పోలవరంపై కేసులు వేసి అడ్డుకుంటున్నా, ఆంధ్రప్రదేశ్‌కి ఇవ్వాల్సిన రూ.6,000 వేల కోట్లు విద్యుత్ బకాయిలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతూ మేము ఇవ్వం చేతనైంది చేసుకోండి అంటూ బెదిరించినా వారితో చేతులు కలపడం ఎవరి ప్రయోజనాల కోసం? 2024లో జరగనున్న ఎన్నికలు జగన్‌కి ఆఖరి ఎన్నికలు కావడంతో ఏ విధంగా అయినా అధికారం చేపట్టాలన్నది జగన్ లక్ష్యం. అందుకోసం ఎంత దూరం అయినా వెళ్లాలన్నది జగన్ ఆలోచన. అందుకే సకల విద్యలు, విన్యాసాలు ప్రదర్శిస్తున్నారు. ఆ నాటకంలో భాగంగా మళ్ళీ కేసీఆర్‌తో చేతులు కలిపి రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బ తీయడానికి పూనుకొన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని అడ్డుకొనే వారితో ఎవరైనా చేతులు కలుపుతారా? నిజంగా రాష్ట్ర ప్రయోజనాల పట్ల బాధ్యత వున్న వారు ఈ విధంగా వ్యవహరిస్తారా? నాడు స్కాం గరిడీలు చేసిన జగన్ నేడు సాము గరిడీలు చేస్తున్నారు. అధికారం కోసం జగన్ ఆడుతున్న జగన్నాటకాన్ని ప్రజలు గుర్తించాల్సి ఉంది.పచ్చి ఆంధ్రా ద్వేషితో జగన్ చేతులు కలిపి మరోసారి రాజకీయ ప్రయోజం పొందాలని చూస్తున్న జగన్ రెడ్డి వికృత రాజకీయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలి.

గత ఎన్నికలకు ముందు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ ముఖ్యులతో మాట్లాడుతూ, ఆంధ్రాలో చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయితే హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతినే ప్రమాదముందని, జగన్‌రెడ్డి అధికారంలోకి రావడం తమకు మంచిదని కూడా వ్యాఖ్యానించారు. ఆయన ఊహించినట్టుగానే జరిగింది. ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండటం ఆ రాష్ట్ర ప్రజల అదృష్టం అని పొరుగు రాష్ట్రాలవారు భావిస్తుంటారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి ఉండటం తమ అదృష్టమని తెలంగాణవాసులు సంబరపడుతున్నారు. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన తర్వాత తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతూనే ఉంది. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి నిలిచిపోయిందని అప్పులు తప్ప అభివృద్ధి కనబడటం లేదు. తెలంగాణ ప్రభుత్వం అప్పులు చేసినా ప్రాజెక్టుల నిర్మాణం చేసింది. ప్రభుత్వ ఆస్తులు పెరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత పరిస్థితి ఇందుకు విరుద్ధంగా ఉంది. నాయకుడికి ఉండే దార్శనికత, దూరదృష్టిని బట్టే ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందుతుంది. ఆ రెండూ లేకపోతే ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతమున్న పరిస్థితులే ఉత్పన్నమవుతాయి.

2019 ఎన్నికల్లో దుర్బుద్ధితో చంద్రబాబుపై ముప్పేట దాడి చేసి జగన్‌రెడ్డికి మద్దతు ఇచ్చి తెలుగుదేశం పార్టీని ఓడించడానికి కేసీఆర్ ఎనలేని కృషి చేసిన విషయం అందరికి తెలిసిందే. అతి కొద్ది సమయంలో అంతర్జాతీయ స్థాయిలో అమరావతికి వచ్చిన బ్రాండ్ ఇమేజ్‌ను, అంతర్జాతీయ వేదికలపై అమరావతిపై జరుగుతున్న చర్చను,అక్కడికి వస్తున్న పెట్టుబడులు చూసి ఓర్చుకోలేక పోయిన కేసీఆర్... కుట్రలకు తెరతీశారు. తెరవెనుక మంత్రాంగం నడిపి అమరావతిని పురిటిలోనే చంపేయాలని కంకణం కట్టుకొని జగన్‌కి మూడు రాజధానుల సలహా ఇచ్చి అమరావతి రెక్కలు విరిచి ఆంధ్రప్రదేశ్ కి రాజధాని కూడా లేకుండా చేశారు. కుళ్ళు రాజకీయంతో ఆంధ్రప్రదేశ్‌పై భస్మాసుర హస్తం పెట్టారు. అద్భుత రాజధాని నిర్మాణం జరిగితే చంద్రబాబుకి పేరు వస్తుందన్న దుష్ట బుద్ధితో ఈ వికృత రాజకీయానికి పూనుకొన్నారు. అమరావతి ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్ వేగంగా అభివృద్ధి చెందుతుందని జాతీయ మీడియా కూడా వెల్లడించింది. దీంతో కేసీఆర్‌లో ద్వేషం,ఈర్ష్య,అక్కసు ఉగ్రరూపం దాల్చాయి. అందుకు తగిన విధంగా అమరావతి అభివృద్ధిని ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న తెలుగుదేశం ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కేసీఆర్ పావులు కదిపి ప్రణాళిక సిద్ధం చేశారు. 2019 ఎన్నికల సమయంలో తెలంగాణలో కొన్ని సామాజిక వర్గాల నాయకులను ఏపీకి పంపించి కులాల మధ్య చీలికలు తెచ్చి జగన్‌కి అనుకూలంగా ప్రచారం చేయించడంతో పాటు జగన్‌కి వందల కోట్ల రూపాయల ధన సహాయం చేసి జగన్ అధికారంలోకి రావడానికి ఎంత చెయ్యాలోఅంత చేసి నేడు ఆంధ్రప్రదేశ్ బలి పీఠంపైకి నెట్టారు కేసీఆర్.

కేసీఆర్ చేసిన దారుణ దగాకి, సంకుచిత రాజకీయానికి రెక్కలు తెగేసిన జటావులా అమరావతి నిట్ట నిలువునా కుప్ప కూలింది. అమరావతి రాజధానికి భూములు ఇచ్చిన అన్నదాతలు నాలుగేళ్ళుగా దిక్కులు పిక్కటిల్లేలా ఆర్తనాధాలు చేస్తున్నారు. అమరావతిపై కక్షగట్టి, నవ్యాంధ్రా కోలుకుంటే కష్టమని అనేక కుట్రలకు తెరలేపారు. నవ్యాంధ్రా తమని మించి పోతుందేమో అనే దుర్బుద్ధి, కుట్రతో అమరావతికి మరణ శాసనం రాశారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఆంధ్రప్రదేశ్‌లో రియల్ ఎస్టేట్ ఒక వెలుగు వెలిగింది. పెద్ద ఎత్తున హైదరాబాద్ నుండి రియల్టర్లు అమరావతికి బారులు తీరారు. తెలంగాణలో రియల్ ఎస్టేట్ కుప్పకూలింది. ప్రపంచం అంతా అమరావతి వైపు చూసింది. ఎప్పుడైతే మూడు రాజధానుల ప్రకటన వచ్చిందో అప్పుడే అభివృద్ధి బాట పట్టిన ఆంధ్రప్రదేశ్ తిరోగమన బాటపట్టింది. చంద్రబాబు సీఎంగా వున్నప్పుడు కంపెనీలు, పెట్టుబడులు అన్ని ఆంధ్రప్రదేశ్‌కి తరలించుకు పోయారని, ఇప్పుడు ఆ బాధలేదని రియల్ ఎస్టేట్ రంగం బాగా కోలుకుందని కేటీఆర్ కూడా అన్నారు. పక్క రాష్ట్రంలో రాజధాని పనులు ఆపెయ్యడం, ఇసుక ఆపేయడం మూలంగా మన రాష్ట్ర రియల్ ఎస్టేట్ రంగానికి కలిసొచ్చిన అదృష్టం అంటూ బిల్డర్ అసోసియేషన్ మీటింగ్‌లో హరీష్ రావు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బిల్డింగ్‌ల నిర్మాణం ఆపెయ్యడంతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగమే కాకుండా భూముల ధరలు ఒక్కసారిగా భారీగా పెరిగాయి. తన రాజకీయ, ఆర్థిక, ఆస్తులు కాపాడుకోవడం కోసం ఆంధ్రప్రదేశ్‌ని నాశనం చేసి పొరుగు రాష్ట్రం తెలంగాణా అభివృద్ధి చెందే విధంగా నిర్ణయాలు తీసుకొన్నారు జగన్ రెడ్డి. మూడు రాజధానుల సలహా ఇచ్చి అమరావతి రెక్కలు విరిచి ఆంధ్రప్రదేశ్‌కి రాజధాని కూడా లేకుండా చేసిన పాపం కేసీఆర్ దే. కేసీఆర్ అంతర్నాటకం, జగన్ జగన్నాటకం ఆంధ్రప్రదేశ్‌ని అధోగతి పాలు చేశాయి. అభివృద్ధి బాట పట్టిన ఆంధ్రప్రదేశ్‌ని ఆగం చేసి తెలంగాణా అభివృద్ధికి బాటలు వేసుకొన్నారు కేసీఆర్. ఎవరైనా అభివృద్ధిలో పోటీ పడతారు కానీ ఈ విధమైన కుట్రలతో సమర్థుల ను, అభివృద్ధి కారకులను ఓడించి అసమర్థులకు ఎదురు డబ్బులు ఇచ్చి గెలిపించి, ఆంధ్రప్రదేశ్ నాశనం చేస్తున్న కుట్రరాజకీయాలను ప్రజలు గుర్తించాలి. కావునా తెలంగాణలో కేసీఆర్‌కి ఓటు వేస్తే ఆంధ్రప్రదేశ్‌కి చేటు చేస్తుందని తెలంగాణాలో వున్న ఆంధ్రులు గుర్తించాలి. కేసీఆర్ తో జగన్ కుమ్మక్కు అయి ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలు తాకట్టు పెడుతున్నారనే విషయాన్ని గ్రహించాలి.

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా వైకాపా గల్లంతు ఖాయం

- వైకాపా ఏ భాషలో మాట్లాడితే అదే భాషలో సమాధానం : ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం) : ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేం దుకు తెదేపా సిద్ధంగా ఉందని.. రాష్ట్రానికి ఒక్క మంచి పనీ కూడా చేయని వైకాపా గల్లంతు ఖాయమని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. చంద్రబాబు ఏ తప్పూ చేయకపోయినా రాజకీయ కక్షతో అక్రమంగా అరెస్టు చేశారని దేశమంతా కోడై కూస్తోందని అన్నారు. అధికారం ఉంది కదా ఏ తప్పుడు కేసులైనా పెట్టొచ్చని, ఎంతటి స్థాయి వారినైనా జైల్లో పెట్టొచ్చని జగన్ భావిస్తున్నాడని మండిపడ్డారు. రాజకీయ పగ, ప్రతీకారాలకు ప్రభుత్వ వ్యవస్థల్ని ఎంత దారుణంగా దుర్వినియోగం చేయొచ్చనే దానికి జగన్ దేశంలోనే ఉదాహరణగా నిలిచారని ధ్వజ మెత్తారు. ఈ దుర్మార్గపు చర్యలను దేశంలో ఉన్న ప్రతిఒక్కరూ ఖండిస్తున్నా రని, మనస్తాపంతో ఎంతోమంది తెలుగుదేశం, చంద్రబాబు అభిమానుల గుండెలు ఆగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైకాపా ప్రజాప్రతి నిధులంతా తాము ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులం అని మరిచిపోయి జగన్ కళ్లలో ఆనందం కోసమే తెదేపా సభ్యులను పరుష పదజాలంతో దూషిస్తున్నారని మండిపడ్డారు. జగన్ అసెంబ్లీకి రాకుండా ఆ పార్టీ సభ్యులకు మార్గనిర్దేశం చేసి పంపారని దుయ్యబట్టారు. ఆ రోజేమో లండన్‌లో ఉండి చంద్రబాబుపై అక్రమ కేసుపెట్టి అరెస్టు చేయించారని.. ఈరోజేమో తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చొని తెదేపా సభ్యులపై దౌర్జన్యం, దాడులు చేయాలని ఉసిగొలిపి పంపించారన్నారు. వైకాపాకు ఓటు వేయకపోతే ఎలా ఉంటుందో ప్రజలకు చూపించడానికే భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిలకలూరిపేటలో తెదేపా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 9వ రోజు కొనసాగాయి. సీపీఐ నాయకులు, తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు ముస్తాక్ అహ్మద్ దీక్షలకు సంఘీభావం తెలిపారు. సాయంత్రం దీక్ష ముగింపు సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఇకపై వైకాపా నాయకులు ఏ భాషలో మాట్లాడితే వారికి అదే భాషలో సమాధానం పంపిస్తామని హెచ్చరించారు. శాసనసభ వేదికగా కూడా వైకాపా వారు కనీస గౌరవ, మర్యాదలు పాటించకుండా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ నాయకుడిని అక్రమంగా అరెస్టు చేయడమే కాకుండా.. అది అన్యాయం అని ప్రశ్నిస్తున్న తెదేపా ఎమ్మెల్యేల పట్ల వైకాపా సభ్యులు అత్యంత హేయమైన రీతిలో ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు. చంద్రబాబు అరెస్టుపై ఇకపై అంతా ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామన్న బాలయ్య మాటే తెలుగుదేశం పార్టీ విధానమని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల తర్వాత వైకాపా ఎమ్మెల్యేలు ఎవరూ గెలిచి పరిస్థితి లేదని.. ఆ పార్టీ కూడా కనబడదని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు త్వరగానే జైలు నుంచి బయటకు వస్తారని.. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెదేపా గెలుపు ఖాయమని.. చంద్రబాబు సీఎం కావడం ఖాయమని తేల్చిచెప్పారు. తెదేపా-జనసేన కూటమికి స్పష్టమైన ఆధిక్యం రాబోతుందని సీ ఓటర్ సర్వేలోనూ తేటతెల్లమైందన్నారు. వైకాపా నేతలకు ఓడిపోతు న్నామనే భయం పట్టుకుందని.. అందుకే అరాచకాలకు తెగబడుతున్నారని పేర్కొన్నారు.

చంద్రబాబు విడుదల కాంక్షిస్తూ హనుమాన్ చాలీసా పఠనం

- చిలకలూరిపేటలో 9వ రోజు దీక్షలో పాల్గొన్న ప్రత్తిపాటి

తెదేపా అధినేత, మాజీ సీఎం చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ.. ఆయన జైలు నుంచి క్షేమంగా బయటకు రావాలని కాంక్షిస్తూ చిలకలూరిపేటలో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం చేపట్టారు. మేము సైతం బాబు కోసం అంటూ చంద్రబాబు క్షేమం కోరుతూ చిలకలూరిపేట మండలం గొట్టిపాడు, ఈవూరివారిపాలెం, నాగభైరువారిపాలెం, మిట్టపాలెం, గోరంట్లవారిపాలెం గ్రామాలకు చెందిన తెలుగు మహిళలు హనుమాన్ చాలీసాను పఠించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రాంగణంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 9వ రోజుకు చేరాయి. దీక్షా శిబిరంలో నిర్వహించిన హనుమాన్ చాలీసా పారాయణంలో ప్రత్తిపాటి, తెలుగుమహిళలు పాల్గొన్నారు. చంద్రబాబు విడుదలకు విఘ్నాలు తొలగిపోవాలని మహిళలు నినదించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ చంద్రబాబుకు ప్రజల అండతో పాటు దేవుడి అండ ఉందన్నారు. చంద్రబాబుపై అక్రమంగా కేసులు బనాయించి కక్ష సాధిస్తున్న సీఎం జగన్ ఇప్పటికైనా తన తీరు మార్చుకోవాలని, చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ మహిళలు పోరాడుతున్న తీరు స్ఫూర్తిదాయమని ప్రత్తిపాటి అభినందించారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ పరిశీలకులు దాసరి ఉషారాణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తెళ్ళ సుబ్బారావు ,నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు,షేక్ కరిముల్ల, చిలకలూరిపేట రూరల్ మండలం అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్ , జనగటి జగదీష్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్ ఖాన్, యడ్లపాడు మండలం అధ్యక్షులు కామినేని సాయిబాబు, నాగభైరు ఆంజనేయులు, ఈవూరి బ్రహ్మానందం పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు అండగా తెలుగు వీర మహిళలు



భీమవరం (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలేనిరాహారదీక్షలో టిడిపి తెలుగు మహిళ సభ్యులు జనసేన వీరమహిళలు చెవిలో పువ్వులు పెట్టు కొని నిరాహారదీక్ష చేశారు. దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా తెలుగుమహిళ అధ్యక్షురాలు డాక్టర్ శీరిగినీడి రాజ్యలక్ష్మి మాట్లా డుతూ టిడిపి అధినేత చంద్రబాబుకు వస్తున్న ఆదరణనుచూసి తట్టుకోలేని జగన్ చంద్రబాబు ముఖ్యమంత్రి కాకూడదని కుట్రలతో కేసులుపెట్టి జైలుకు పంపడం ప్రజలందరూ గ్రహిం చారని త్వరలోనే జగన్‌కు ప్రజలు గుణపాఠం చెప్పనున్నార న్నారు. వీరవాసరం జనసేన ఎంపీటీసీ గొల్లపల్లి విజయలక్ష్మి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అక్రమఅరెస్టుపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మద్దతు తెలిపి రానున్న ఎన్నికలలో కలిసి పనిచేస్తాంమని రాష్ట్ర ప్రజలకు తెలియ జేయడం శుభ సూచకమన్నారు. కార్యక్రమంలో వీరవాసరం ఎంపీపీ వీరవల్లి దుర్గభవాని టిడిపి నాయకులు మాదాసు కనకదుర్గ సయ్యద్ నదీమబేగం ఎండి. షబీనా బి.పద్మ గంధం రాధా జనసేన వీరమహిళలు ఎంపీటీసీలు గుల్లపల్లి విజయలక్ష్మి, వి.వెంకటలక్ష్మి ఇందుకూరి విజయ కుమారి వార్డు మెంబర్లు ఆకుల మౌనిక జడ్డు గంగాభవాని, వీరవాసరం మండల టిడిపి అధ్యక్షు రాలు రొంగల కృష్ణవేణి, టిడిపి నాయకులు టి.అరుణ ,పి.రాఘవ, ఎ.మణి, జి.కొండమ్మ ఎస్.శ్రీదేవి, ఎండి.ముంతాజ్, ఎండి.షఫీనా, తదితరులు నిరాహార దీక్షలో పాల్గొన్నారు. సంఘీభావంగా భీమ వరం మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనే యులు టీడీపీ రాష్ట్ర కోస్పాధికారి మెంటే పార్థ సారథి రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్ కృష్ణ బలిజ సాధికార కమి టీ రాష్ట్ర సభ్యుడు గంటా త్రిమూర్తులు పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరి సుబ్బారావు వీరవాసరం మండల ప్రధాన కార్యదర్శి వీరవల్లి శ్రీనివాస్ రాష్ట్ర పార్లమెంట్ నియోజకవర్గ మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## మచ్చ లేని ప్రజా నాయకుడు చంద్రబాబు




- గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్

గుంటూరు (చైతన్యరథం) : బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా టీడీపీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ని ఖండిస్తూ గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి నసీర్ మొహమ్మద్ ఆధ్వర్యంలో 7 వ రోజు సంగడిగుంట లాంచేస్టర్ రోడ్ 5 వ లైన్ వద్ద రిలే నిరా హార దీక్ష కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ దీక్షకి మద్దతుగా రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ రాజా మాస్టర్, రాష్ట్ర కార్యదర్శి చిట్టి బాబు పాల్గొని మద్దతూ తెలియచేసారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ 45 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎటువంటి అవినీతి మచ్చ లేని నాయకుడు చంద్ర బాబుని అటువంటి చంద్రబాబుని రాజకీయంగా ఎదురుకోలేక ఇలా తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేయించడని జగన్ రెడ్డి వాళ్ళ నాన్న కూడా తప్పుడు కేసులు పెట్టి ఏమి చేయలేక కేసు విత్ డ్రా చేసుకున్నాడని... చంద్రబాబు ముందు చూపు వల్ల కొన్ని లక్షల మంది 5 అంకెల జీతం తీసుకుంటున్నారని బాబు ప్రజల్లో నిత్యం ఉంటూ జగన్ రెడ్డి అవినీతిని బహిరంగ సభలతో బట్టబయలు చేస్తున్నాడని ఎలక్షన్ దగ్గరకి వస్తున్నాయి నాలాగే బాబుకి కూడా అవినీతి మచ్చ అంటించిలానే దురుద్దేశంతో నే ఈ లేని స్కాంని సృష్టిం చడని... బాబు ముందు జగన్ రెడ్డి బతుకు ఎంత అంటూ హెచ్చరిస్తూ నువ్వు ఇంకో పది జన్మలు ఎత్తిన బాబుకి అవినీతి మచ్చ అంటించలేవని ఆయనలా అభివృద్ధి చేయటం కూడా నువ్వు చేయలేవని అన్నారు. 32 అవినీతి కేసులున్న నువ్వు ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోవడం ఆ పదవీకే పెద్ద కళంకం అని అవినీతి ఆరోపణల మీద కోర్టుకి వెళ్లే ధైర్యం లేని నువ్వు ఈ రోజు బైట తిరగచ్చుగాని రేపు నీ బెయిల్ కాన్సల్ అయితే నీ జీవితం మొత్తం జైల్లోనే గడుపుతావని ఎటువంటి తప్పు చేయని బాబు కడిగిన ముత్యంలా త్వరలో బయటకి వస్తారని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సురే శ్రీను,ఈర్ల గురవ య్యా, బ్రమసాని శ్రీను, వాహీద్, పుట్టగంటి వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు దయారత్నం,రఫీ ఖరీము ల్లా, చెన్నుపటి రాజశేఖర్, జమీర్ , పద్మావతి, వాణి, మువ్వా శైలజ పాల్గొన్నారు.

## అసెంబ్లీలో యుద్ధ వాతావరణం సృష్టించిన వైసీపీ నాయకులు

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ ఆగ్రహం



విజయవాడ (చైతన్యరథం) : ఎన్నో ప్రజా ప్రయోజన విధానాలను రూపొందించి ఎంతో కీర్తిని గడించిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో నేడు వైసీపీ ప్రజా ప్రతినిధులు అకృత్యాలతో యుద్ధ వాతావరణం సృష్టిస్తున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టుపై అసెంబ్లీలో చర్చించ మని కోరడం నేరమా అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర యువతకు మెరుగైన ఉపాధి కోసం స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం పై ఇదే సభలో చర్చించి గత ప్రభుత్వం తీసుకున్న విధానపరమైన నిర్ణయమని జగన్ సర్కార్ విస్మరించింది. చట్టసభల ద్వారా చర్చించి ప్రజలకు వాస్తవాలు చెప్పవలసిన ప్రభుత్వం ఆధారాలు చూపకుండా ఆరోపణలు చేసి ప్రజలను నమ్మించాలని ప్రయత్నం చేస్తుంది.

ప్రభుత్వ కక్ష సాధింపులో భాగంగానే ఆధారాలు లేని ఆరోపణలతో అక్రమ అరెస్టు చేశారని టీడీపీ శాసనసభ్యుల సస్పెండ్‌తో ప్రజలకు రుజువైంది. స్పీకర్ స్థానంలో ఉండి తమ్మినే ని సీతారాం ప్రతిపక్ష శాసనసభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గం. తెలుగుదేశం శాసనసభ్యులపై చట్టసభల్లో పరుష పదజాలం ఉపయోగించిన స్పీకర్ వెంటనే క్షమాపణ చెప్పాలి. రాజమండ్రి సెంట్రల్ జైల్ ఖైదీ 19 ఏళ్ల యువకుడైన సత్యనారాయణ మృతిని గమనిస్తే చంద్రబాబుకి ప్రాణహాని ఉన్నదనేది అర్థమవుతుంది.

మరణించిన యువకుడి వైద్య పరీక్షల్లో దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ విష జ్వరం అని నమోదు చేశారు. పది రోజులుగా చంద్రబాబు బ్యారెక్ లో దోమలు బెడద ఎక్కువగా ఉందని చెప్తున్నా ఉద్దేశ పూర్వకంగానే తమ చేతికి మట్టి అంటకుండా ఉండే విధంగా జగన్ టార్గెట్ చేశారు. ఎన్నో కుట్రలు పన్ని అధికారంలోకి వచ్చిన వైసీఎ, చంద్ర బాబు పై ఇలాంటి కుట్ర పన్నింది. ఈ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను, చట్టసభల్లో వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారు. ఈ దుర్మార్గ పాలనకు చరమగీతం పాడే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను చైతన్యపరిచి ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించారు.



మాజీ ముఖ్యమంత్రి జాతీయ టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టీడీపీ ఎస్సీ, ఎస్టీ విభాగం, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ వద్ద చేపట్టిన సాముహిక నిరాహార దీక్ష ను విరమింప జేసిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు

# అంబటీ ఖబడ్దార్... బాలయ్య జోలికి వస్తే ఊరుకునేది లేదు

- బాలయ్యను విమర్శించే అర్హత అంబటికి లేదు... చంద్రబాబుకు జైల్లో ప్రాణహాని ఉంది
- అసెంబ్లీలో స్పీకర్ తీరు అమానుషం... వైసీపీ నేతలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేసిన చర్యలు తీసుకోరా?
- 54 డిశ్చార్జ్ పిటిషన్లు... 158 స్టేలు తెచ్చుకున్న వ్యక్తి జగన్
- నేడు అవినీతిపై తన పోరాటం అంటూ సుద్దులు చెప్పడం విడ్డూరం
- మన్నవ మోహనకృష్ణ

**గుంటూరు పశ్చిమ (చైతన్యరథం)** : నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు.. ఒక ఆంబోతని, సీఎం జగన్ మెప్పు కోసం నోరు పరేసుకోవడం తప్పితే ఇంకేం తెలియదని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబటి ఖబడ్దార్.. బాలయ్యబాబు జోలికి వస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. అసెంబ్లీలో జరిగిన సంఘటనపై బాలయ్యబాబుకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... అంబటి రాంబాబు తన శాఖ గురించి తప్ప ప్రతిపక్షాలను తిట్టడానికి పరిమితమయ్యారని అన్నారు. మంత్రి అంబటికి టీఎంసీలు.. క్యూసెక్కులంటే తెలుసా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని నీటి ప్రాజెక్టులపై అంబటి రాంబాబుకు ఏమాత్రం అవగాహన లేదని, అమ్మాయిలతో రాసలీలు సాగించడం... సంజనా, సుకన్యలతో హస్కీగా ఫోన్లో మాట్లాడటం మాత్రం బాగా తెలుసునని ఎద్దేవా చేశారు. అంబటికి ముఖ్య మంత్రి గంట, అరగంట విధులు ఏదైనా ఉంటే అప్పగిస్తే మంచిదన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో వైసీపీ నేతలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేసిన వారిపై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. సభలో అధికార పార్టీ సభ్యుల తీరు స్పీకర్‌కు కనిపించలేదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు మాత్రమే వార్నింగ్ ఇవ్వడం ఎంతవరకు సబబు అని నిలదీశారు. చంద్రబాబు భద్రతపై తొలిరోజు నుంచి ఆందోళన వ్యక్తం చేస్తున్నామని, చంద్రబాబుకు జైలులో కనీస వసతులు లేవన్నారు. తమ అధినేతకు జైల్లో ప్రాణహాని ఉందని మోహనకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.

జెడ్ ప్లస్ భద్రతలో ఉన్న ప్రతిపక్షనేతకి జైలులో హాని తలపెట్టేలా సర్కారు కుట్ర చేస్తోందని, బాబుకి జైలులో భద్రత లేదన్నారు. విపరీతమైన దోమలు కుడుతున్నాయని చెప్పినా జైలు అధికారులు పట్టించుకోవడం లేదు. జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ధవళేశ్వరానికి చెందిన గంజేటి వీరవెంకట సత్యనారాయణ డెంగ్యూ బారినపడి మరణించడం బాధాకరమని, చంద్రబాబు కు ఏం జరిగినా సైకో జగన్ దే బాధ్యత అని హెచ్చరించారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ నిబంధనలను అనుసరించి గవర్నర్ అనుమతి తీసుకోకుండా చంద్రబాబునాయుడిపై కేసు నమోదు చేయడం, దర్యాప్తు నిర్వహించడం, అరెస్టు చేయడం, జ్యూడీషియల్ రిమాండ్‌కు పంపడం చెల్లదనే విషయం తెలిసి కూడా వైసీపీ ప్రభుత్వం రాజకీయ ప్రతీకారంతోనే తప్పుడు కేసులో ఇరికించి పైసాచిక ఆనందం పొందుతుందన్నారు. 38 కేసుల్లో నిందితుడిగా ఉన్నానని జగన్‌రెడ్డే స్వయంగా 2019 ఛార్జ్ షీట్లో పేర్కొన్నది నిజం కాదా? అని ప్రశ్నించారు. లక్ష కోట్ల అవినీతితో నాడే ఉమ్మడి రాష్ట్రాన్ని దోచేసి 16 నెలలు జైల్లో ఉన్న వ్యక్తి... తాను అవినీతి బురదలో నిండా మునిగి... ఆ బురదను అందరికీ అంటించేందుకు పన్నిన కుట్రలో భాగమే ఈ స్కిల్ డెవలప్మెంట్ కేసు అని పేర్కొన్నారు. 16 నెలలు పాటు జైల్లో ఉన్న జగన్‌రెడ్డి... తనపై ఉన్న కేసులకు సంబంధించి 54 డిశ్చార్జ్ పిటిషన్లు కోర్టుల్లో వేయించారని, 158 స్టేలు తెచ్చుకున్న వ్యక్తి... నేడు అవినీతిపై తన పోరాటం అంటూ సుద్దులు చెప్పడం... దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రాబోతుందని, చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని సి ఓటర్ సర్వే స్పష్టంగా పేర్కొన్న నేపథ్యంలో వైసీపీ వాళ్లకు గుండెల్లో దడ పుడుతోందన్నారు.



కాబట్టే ఏదోక కేసులో చంద్రబాబును, లోకేష్‌ను జైల్లోనే ఉంచాలనే తప్పుడు ఆధారాలతో కోర్టులను తప్పుదోవ పట్టిస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి తలకిందులుగా తపస్సు చేసినా వచ్చే ఎన్నికల్లో అధికారం రాదని, చంద్రబాబుకే ప్రజలు మద్దతు పలుకుతున్నారన్నారు. 2024 ఎన్నికల్లో తాను తిరిగి సీఎం అవుతానని జగన్ పగటి కలలు కంటున్నారని అది కలగానే మిగులుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వంపై ఇప్పటికే ప్రజల్లో తిరుగుబాటు వచ్చిందని, జగన్ ఇప్పటికైనా తన తప్పు తెలుసుకుని కక్ష సాధింపు రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు. చంద్రబాబుపై ఉన్న కేసులను న్యాయస్థానాలు వెంటనే కొట్టివేయాలని మన్నవ మోహనకృష్ణ కోరారు.

## విలువలు, విశ్వసనీయత లేని వ్యక్తి తమ్మినేని సీతారాం

- రాజ్యాంగబద్ధ స్పీకర్ స్థానం విలువను దిగజార్చిన తమ్మినేని
- అంబటి రాంబాబు లాంటి సన్నాసులు మంత్రివర్గంలో ఉండటం రాష్ట్ర ప్రజల ఖర్మ
- ఎదవలకు పదవులు వస్తే ప్రజాస్వామ్యం పక్కదారి పడుతుంది.
- వీరంకి వెంకట గురుమూర్తి

**విజయవాడ (చైతన్యరథం)** : రాజ్యాంగబద్ధమైన స్పీకర్ స్థానంలో ఉండి ఒక రోజైనా ఆ పదవికి న్యాయం చేయలేని వ్యక్తి తమ్మినేని సీతారాం అని వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సమాఖ్య ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ.. స్పీకర్ స్థానంలో ఉన్నటు వంటి వ్యక్తి రాజకీయాలకు అతీతంగా, న్యాయం, రాజ్యాంగానికి కట్టుబడి నడుచుకోవాలి. కానీ స్పీకర్ స్థానంలో ఉన్న తమ్మినేని సీతారాం మనవాళ్లు అంటూ అధికార పార్టీని వంతపాడటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. ఇలాంటి వ్యక్తి స్పీకర్ పదవికి అనర్హుడని, తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బాధ్యత కలిగిన మంత్రి స్థానంలో ఉన్న అంబటి రాంబాబు, తెలుగుదేశం సభ్యులను బెదిరించే విధంగా మాట్లాడటం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. నందమూరి బాలకృష్ణని చూసి మీసం తిప్పిన అంబటి, తిరిగి నందమూరి బాలకృష్ణ మీసం



తిప్పి తొడ కొడితే, సినీ పరిశ్రమను కళామతల్లిని అవమానించారు. ఇలాంటి నీతి లేని నాయకులు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాసమ స్యలపై చర్చించేలా సభ్యులను దిశానిర్దేశం చేయాల్సింది పోయి, తెలుగుదేశం పార్టీ సభ్యులను "యూజ్ లెస్ ఫెలోస్" అంటూ సంభోదించడం అతని సంకుచిత రాజకీయ జ్ఞానానికి నిదర్శనం. అజ్ఞానులకు అసమర్థులకు వైసీపీ అలవాలంగా మారింది. అందులో తమ్మినేని కూడా ఒక తాను ముక్క. జగన్ రెడ్డికి ఎలాగో బుద్ధి, జ్ఞానం లేవు. పార్టీలపై కక్ష సాధించడమే పనిగా పాలన సాగిస్తున్నారు. కనీసం రాజ్యాంగ బద్ధ స్థానంలో ఉండే స్పీకర్ తమ్మినేని అయినా రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం ఉపాధ్యక్షులు ఈశ్వర్ పేరేపి కృష్ణాజిల్లా చేనేత విభాగం కన్వీనర్ అడునూరు సర్పంచ్ గోలి వసంత కుమార్ పాల్గొన్నారు.

## "బాబుకు తోడుగా" రిలే నిరాహార దీక్ష



**పల్నాడు (చైతన్యరథం)**: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని అన్యాయంగా,అక్రమంగా అరెస్టు చేసిన విధానాన్ని, రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశత్వ వైఖరిని ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు సత్తెనపల్లి పట్టణంలోని కన్నా క్యాంప్ ఆఫీసులో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ తెలుగు మహిళ ఆధ్వర్యంలో చేపట్టిన 8వ రోజు "రిలే నిరాహార దీక్షలో" తెలుగు మహిళలకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేసిన మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకురాలు నన్నపనేని రాజకుమారి పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా జనసేన పార్టీకి చెందిన వీర మహిళలు మరియు నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు క్షేమంగా ఉండాలని కోరుతూ కేశినేని చిన్ని మహా మృత్యుంజయ యాగం



**విజయవాడ (చైతన్యరథం)**: టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు క్షేమంగా ఉండాలని, అక్రమ కేసుల నుంచి త్వరగా కోలుకోవాలని కోరుతూ గురువారం విజయవాడలోని గురునానక్ నగర్ అన్న క్యాంటీన్ ప్రాంగణం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాథ్(చిన్ని), జానకి లక్ష్మి దంపతులచే రుద్ర మహా మృత్యుంజయ యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బోండా ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, దేవినేని ఉమామహేశ్వర, బుద్దా వెంకన్న, నాగుల్ మీరా, తంగిరాల సౌమ్య, రాజేంద్రప్రసాద్, వెనిగండ్ల రాము, కోనేరు శ్రీధర్, కొమ్మారెడ్డి పట్టాభిరామ్, గొట్టుముక్కుల రఘురామరాజు, చెన్నుపాటి ఉషా రాణి, షేక్ ఆషా, జంపాల సీతారామయ్య, లుక్క సాయిరాం గౌడ, పరుచూరి ప్రసాద్, రెపాకుల శ్రీనివాస్, పుల్లగూర చరణ్ సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో ఎనిమిది రోజులుగా కొనసాగుతున్న రిలే నిరహార దీక్షలు

- సంఘీభావం తెలియజేసిన ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు

**మంగళగిరి (చైతన్యరథం)**: మంగళగిరి నియోజకవర్గంలో టీడీపీ నాయకులు చేపట్టిన రిలే నిరహారదీక్షలు ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. మంగళగిరి పట్టణంలోని వైష్ణవి కళ్యాణ మండపం పక్కన టీడీపీ నాయకులు చేపట్టిన సామూహిక రిలే నిరహారదీక్షలు కొనసాగుతున్నాయి. "బాబుతో -నేను" పేరుతో నియోజవర్గ తెలుగు యువత ఆధ్వర్యంలో గురువారం దీక్షలు చేపట్టారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావులు దీక్షలను ప్రారంభించారు. సాయంత్రం ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ... ప్రపంచ వ్యాప్తంగా విజనరీ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు. సీఐడీ అధికారులు వాస్తవాలు పట్టించుకోకుండా సీఎం జగన్ రెడ్డి చెప్పినట్టుగా కేసులు పెడుతున్నారన్నారు. ఎక్కడైనా ఆధారాలతో అరెస్టు చేస్తారు. కానీ ఏపీలో ఎటువంటి ఆధారాలు లేకుండానే అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన నుంచి చంద్రబాబుపై కక్షతీర్చుకోవడమే లక్ష్యంగా వ్యవరిస్తున్నారని అన్నారు. జగన్ అన్ని రంగాలను నాశనం చేసి రాష్ట్రాన్ని అధోగతి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ అనేక దేశాల్లో ఆందోళనలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఐటీ ఉద్యోగులు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు చేయడం




ఇదే మొదటి సారని అన్నారు. ఆధారాలు లేకుండా అక్రమ అరెస్ట్ ద్వారా ప్రజాస్వామ్యాన్ని కూని చేశారన్నారు. జగన్ ఎత్తులను చిత్తు చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ... స్కిల్ డెవలప్మెంట్ ద్వారా వేలాది మందికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడమే చంద్రబాబు చేసిన నేరమా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలోనే కాకుండా దేశ విదేశాల్లో ఉన్నవారు చంద్రబాబు వల్లే తాము ఈ స్థాయిలో ఉన్నామంటూ సంఘీభావ నిరసనలు చేస్తుండటం ప్రభుత్వానికి కనిపించడం లేదా అని నిలదీశారు. నియోజకవర్గ తెలుగు యువత నాయకులు మాట్లాడుతూ చంద్రబాబునాయుడుకి వస్తున్న ప్రజా దారణ చూసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బెంబేలెత్తి పోతున్నారని అందుకే కుట్రపూరితంగా ఆయనను అరెస్టు చేశారని ధ్వజమెత్తారు. రాష్ట్రం నుండి పరిశ్రమల్ని తరిమేసి యువత జీవితాలను నాశనం చేశారని పేర్కొన్నారు.

# వైసీపీ నాయకుల వెన్నులో వణుకు మొదలైంది

- చంద్రబాబు అరెస్టు తర్వాత.. జగన్ కి ఎందుకు జ్వరం వచ్చింది
- రానున్న రోజుల్లో మీరంతా ఊచలు లెక్కించక తప్పదు
- పేరూరు రిలే దీక్షల్లో మాజీ మంత్రి పరిటాల సునీత హెచ్చరికలు
- అసెంబ్లీలో బాలకృష్ణపై అంబటి చేసిన వ్యాఖ్యల మీద ఆగ్రహం



రాప్తాడు (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టు తరువాత వైసిపి నాయకుల వెన్నులో వణుకు మొదలైందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రామగిరి మండలం పేరూరులో రాప్తాడు నియోజకవర్గ తెలుగు మహిళల ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత కూడా ఈ దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం మహిళల తో కలిసి పేరూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. సీఎం జగన్ కు వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబును అనవసరంగా అరెస్టు చేయించామన్న భయం వైసిపి నాయకుల్లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ముఖ్యంగా సీఎం జగన్ కు ఏకంగా జ్వరం వచ్చిందని కామెంట్ చేశారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా వేలాది మందికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడమే చంద్రబాబు చేసిన నేరమా అంటూ పరిటాల సునీత ప్రశ్నించారు. రాష్ట్రం లోనే కాకుండా దేశ విదేశాల్లో ఉన్నవారు చంద్రబాబు వల్లే తాము ఈ స్థాయిలో ఉన్నామంటూ సంఘీభావ నిరసనలు చేస్తుండటం ప్రభుత్వానికి కనిపించడం లేదా అని నిలదీశారు. నాలుగున్నరేళ్లుగా చంద్రబాబుపై ఏం కేసు పెట్టాలో తెలియక చివరకు స్కిల్ డెవలప్మెంట్ స్కాం అంటూ అరెస్టులు చేశారన్నారు. సీఐడీ అధికారులు వాస్తవాలు పట్టించుకోకుండా సీఎం జగన్ రెడ్డి చెప్పినట్టుగా కేసులు పెడుతున్నారన్నారు. చంద్రబాబు జైలులో ఉన్నంత మాత్రాన మేము ఎక్కడ భయపడేది లేదని సునీత స్పష్టం చేశారు. అసలు ఈ జైలు గోడలు తమను ఆపలేవన్నారు. 74 ఏళ్ల వయసులో ఉన్న చంద్రబాబును జైలులో హింసలకు గురి చేస్తున్నారన్నారు. కనీస సౌకర్యాలు కల్పించకుండా వేధిస్తున్నారని పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో నందమూరి బాలకృష్ణ పై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యల మీద తీవ్రంగా స్పందించారు. అంబటి రాంబాబు తన శాఖ గురించి తప్ప ప్రతి పక్షాలను తిట్టడానికి పరిమితమయ్యారని విమర్శించారు. బాలయ్య గురించి నోరు అదుపులో పెట్టుకోకుంటే తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు. మరోవైపు వైసీపీ నాయకులు చేసిన దందాలు, అక్రమాల గురించి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత విచారణ జరుగుతుందని సీఎం జగన్ సహా ప్రతి ఒక్కరూ జైలుకు వెళ్లక తప్పదని హెచ్చరించారు. రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పేరూరు జలాశయానికి నీరు ఇస్తానని ప్రగల్భాలు పలికారని.. కానీ అయన చేసింది ఏమి లేదని సునీత అన్నారు. తాము గతంలో తీసుకొచ్చిన ప్రాజెక్టులను రద్దు చేసి ఈ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఎమ్మెల్యే సోదరులు చేసిన అక్రమాలపై ఖచ్చితంగా విచారణ జరుగుతుందన్నారు. చంద్రబాబు అరెస్టు తర్వాత ఎవరు భయపడాల్సిన అవసరం లేదని ఆయన కచ్చితంగా బయటకు వస్తారని అప్పటివరకు మన పోరాటం ఆప కూడదని పరిటాల సునీత సూచించారు.

## చంద్రబాబు అవినీతి మచ్చ లేకుండా బయటికి రావడం ఖాయం

- ఎస్సీ నాయకులు



విజయవాడ (చైతన్యరథం): సింగ్ నగర్ లోని టిడిపి సెంట్రల్ నియోజకవర్గ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు, మరియు జగన్మోహన్ రెడ్డి కక్షపూరిత రాజకీయాలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకత్వం మరియు ప్రియతమ నాయకులు బోండా ఉమామహేశ్వరరావు పిలుపుమేరకు సెంట్రల్ నియోజకవర్గంలోని ఎస్సీ కమిటీ అధ్వర్యంలో సామూహిక నిరసన దీక్ష నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్సీ నాయకులు మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుపై పెట్టిన కేసు సరైనది కాదని, అయన తెలుగువారికి ప్రపంచ ఖ్యాతిని తెచ్చి పెట్టారని అందుకే ప్రపంచ వ్యాప్తంగా అయన అరెస్టు పట్ల నిరసన జ్వాలలు ఉవ్వెత్తున ఎగిసిపడుతు న్నాయని చంద్రబాబుపై సాధింపు ధోరణి మంచిది కాదని, అరెస్టు చేసి పది రోజులైనా నేటికీ ఎటువంటి ఆధారాలు చూపించలేక పోయారని, ఏ విధంగానైనా మనీ లాండరింగ్ జరిగిందా అంటే లేదనే సమాధానం వస్తోందని ఎస్సీ నాయకులు అన్నారు. జగన్ అవినీతి పరుడు కాబట్టి చంద్ర బాబును కూడా అవినీతిపరుడిగా చూపించాలనే దుర్బుద్ధి తప్ప మరొకటి కాదని, కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటికి వస్తారని సెంట్రల్ నియోజకవర్గ ఎస్సీ సెల్ కమిటీ వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఫ్యాబ్రికేటెడ్ కేసుతో జగన్ రెడ్డి ఫ్యాక్షన్ రాజకీయం



- తప్పుడు కేసులతో చంద్రబాబు ఆశయాన్ని దెబ్బతీయలేవ్
- నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా

పామర్రు (చైతన్యరథం) : నియోజకవర్గ టీడీపీ మైనారిటీ విభాగం అధ్వర్యంలో పెదపారుపూడి మండలం వెంట్రప్రగడలో ఏర్పాటు చేసిన 'బాబుతో నేను' దీక్షలో పామర్రు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు.

అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయగలవేమో గానీ, రాష్ట్ర భవిష్యత్తును బాగు చేయాలనే చంద్రబాబు ఆశయాన్ని ఏమీ చేయలేవు జగన్ రెడ్డి. తప్పుడు కేసు పెట్టి కక్ష సాధించాలనుకునే జగన్ రెడ్డి అంతకు పదింతలు అనుభవిస్తాడని పామర్రు నియోజక వర్గం టీడీపీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రు నియోజకవర్గం పెద పారుపూడి మండలం వెంట్రప్రగడ గ్రామంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మైనా రిటీ విభాగం అధ్వర్యంలో నిర్వహించిన 'బాబుతో నేను' రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. చంద్రబాబు రాష్ట్రం కోసం, రాష్ట్రంలోని యువత, రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల జీవితాల కోసం ఆలోచిస్తారు. కానీ జగన్ రెడ్డి మాత్రం రాష్ట్రాన్ని నాశనం చేయడం, ప్రతిపక్షాలపై కక్ష సాధించడంపై దృష్టి పెట్టారని మండిపడ్డారు. లక్షల కోట్లు బడ్జెట్ పెట్టిన చంద్రబాబు అవినీతి చేశాడంటే ఎవరైనా నమ్ముతారా అని ప్రశ్నించారు. చంద్రబాబు పాలనలో పారదర్శకత ఏ స్థాయిలో ఉంటుందో.. స్కిల్ డెవలప్మెంట్ కేంద్రా ల ఏర్పాటు ఒప్పందాలే ప్రత్యక్ష నిదర్శనం అన్నారు. కనీసం జీవోలు కూడా అందుబాటు లో లేకుండా చేసిన జగన్ రెడ్డి.. చంద్రబాబు పాలన గురించి మాట్లాడడం హాస్యాస్పదం. సీబీఐ 11, ఈడీ 9 కేసులున్న జగన్ రెడ్డి, తన అవినీతి బురదను అందరికీ అంటించా లనుకుంటున్నాడు. రాజకీయ నాయకులు పాలసీ తయారు చేస్తే, దాన్ని అధికారులు అమలు చేస్తారు. జగన్ రెడ్డి పంచన చేరిన నీలం సాహ్ని, అజేయ కల్లాం రెడ్డి, ప్రేమ్ చంద్రారెడ్డి ఆ రోజు స్కిల్ డెవలప్మెంట్ వ్యవస్థను నడిపారు. వారిని ఎందుకు విచారణ చేయడంలేదో సమాధానం చెప్పాలి. రోడ్డెక్కి చంద్రబాబుకు మద్దతిస్తున్న గొంతుకలే చంద్రబాబు నీతి నిజాయితీకి నిదర్శనం. యువతకు మెరుగైన ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలన్న అతని ఆశయాన్ని చంపేయాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడు. ఎన్ని కుట్రలు చేసినా.. చంద్రబాబు ఆశయాన్ని, అభివృద్ధిపై ఆయన విజన్‌ను దెబ్బతీయడం జగన్ రెడ్డికి సాధ్యం కాదు అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల్లో యువత శిక్షణ పొందడం నిజం, ఉద్యోగాలు పొందడమూ నిజం. కానీ శిక్షణ పొందలేదని, అసలు ఒప్పం దమే జరగలేదని జగన్ రెడ్డి ముఠా చెబుతుండడం ఆశ్చర్యం కలిగిస్తోంది. మన రాష్ట్రంలో ఉన్న స్కిల్డ్ యువత ప్రపంచంలో ఎక్కడున్నా మంచి అవకాశాలు అందిపుచ్చు కోవాలని, అగ్రస్థానంలో నిలవాలని చంద్రబాబు తపించారు. కానీ సైకోజగన్ రెడ్డికి ఉద్యోగాలివ్వడం చేతకాదు. ఉపాధి కల్పించడమూ చేతకాదు. తెలిసిందల్లా కక్ష సాధింపు చర్యలు మాత్రమే. అందుకే ఎలాంటి అవినీతి లేని చోట కూడా ఏదో జరిగిపో యిందంటూ.. ఇబ్బందులకు గురి చేసి పైశాచిక ఆనందం పొందుతున్నాడని మండిప డ్డారు. సైకోజగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా చంద్రబాబు కాలి గోటిని కూడా తాక లేరని అన్నారు.

## అభివృద్ధికి మారుపేరు చంద్రబాబు నాయుడు

- జగన్ కు అభివృద్ధి అంటే నిర్వచనం తెలియదు
- చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా రిలే దీక్షలో గద్దె అనురాధ



విజయవాడ (చైతన్యరథం): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన ఆంధ్రప్రదేశ్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనించేలా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేశారని కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ అన్నారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టుకు నిరసన గా గురువారం విజయవాడ ఆటోనగర్ లోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం ఆవరణలో తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష జరిగింది.

కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ, హాజరై మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు అంటేనే అభివృద్ధి అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు చెప్పాలని కూడా చంద్రబాబునాయుడు అనుకోలేదన్నారు. నాలుగున్నర సంవత్సరాల క్రితం అధికారంలోకి వచ్చిన వైఎస్. జగన్మోహన్‌రెడ్డికి అభివృద్ధి అంటే నిర్వచనం కూడా తెలియదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హైదరాబాదును అభివృద్ధి చేసి చంద్రబాబు నాయుడు చూపించారని అన్నారు. జగన్మోహ న్‌రెడ్డి బాబాయ్ వివేకానందరెడ్డి హత్య కేసులో సాక్ష్యాలు ఉన్న వారికి బెయిల్ ఇస్తారు కాని ఒక్క సాక్ష్యం లేని, ఎఫ్ఎస్ఐఆర్ పేరులేని చంద్రబాబు నాయుడికి మాత్రం బెయిల్ ఇవ్వడం లేదన్నారు. చంద్రబాబు నాయుడు హాయాంలో స్థాపించిన స్కిల్ సెంటర్లో శిక్షణ పొందిన కుటుంబాల వారు స్వచ్ఛందంగా బయట కు వచ్చి వారి నిరసనను తెలియ జేస్తున్నారన్నారు. ఒక్క మన రాష్ట్రంలోనే కాదని ఇతర రాష్ట్రాలు, దేశాల్లో కూడా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టు ఖండిస్తున్నారని చెప్పారు. చంద్రబాబు నాయుడు జైలు నుంచి బయటకు వచ్చి మళ్ళీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందని అన్నారు.

తెలుగుయువత తూర్పు నియోజకవర్గ అధ్యక్షులు కర్రి రాజేష్ మాట్లాడుతూ వైఎస్. జగన్మోహన్రెడ్డికి నిద్రలో కలలో కూడా చంద్రబాబునాయుడే వస్తున్నాడని అన్నారు. 73 సంవత్సరాల వయస్సులో కూడా 17 సంవత్సరాల కుర్రాడి మాదిరిగా రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న వ్యక్తి వారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. కేంద్రం మెడలు వచ్చి రాష్ట్రానికి ప్రత్యేక హూదా తెస్తానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి ఆ విషయాన్ని మర్చిపోయారని అన్నారు. చంద్రబాబునాయుడికి రాష్ట్రంలోని 70 లక్షల మంది సైన్యం ఆయనకు అండగా ఉంటామన్నారు. 2024లో ఎన్నికల్లో కూడా తూర్పు నియోజకవర్గంలో గద్దె రామమోహను ఎమ్మెల్యేగా గెలిపించుకోవడంతో పాటుగా రాష్ట్రంలో కూడా చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేసుకుందామని అన్నారు.

టీఎన్ఎస్ఎఫ్ తూర్పు నియోజకవర్గ అధ్యక్షుడు బావిరాజు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఎఫ్ ఐఆర్ పేరు లేకుండానే. నారా చంద్రబాబు నాయుడిని అరెస్ట్ చేయడం సరికాదన్నారు. ఏ విధమైన సాక్ష్యాలు లేకుండా చంద్రబాబునాయుడిని రిమాండ్కి ఎలా పంపుతారన్నారు. స్కిల్ డవలప్మెంట్ సెంటర్లల్లో తాము శిక్షణ పొందామని వేల మంది బయటకు వచ్చి చెబుతున్నారని, వైఎస్. జగన్మోహన్రెడ్డి మాత్రం స్కిల్ సెంటర్లల్లో అవినీతి జరిగిందని కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నాడని అన్నారు. చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులు అన్ని దురద్దేశంతోనే పెట్టార న్నారు. త్వరలోనే ఆయన కడిగిన ముత్యంలాగా బయటకు వస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గంద్రరాజు, సంకరపోతు సంతోష్, తాడికొండ బుష్, జంగం విజయ్, పోదూరు పవన్, షేక్ హనీష్, పటమట సంజయ్, అమలకంటి పవన్, బలగం యువరాజ్, జాగరపు కార్తీక్, గోవిందాసు రామకృష్ణ, జక్కంపూడి జగదీష్, గుర్రాన శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



75వార్డ్ లో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమాలు లో ముఖ్య అతిథిగా పాల్గొన్న విశాఖ టిడిపి పార్లమెంటరీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు

# అదరం.. బెదరం.. బాబు వెంటే మేము



రిలే నిరాహార దీక్ష చేపట్టిన శ్రేణులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేస్తున్న ఎం.ఎం కొండయ్య



నెల్లూరులోని 47వ డివిజన్ లో కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు



గుంటూరుల పశ్చిమ నియోజకవర్గంలో టీఎన్‌టీయూసీ నేతల రిలే నిరాహార దీక్ష



శ్రీకాకుళంలో గుండ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణుల నిరసన



గుంటూరులో ఎస్సీసెల్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన తెనాలి శ్రావణ్ కుమార్



అనపర్తిలో జోరు వానలో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు



అవనిగడ్డలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష



శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరులో రిలే నిరాహార దీక్ష



భీమడోలులో శ్రేణుల రిలే నిరాహార దీక్ష



మచిలీపట్నంలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష



తెనాలిలో ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన అనంతరం ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు



తాడిపత్రిలో రోడ్డుపై నిరసన తెలుపుతున్న శ్రేణులు




నెల్లూరులో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన




రిలే నిరాహార దీక్ష చేపట్టిన కేంద్ర మాజీమంత్రి పనబాక లక్ష్మీ



కొవ్వూరులో తొమ్మిదో రోజు రిలే నిరాహార దీక్ష

# అదరం.. బెదరం.. బాబు వెంటే మేము

చైతన్యరథం


కోవూరులో పోలంరెడ్డి దినేష్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష


కొడుమూరులో ఆకేపోగు ప్రభాకర్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన టీడీపీ శ్రేణులు


వైసీపీ ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్త దుగ్గిరాల సుబ్బారావు



రాజంపేటలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు, నాయకులు


నిడదవోలు బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో అఖిలపక్ష నేతల రిలే నిరాహార దీక్ష


పెనుకొండలో టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకుంటున్న నేతలు



శ్రీకాళహస్తిలో శ్రేణుల ఆందోళన


చంద్రగిరిలో తెలుగు మహిళల నిరసన ర్యాలీ


గుడూరులో పాశం సునీల్ ఆధ్వర్యంలో నిరసన


కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష


రాయచోటిలో రమేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష


బనగానపల్లె పట్టణంలో బంజార, సుగాలిల ఆధ్వర్యంలో జీసీ ఇందిరారెడ్డి రిలే నిరాహార దీక్ష


దోన్‌లో ధర్మవరం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో రిలే దీక్ష


జగ్గయ్యపేటలో ఆందోళన చేపట్టిన కార్యకర్తలు


నందికొట్కూరు పట్టణంలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష

# అదరం.. బెదరం.. బాబు వెంటే మేము

చైతన్యరథం


నందిగామలో శ్రేణుల రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతున్న తంగిరాల సౌమ్య


పెడనలో రిలే నిరాహార దీక్షలో కూర్చున్న మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు


పొన్నూరులో మైనార్టీ నేతల రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతున్న ధూళిపాళ్ళ నరేంద్ర


రాజమహేంద్రవరంలో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు


మదనపల్లిలో మైనార్టీ సోదరుల ప్రత్యేక ప్రార్థనలు


వగిరిలో ఎస్సీ, ఎస్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష


కొత్తపేట రావులపాలెంలో రిలే నిరాహార దీక్ష


గంగాధర నెల్లూరులో శ్రేణుల రిలే నిరాహార దీక్ష


చంద్రబాబు విడుదల కావాలంటూ పూతలపట్టులో నిరసన


కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసనలు


చిత్తూరులో దేవతా వేషధారణలో నిరసన తెలుపుతున్న చిత్రం


తిరువూరులో ఆందోళన చేపట్టిన టీడీపీ కార్యకర్తలు


కందుకూరులో శ్రేణులకు సంఘీభావం తెలుపుతున్న ఇంటూరి


కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష


పాడేరులో రిలే దీక్ష చేపట్టిన గిడ్డి ఈశ్వరి

# అదరం.. బెదరం.. బాబు వెంటే మేము





అమలాపురంలో అయితా బత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష




పలమనేరులో టీడీపీ శ్రేణుల నిరసన ర్యాలీ



జగ్గంపేటలో జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు, నాయకులు




కదిరిలో తొమ్మిదో రోజు రిలే నిరాహార దీక్ష



ప్రొద్దుటూరులో శ్రేణుల ఆందోళన



కుప్పంలో తొమ్మిదో రోజు శ్రేణుల రిలే నిరాహార దీక్ష



బాబు అరెస్టును నిరసిస్తున్న గౌరుచరితా రెడ్డి




కశింకోటలో మాజీ సైనికుల పోస్టు కార్డుల ఉద్యమం



యలమంచిలిలో రిలే నిరాహార దీక్ష




నంద్యాలలో భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో నిరసన




విశాఖలోని దేవాలయంలో పూజలు చేస్తున్న శ్రేణులు




మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు



బాబుకు మద్దతుగా సంతకాలు చేస్తున్న మాజీ మంత్రి నారాయణ



ఎమ్మిగనూరులో బాబుకు మద్దతుగా సంతకాల సేకరణ



యర్రగొండపాలెంలో గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో

# అదరం.. బెదరం.. బాబు వెంటే మేము





గిద్దలూరులో రిలే నిరాహార దీక్ష చేపట్టిన శ్రేణులు, నాయకులు



పాలకుర్తిలో మైనార్టీ నాయకుల రిలే నిరాహార దీక్ష



అనపర్తి బిక్కవోలులో నిరసన తెలుపుతున్న టీడీపీ శ్రేణులకు సంఘీభావం తెలుపుతున్న పీతల సుజాత



నూజివీడులో ఆందోళన చేపడుతున్న శ్రేణులు



వేమూరు భట్టిప్రోలులో రిలే నిరాహార దీక్ష




కర్నాటకలో ఆందోళన వ్యక్తం చేస్తున్న కోట్ల సుజాతమ్మ



సత్తెనపల్లిలో శ్రేణులకు సంఘీభావం తెలుపుతున్న కన్నా



మాడుగులలో ఒంటికాలుపై నిలుచొని ఆందోళన




మైలవరంలో బాబుతో నేను అంటున్న దేవినేని ఉమా



మార్కాపురంలో నిరసన దీక్షలో శ్రేణులు



కనిగిరిలో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణుల నిరసన



దర్శిలో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులు



మదనపల్లెలో పోస్టుకార్డుల ఉద్యమం చేపడుతున్న శ్రేణులు



కళ్యాణదుర్గంలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన శ్రేణులు



ఏలూరు నియోజకవర్గం చింతలపూడిలో శ్రేణుల నిరసన

# భారతీయ వైద్య విద్యార్థులకు శుభవార్త

- ఇకపై విదేశాల్లోనూ ప్రాక్టీస్ చేయొచ్చు
- పీజీ కోర్సుల్లో చేరేందుకూ అవకాశం



న్యూఢిల్లీ: భారతీయ వైద్య విద్యార్థులు ఇకపై విదేశాల్లో కూడా ప్రాక్టీస్ చేయొచ్చని కేంద్ర వైద్య, ఆరోగ్యశాఖ తెలిపింది. ఈ మేరకు వరల్డ్ ఫెడరేషన్ ఫర్ మెడికల్ ఎడ్యుకేషన్ (డబ్ల్యుఎఫ్ఎంఈ) నుంచి జాతీయ వైద్యమండలి (ఎన్ఎంసీ)కి వచ్చే 10 ఏళ్ల కాలానికి గుర్తింపు లభించినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో భారత్‌లో వైద్య విద్య అభ్యసించిన వారు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియాతో పాటు న్యూజిలాండ్లలో పీజీ కోర్సుల్లో చేరడంతో పాటు ప్రాక్టీస్ చేయొచ్చని వెల్లడించింది. 2024 నుంచి భారతీయ వైద్య విద్యార్థులు విదేశాల్లో విద్య, ప్రాక్టీస్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో ఉన్న, రాబోయే పదేళ్లలో ఏర్పాటయ్యే వైద్య కళాశాలలు డబ్ల్యూఎఫ్ఎంఈ గుర్తింపు పొందుతాయని కేంద్ర వైద్య, ఆరోగ్యశాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుతం దేశంలో 706 వైద్య కళాశాలలు ఉన్న విషయం తెలిసిందే. ఈ వెసులుబాటుతో భారతీయ వైద్య కళాశాలలకు, నిపుణులకు అంతర్జాతీయంగా గుర్తింపు లభిస్తుంది. విదేశాల్లోని వైద్య విద్యాసంస్థలకు భారత్ లోని కళాశాల మధ్య సంబంధాలు మెరుగుపడతాయి. వైద్య విద్యలో సరికొత్త ఆవిష్కరణలకు ఇది తోడ్పాటునందిస్తుంది.

భారత్లో అందించే వైద్య విద్య అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉందనేందుకు డబ్ల్యూఎఫ్ఎమ్ ఈ గుర్తింపు నిదర్శనం. దీని వల్ల భారతీయ వైద్య విద్యార్థులు ప్రపంచంలో ఎక్కడైనా తమ కెరీర్ను కొనసాగించవచ్చు. అంతేకాకుండా, విదేశీ విద్యార్థులను భారత వైద్య కళాశాలలు ఆకర్షిస్తాయి" అని ఎన్ఎమ్సీ ప్రతినిధి డాక్టర్ యోగేందర్ మాలిక్ తెలిపారు. అంతర్జాతీయంగా అత్యున్నతస్థాయి ప్రమాణాలతో వైద్య విద్యను అందించేందుకు డబ్ల్యూఎఫ్ఎమ్ఎస్ఈ కృషి చేస్తోంది. డబ్ల్యూఎఫ్ఎమ్ఈ గుర్తింపు ప్రక్రియ కోసం ప్రతి వైద్య కళాశాల నుంచి 60 వేల డాలర్లు రుసుము వసూలు చేస్తోంది. దీంతో దేశంలోని 706 వైద్య కళాశాలలు డబ్ల్యూఎఫ్ఎమ్ఎస్ఈ గుర్తింపు కోసం మొత్తంగా సుమారు 4,23,60,000 డాలర్లు ఖర్చు కానుంది.

## మణిపూర్‌లో మళ్లీ పోలీసులు, నిరసనకారుల మధ్య ఘర్షణ, పలువురికి గాయాలు



మణిపూర్‌లో మళ్లీ హింస రాజుకున్నది. గురువారం పోలీసులు, నిరసనకారుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో పోలీసులు లాఠీఛార్జ్ చేయడంతోపాటు టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించారు. ఈ సంఘటనలో పలువురు గాయపడ్డారు. సెప్టెంబరు 16న ఆర్మీ డ్రెస్ ధరించడంతోపాటు అత్యాధునిక ఆయుధాలు కలిగిన ఐదుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే వారిని విడుదల చేయాలన్న డిమాండ్‌తో లోయ ప్రాంతాల్లో నిరసనలు వెల్లువెత్తాయి.

సోమవారం అనధికారికంగా సమ్మెను పాటించారు. మంగళవారం నుంచి 48 గంటలపాటు లాక్‌డౌన్‌ను అమలు చేశారు. కాగా, గురువారం మధ్యాహ్నం మహిళలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఐదు జిల్లాల పరిధిలోని పోలీస్ స్టేషన్ల వద్ద భారీగా నిరసనకు దిగారు. అరెస్ట్ చేసిన ఐదుగురు వ్యక్తులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో పోలీసులు, నిరసనకారుల మధ్య ఘర్షణ జరిగింది. ఆందోళనకారులు రాళ్లు రువ్వడంతో పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. టియర్ గ్యాస్ షెల్స్‌ను పేల్చారు. ఈ నేపథ్యంలో పలువురు నిరసకారులు గాయపడ్డారు. వారిని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. పరిస్థితులు మరోసారి ఉద్రిక్తంగా మారడంతో కర్ఫ్యూ వంటి ఆంక్షలు విధించారు.

మరోవైపు మణిపూర్‌లో మే నుంచి జరుగుతున్న అల్లర్లు, హింసాత్మక సంఘటనల్లో 150 మందికిపైగా మరణించారు. వందల సంఖ్యలో గాయపడ్డారు. ఇళ్లు కాలిపోవడంతో నిరాశ్రయులైన వేలాది మంది ప్రభుత్వ శిబిరాల్లో తలదాచుకుంటున్నారు.

# 'కావేరీ జలాల వివాదంలో జోక్యం చేసుకోబోం'

**- అసంబద్ధ వాదన అంటూ తేల్చి చెప్పేసిన సుప్రీంకోర్టు..**



ఢిల్లీ : కావేరీ నదీ జలాల వివాదంలో జోక్యం చేసుకునేందుకు సుప్రీం కోర్టు తిరస్కరించింది. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య నదీ జలాల పంపిణీని కావేరీ వాటర్ రెగ్యులేషన్ కమిటీ (సీడబ్ల్యూఆర్సీ), కావేరీ వాటర్ మేనేజ్‌మెంట్ (సీడబ్ల్యూఎంఏ) ఇకపై కూడా చేపట్టాలని జస్టిస్ బి.ఆర్.గవై నేతృత్వంలోని జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ పి.కె.మిశ్రాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం పేర్కొంది. సీడబ్ల్యూఆర్సీ, సీడబ్ల్యూఎంఏ ప్రతి 15 రోజులకు క్రమం తప్పకుండా నీటి అవసరాలను తీరుస్తూ, పర్యవేక్షిస్తున్నాయని ధర్మాసనం తెలిపింది. తమిళనాడుకు కర్ణాటక ప్రతి రోజూ 5 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలన్న వాదన అసంబద్ధం, అనవసరమైనది కాదని ధర్మాసనం ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఈ రెండు కమిటీలు అన్ని అంశాలను, ముఖ్యంగా కరువు పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్నాయని బి.ఆర్.గవై నేతృత్వంలోని ధర్మాసనం సంతృప్తి వ్యక్తం చేసింది. కర్ణాటక నుంచి తమ రాష్ట్రానికి 7,200 క్యూసెక్కుల నీరు అవసరమని సీడబ్ల్యూఆర్సీ మొదట నిర్ణయించిందని, కానీ అకస్మాత్తుగా నీటి మొత్తాన్ని రోజుకు 5 వేల క్యూసెక్కులకు తగ్గించిందని తమిళనాడు తరపు న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, జి. ఉమాపతి తమ వాదనలు వినిపించారు. బిలిగుండులు ప్రాజెక్టు వద్ద 5 వేల క్యూసెక్కుల నీటి విడుదలకు సీడబ్ల్యూఆర్సీ ఆదేశాలను సిడబ్ల్యుఎంఎ ధృవీకరించిందని అన్నారు. సిడబ్ల్యూఆర్సి నిర్ణయాన్ని సీడబ్ల్యూఎంఏ యాంత్రికంగా ఆమోదించిందని, కానీ రాష్ట్రంలో పంటల సాగుకు అవసరమైన నీటిని విడుదల చేయాల్సి ఉందని నతమిళనాడు తరపు న్యాయవాది రోహత్గీ పేర్కొన్నారు.

# కూలీ అవతారమెత్తిన రాహుల్ గాంధీ



ఢిల్లీ : 'భారత్ జోడో యాత్ర' తర్వాత కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగుతున్నారు. వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకుంటున్నారు. ఇందులో భాగంగానే రాహుల్ తాజాగా కూలీ అవతారమెత్తారు. ఎర్రచొక్క ధరించి న్యూఢిల్లీలోని ఆనంద్ విహార్ రైల్వే స్టేషన్ లో కొద్దిసేపు కూలీగా పనిచేశారు. ఈ సందర్భంగా కూలీలతో ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో అన్ని వర్గాల ప్రజలతో మాట్లాడిన విషయం తెలిసిందే. అదే పంథాను ఆయన ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. ఇటీవలే ట్రక్కు డ్రైవర్ల సమస్యలు తెలుసుకునేందుకు హర్యానాలో లారీ ఎక్కిన ఆయన వంద కిలోమీటర్ల వరకు అందులో ప్రయాణించారు. మధ్యలో ధాబాలో టీ తాగుతూ డ్రైవర్లతో మాట్లాడారు. అదేవిధంగా ఢిల్లీలోని బైక్ మెకానిక్ వర్క్‌షాపుకు వెళ్లి.. పానా పట్టి బైక్‌ను ఎలా రిపేర్ చేయాలో మెకానిక్‌లను అడిగి తెలుసు కున్నారు. ఆ తర్వాత హర్యానాలోని సోనీపట్ సమీపంలో ఉన్న మదీనా గ్రామ శివారుల్లోని పొలాల్లో పనిచేసుకుంటున్న రైతులను కలిశారు.

ప్యాంటును మోకాళ్లవరకు మడిచి పొలంలోకి దిగారు. అక్కడ వరినాటుతున్న రైతులతో ఆప్యాయంగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారితో కలిసి వరి నాట్లు వేశారు. ట్రాక్టర్ ఎక్కి దుక్కిదున్నారు. ఆ తర్వాత ఢిల్లీ లోని ఆజాద్ పూర్ మండీ ని ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ కూరగాయలు, పండ్ల విక్రయదారులు, వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

# భారత్‌పై ట్రూడోకి ఎంత అసూయ ఉందో బయటపడ్డ కోణం

- ట్రూడో గురించి బయటపడ్డ మరో చీకటి కోణం..
- జీ20 సమ్మిట్‌లో ఏం చేశాడో తెలుసా?



ఢిల్లీ : భారతదేశంపై కెనడాకు ఎంత కోపం, అసూయ ఉందో మెల్లమెల్లగా బయటపడుతోంది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత ఏజెంట్ల ప్రమేయం ఉందడానికి తమ ప్రభుత్వం వద్ద విశ్వసనీయ సమాచారం ఉందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపణలు చేయడానికి ముందే.. భారత్‌ని నిందించేందుకు గట్టిగానే ప్లాన్స్ వేసుకున్నట్టు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే ఒక మాస్టర్ ప్లాన్ బట్టబయలైంది. నిజ్జర్ హత్యను బహిరంగంగా ఖండించాలని.. అమెరికాతో పాటు ఫైవ్ ఐస్ ఇంటెలిజెన్స్ అలయన్స్‌లోని మిత్రదేశాల ను కోరింది. అయితే.. కెనడా వినతిని ఈ దేశాలు తిరస్కరించడంతో, ఆ ప్లాన్ బెడిసికొట్టింది. ఇప్పుడు లేటెస్ట్‌గా కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోలోని మరో చీకటి కోణం బయటపడింది.

ఇటీవల ఢిల్లీ వేదికగా జీ20 శిఖరాగ్ర సమావేశాలను భారత ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సదస్సుకు సభ్యదేశాలతో పాటు ఆహ్వానిత దేశాల అధినేతలు, అధికారులు కలుపుకొని మొత్తం 30కి పైగా అగ్రనేతలు హాజరయ్యారు. వీరికి ఎలాంటి లోటు లేకుండా.. మన ప్రభుత్వం ఎన్నో జాగ్రత్తలు తీసుకుంది. విలాసవంతమైన ఏర్పాట్లు చేసింది. ముఖ్యంగా.. దేశాధినేతల సౌకర్యం కోసం లగ్జరీ హోటళ్లలో ప్రెసిడెన్షియల్ సూట్లను సిద్ధం చేసింది. భద్రతా ప్రోటోకాల్‌ల ప్రకారం, అలాగే గ్లోబల్ లీడర్ కోరుకునే విధంగా.. భారత భద్రతా ఏజెన్సీలచే ఇవి ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి. అందరూ తమకు కేటాయించిన సూట్లను వినియోగించుకున్నారు కానీ.. కెనడా ప్రధాని ట్రూడో మాత్రం ప్రెసిడెన్షియల్ సూట్‌లో ఉండేందుకు అంగీకరించలేదు. అదే హోటల్‌లో సాధారణ గదిలో బస చేశారు. అతని ప్రతినిధి బృందం సైతం.. వివిఐపీ హోటళ్లను కాదని, సాధారణ రూంలలోనే గడిపాయి. తమ ఖర్చు తగ్గించుకోవడం కోసం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నామని ట్రూడో ఏజెన్సీలు తెలిపాయి కానీ, ట్రూడో ఎందుకు సాధారణ గదిలో ఉన్నారన్న దానిపై మాత్రం వివరణ లేదు. చూస్తుంటే.. ఇక్కడ భారత్‌ని నిందించే కోణమే కనిపిస్తోంది.

ఇదిలావుండగా.. ఈ ఏడాది జూన్ 18వ తేదీన భారత ప్రభుత్వం ఉగ్రవాదిగా ప్రకటించిన హర్దీప్ సింగ్ నిజ్జర్ కెనడాలోని సర్రేలో హత్యకావింపబడ్డాడు. అప్పటినుంచి ఖలిస్థానీ వేర్పాటువాదులు తమ దాడుల్ని తీవ్రం చేశారు. అటు.. ఈ హత్యలో భారత ఏజెంట్ల ప్రమేయం ఉండొచ్చని ట్రూడో ఆరోపణలు చేశారు. అలాగే.. ఈ అంశంలో భారత దౌత్యాధికారిని బహిష్కరించారు. దీంతో.. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇటు, కెనడా చేసిన పనికి భారత్ కూడా గట్టి సమాధానమే ఇచ్చింది. ట్రూడో ఆరోపణలు అసంబద్ధమైనవని ఖండిస్తూ.. ఇక్కడున్న కెనడా దౌత్యాధికారిని దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది.

## కెనడాలో ఉగ్రవాది హతం



పంజాబీ గ్యాంగ్‌స్టర్ సుఖ్‌దూల్ సింగ్ అకా సుఖ దునేకే కాల్చి చంపిన ప్రత్యర్థులు పంజాబీ గ్యాంగ్‌స్టర్ సుఖ్‌దూల్ సింగ్ అకా సుఖ దునేకే గ్యాంగ్ వార్‌లో హతమైనట్లు సమాచారం. సుఖ్‌దూర్ మరియు అతని సహచరులు ప్రత్యర్థి ముఠాతో ఘర్షణ పడ్డారని మీడియా నివేదికలు పేర్కొన్నాయి. బుధవారం రాత్రి మృతి చెందాడు. అందిన సమాచారం ప్రకారం, ఈ సంఘటన కెనడాలోని విన్నిపెగ్ సిటీలో జరిగింది. అతను వివిధ నేరాలకు సంబంధించి భారత పోలీసులకు కూడా వెతుకుతున్నారు. 2017లో నకిలీ పత్రాలను ఉపయోగించి ఈ గ్యాంగ్‌స్టర్ ఇండియా నుంచి కెనడాకు పారిపోయాడు. అతనిపై ఇప్పటివరకు కనీసం 7తీవ్రమైన నేరాలు నమోద య్యాయి. సుఖ్‌దూర్ సింగ్ అలియాస్ సుఖ దునేకే హత్య ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య తరహాలోనే ఉందని చెబుతున్నారు. ప్రత్యర్థి బృందం అతనిపై 15బుల్లెట్లను కాల్చింది. ఇందులో అతను అక్కడికక్కడే మృతి చెందాడు.

## కరివేపాకు చేసిన పని..
## ఏకంగా 200 డాలర్ల ఫైన్...

కరివేపాకు.. ప్రతి కూరలో మనం వాడే నిత్యావసరం, అది లేనిదే కూర కూరలా ఉండదనుకోండి. ఇప్పుడు అదే కరివేపాకు ఓ మహిళకు కొత్త తలనొప్పులు తెచ్చి పెట్టింది. వివరాల్లోకి వెళితే.. భారత్‌కు చెందిన మహిళ ఇటీవలే న్యూజిలాండ్ కు పయనమైంది. ఫ్లైట్ ఎక్కి అక్కడ ఎయిర్ పోర్ట్ లో దిగగానే కస్టమ్స్ అధికారులు సదరు మహిళకు షాకిచ్చారు. ఎందుకంటే ఆమె తన వెంట కరివేపాకు తీసుకెళ్లడమే అందుకు కారణం. ఈ క్రమంలో ఆ మహిళ అధికారులకు కరివేపాకు గురించి ఎంత చెప్పినా వినలేదు. చివరకు వారు 200 డాలర్ల ఫైన్ వేయడంతో.. అది చెల్లించి మహిళ అక్కడి నుంచి నిరాశగా వెళ్లిపోయింది.

## సింగపూర్‌లో పీత ఫ్రై
## రూ.56,000



సింగపూర్ రెస్టారెంట్‌లో పీతల వంటకం తినేందుకు జపాన్ పర్యాటకుడు 680 డాలర్లు (దాదాపు రూ. 56,503) చెల్లించాల్సి వచ్చింది. అయితే రెస్టారెంట్ అధికారులు ఆర్డర్ చేసే ముందు డిష్ ఖరీదును తనకు చెప్పలేదని ఆరోపిస్తూ జంకో షిన్యా అనే యువతి పోలీసులకు ఫోన్ చేసింది.

ఈ ఘటన అగస్టు 19న సింగపూర్‌లోని సీఫుడ్ ప్యారడైజ్ రెస్టారెంట్‌లో చోటుచేసుకుంది. రెస్టారెంట్‌కి చేరుకోగానే జంకో పీత వంటకాలు తినేందుకు ఆసక్తి చూపింది. అప్పుడు వెయిటర్ ఒక డిష్ సూచించాడు. 100 గ్రాములు 20 డాలర్లు ఖర్చవుతుందని వెయిటర్ చెప్పాడు. అయితే వండిన పీతలు ఎన్ని గ్రాములు ఉన్నాయో వెయిటర్ చెప్పలేదని మహిళ ఆరోపించింది. తిన్న తర్వాత బిల్లు చెల్లించేందుకు ప్రయత్నించగా అమలి కష్టాల్లో కూరుకుపోయిందని యువతి గ్రహించింది. సుమారు 3500 గ్రాముల పీత వడ్డించారు. దీని ధర $680. పర్యాటక బృందంలో యువతితో సహా నలుగురు ఉన్నారు. పోలీసులు రావడంతో రెస్టారెంట్ యజమానులు తాము ఎక్కువ వసూలు చేయలేదని నిర్ధారించారు. అదే డిష్‌ను ఆర్డర్ చేసిన మరో కస్టమర్ చెల్లించిన నగదు బిల్లును కూడా రెస్టారెంట్ అధికారులు చూపించారు. చివరకు రూ.6479 తక్కువ చెల్లించేందుకు రెస్టారెంట్ అధికారులు సిద్ధమయ్యారు. ఈ విషయాన్ని ఆ మహిళ సింగపూర్ టూరిజం బోర్డు దృష్టికి తీసుకెళ్లింది. అధికారులు ఫిర్యాదును సింగపూర్ వినియోగదారుల సంఘానికి పంపారు.

# కెనడాకు మరో షాకిచ్చిన భారత్..

### - వీసా సర్వీసులను నిలిపివేసిన కేంద్రం -



ఇండియా-కెనడా ఉద్రిక్తతలు తలెత్తిన నేపథ్యంలో కెనడాకు వీసా సేవలను భారత్ నిలిపివేసింది. జీ20 శిఖరాగ్ర సమావేశంలో న్యూఢిల్లీ ఒట్టావాను తిరస్కరిం చడం, జూన్లో ఖలిస్థాన్ అనుకూల ఉగ్ర ంవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ హస్తం ఉందని కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలతో రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత దెబ్బతిన్నాయి. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తత లు పెరగడంతో కెనడా పౌరులకు వీసా సేవలను భారత్ నిలిపివేసింది. ఇంతలో, ఒట్టావా సోషల్ మీడియాలో వచ్చిన బెదిరింపులకు ప్రతిస్పందనగా దౌత్యవేత్తలను రక్షించే లక్ష్యంతో భారతదేశంలో ని తన సిబ్బంది ఉనికికి తాత్కాలిక సర్దుబాట్లను ప్రకటించింది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతల మధ్య కెనడియన్ పౌరులకు వీసా సేవలను న్యూఢిల్లీ నిరవ ధికంగా నిలిపివేసింది. కెనడాలో వీసా దరఖాస్తు కేంద్రాలను నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్, ఈ విషయంలో తన కెనడియన్ వెబ్సైట్లో సందేశాన్ని పోస్ట్ చేసినప్పటికీ వీసా సేవలను నిలిపివేసినట్లు అధికారిక ప్రకటన వెలువడలేదు. కార్యాచరణ కారణాల వల్ల, 21సెప్టెంబర్ 2023 నుంచి అమలులోకి వస్తుంది. తదుపరి నోటీసు వచ్చే వరకు భారతీయ వీసా సేవలు నిలిపివేయబడ తాయి" అని నోటీసులో తెలిపింది. భారత ప్రభుత్వంతో సంబంధం ఉన్న ఏజెంట్లే ఖలీస్తానీ నాయకుడు హర్‌దీప్ సింగ్ నిజ్జర్‌ను హత్య చేసినట్లు తమ భద్రతా సంస్థల వద్ద ఆధారాలు ఉన్నాయని కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడో ఆరోపించిన దరమిలా ఉభయ దేశాల మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ ప్రకటన వెలువడిన తర్వాత కెనడాలోని భారతీయ దౌత్యవేత్త ఒకరిని తమ దేశం బహిష్కరిస్తున్నట్లు కెనడా విదేశాంగ మంత్రి మెలీన్ జోలి గత సోమవారం ప్రకటించారు. దీనికి ప్రతిస్పందనగా భారత విదేశాంగ శాఖ కూడా భారత్‌లో పనిచేస్తున్న ఒక సీనియర్ కెనడా దౌత్యవేత్తను బహిష్కరించింది. ఆయన ఐదు రోజుల్లోపల దేశం విడిచి వెళ్లాలని భారత్ ఆదేశించింది. అంతేగాక నిజ్జర్ హత్యతో తమకు ఎటువంటి సంబం ధం లేదని భారత్ స్పష్టం చేసింది. ఇలా ఉండగా.. కెనడాలోని భారతీయ కాన్సులేట్‌లను మూసివేయాలని డిమాండు చేస్తూ ఖలిస్తానీ అనుకూల సంస్థ వచ్చే వారం నుంచి శాంతియుత నిరసలు చేపట్టనున్నట్లు తెలిపింది.

# ఉక్రెయిన్‌కు షాకిచ్చిన పోలాండ్



ఉక్రెయిన్‌కు పొరుగు దేశం పోలాండ్ దిమ్మతిరిగే షాకిచ్చింది. ధాన్యం వివాదం ముదిరితే.. తాము భవిష్యత్తులో ఉక్రెయినకు ఎటువంటి ఆయుధాలను సరఫరా చేయలేమని తేల్చిచెప్పింది. ఈ విషయాన్ని పోలాండ్ ప్రధాని మతౌజ్ మోరవియెకి సోషల్ మీడియాలో ప్రకటించారు. ఉక్రెయిన్ ఓ పక్క రష్యాపై ఎదురుదాడులను మెల్లగా పెంచుతున్న సమయంలో పోలాండ్ ప్రకటన దానికి భారీ షాక్గా మారింది. రష్యా యుద్ధం ప్రకటించిన నాటి నుంచి చాలా దేశాలు భయపడుతున్న సమయంలో కూడా ఉక్రెయిన్కు బలమైన మద్దతుదారుగా పోలాండ్ నిలిచింది. ఉక్రెయిన్కు ఆయుధాలు సరఫరా చేయడానికి మిగిలున్న అతి తక్కువ మార్గాల్లో పోలాండ్ ఒకటి. నాటో నుంచి ఇక్కడికి తరలించిన ఆయుధాలను రైలు, రోడ్డు మార్గాల్లో ఉక్రెయిన్కు చేరుస్తున్నారు. దీంతోపాటు పోలాండ్ కూడా సొంతంగా కొన్ని ఆయుధాలను ఉక్రెయిన్కు అందిస్తోంది. ఈ ఏడాది ప్రారంభంలో ఉక్రెయిన్ నుంచి ధాన్యం దిగుమతులపై ఐరోపా సమాఖ్య నిషేధాన్ని విధించింది. ఎందుకంటే చౌకగా లభించే ఉక్రెయిన్ ధాన్యం స్థానిక మార్కెట్లలోకి వస్తే స్థానిక రైతుల ఉపాధి దెబ్బతింటుందనే భయాలు ఈయూ దేశాల్లో ఉన్నాయి. కానీ, గత వారం ఐరోపా సమాఖ్య ఈ నిషేధాన్ని ఎత్తివేయాలని నిర్ణయించింది. దీనిని పోలాండ్, హంగేరీ, స్లోవేకియా దేశాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. తాము ఎట్టి పరిస్థితులో ఉక్రెయిన్ ధాన్యాన్ని తమ దేశంలోకి రానీయబోమని చెప్పాయి. మరోవైపు ఈ మూడు దేశాలపై ఉక్రెయిన్ నుంచి తీవ్ర నిరసన ఎదురైంది. అంతేకాదు.. ఈ మూడు దేశాలపై దావాలు కూడా దాఖలయ్యాయి. ధాన్యం వివాదంపై ఐరాసలో జెలెన్ స్కీ బుధవారం మాట్లాడుతూ ఈ దేశాలను పరుషపదాలతో విమర్శించారు. ఓ దశలో రష్యాకు సాయం చేస్తున్నాయని ఆరోపించారు. "రాజకీయంగా సాయం చేస్తున్నట్లు కనిపించినా.. ధాన్యం నుంచి లబ్ధిపొందాలని చూస్తున్నారు. వారు సొంతంగానే తమ పాత్ర పోషిస్తున్నట్లు కనిపిస్తున్నా.. మాస్కోలోని వారి కోసం అసలు వేదికను సిద్ధం చేస్తున్నారు" అని ఎద్దేవా చేశారు. జెలెన్స్కీ పరుషంగా మాట్లాడటంపై పోలాండ్ తక్షణమే స్పందించింది. ఆయన వ్యాఖ్యలను ఖండించింది. అంతేకాదు.. ఉక్రెయిన్ దౌత్యవేత్తకు సమన్లు జారీ చేసి నిరసన తెలిపింది. మరోవైపు పొలాండ్ ప్రధాని మతౌజ్ మోరవియెకి ఓ టీవీ ఇంటర్వ్యూలో స్పందిస్తూ "ఉక్రెయిన్ ధాన్యం దిగుమతుల కోసం స్థానిక మార్కెట్ను అస్థిర పర్చలేను. కానీ, మా రవాణా మార్గాలను ఉపయోగించుకొని ఆ దేశం ఎగుమతులు చేసుకోవడానికి అడ్డం చెప్పం. అలాగని ఆ ఖర్చును మేము భరించబోం. అవసరమైతే వాటి ద్వారా ఆదాయం సంపాదిస్తాం. అంతేకాదు. మేము ఉక్రెయిన్లు ఇక ఆయుధాలు ఇవ్వబోం.. మమ్మల్ని మేము అత్యాధునిక ఆయుధాలతో బలోపేతం చేసుకోవడంపై దృష్టిపెడతాము" అని వివరించారు. దీంతోపాటు ఉక్రెయిన్ ఒలిగార్ధులు అక్కడి ధాన్యాన్ని పోలిష్ మార్కెట్, స్థానిక రైతుల పరిస్థితులను పట్టించుకోకుండా తమ దేశంలోకి డంప్ చేస్తున్నారని ఆరోపించారు. నల్లసముద్రం ధాన్యం డీల్ను రద్దు చేసుకొని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ విసిరిన పాచిక పారింది. ఇది ఉక్రెయిన్ మిత్రపక్షాల మధ్య బంధం బీటలు వారేట్లు చేసింది. వాస్తవానికి పుతిన్కు ఒకప్పటి సోవియట్లోని భాగమైన తూర్పు ఐరోపా దేశాల మార్కెట్లపై మంచి అవగాహన ఉంది. దీంతో ఉక్రెయిన్ ధాన్యాన్ని నల్లసముద్రం వైపు ఎక్కువగా రానీయకపోతే.. అది భూమార్గంలో పోలాండ్ సహా ఇతర దేశాల వైపు వెళ్లాల్సి ఉంటుంది. అప్పుడు ఆయా దేశాల స్థానిక రైతులు గగ్గోలు పెట్టడం మొదలైతే.. అక్కడి ప్రభుత్వాలపై ఒత్తిడి పెరుగుతుందన్నది పుతిన్ వ్యూహం. తాజా పరిణామాలు మాస్కోకు మరింత కలిసొచ్చే అవకాశం ఉంది.

# బుర్ఖా, ఏదైనా వస్త్రంతో ముఖాన్ని కప్పివేస్తే నేరం



బుర్ఖాలను నిషేధించే బిల్లుకు పార్లమెంటు దిగువ సభ నేషనల్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. కొంతమంది ముస్లిం మహిళలు ధరించే బురఖాలతో సహా ముఖ కవచాలపై నిషేధాన్ని విధించింది. డ్రెస్ కోడ్ ఉల్లంఘించిన మహిళలకు జరిమానాలను కఠినతరం చేసే బిల్లును ఇరాన్ చట్టసభ సభ్యులు సెప్టెంబర్ 20 ఆమోదించారని ఇరాన్ మీడియా నివేదించింది. దీనికి అనుకూలంగా 152 ఓట్లు, వ్యతిరేకంగా 34 ఓట్లు పోలవగా.. ఏడుగురు గైర్హాజరయ్యారు. ఇప్పటికే ఎగువ సభ ఆమోదించిన ఈ చట్టాన్ని రైట్-వింగ్ పాపులిస్ట్ స్విస్ పీపుల్స్ పార్టీ సమర్థించింది. రెండేళ్ళ క్రితం దేశవ్యాప్తంగా దీని గురించి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. దీనిలో 51% మంది స్విస్ ఓటర్లు నిఖాబ్‌లు, బురఖాలు, అలాగే కొంతమంది నిరసనకారులు ధరించే స్కీ మాస్క్‌లు, బందన్నాలపై నిషేధం విధించడం మంచిదని అభిప్రాయం వ్యక్తం చేశారు. దీంతో దీనిని చట్టంలా తీసుకురావాలని ప్రభుత్వం భావించింది. దిగువ సభ ఆమోదంతో, నిషేధం ఇప్పుడు చట్టంగా మారింది. ఇక దీనిని ఉల్లంఘించిన వారికి భారీగానే జరిమానా విధించనున్నారు. ఈ రూల్స్ ను అతిక్రమిస్తే గరిష్టంగా 1,000 స్విస్ ఫ్రాంక్‌లు అంటే సుమారు మన కరెన్సీలో రూ. 91,300 వరుకు జరిమానా విధిస్తారు. ఇక దీనిని ముస్లిం సమూహాలు వ్యతిరేకిస్తున్నాయి. పర్పుల్ హెడ్‌స్కార్ఫ్స్ అనే ముస్లిం మహిళా గ్రూపు ప్రతినిధి ఇనెస్ ఎల్-షిఖ్ మాట్లాడుతూ స్విట్జర్లాండ్‌లో బురఖాలు ధరించిన మహిళలు కేవలం 30 మంది మాత్రమే ఉన్నారని తెలిపారు. పబ్లిక్ స్థలాలు మరియు ప్రజలకు అందుబాటులో ఉండే ప్రైవేట్ భవనాలు రెండింటిలోనూ కొన్ని మినహాయింపులు అనుమతించబడతాయి. బెల్జియం, ఫ్రాన్స్ వంటి ఇతర దేశాల్లో కూడా ఇలా ప్రైవేటు ప్రదేశాల్లో ముక్కు, నోరు, కళ్లను కప్పి వేయకూడదనే నిబంధనలు ఉన్నాయి.


చేతికి మట్టి అంటకుండా జైల్లో ఉన్న
చంద్రబాబుని టార్గెట్ చేసిన జగన్?
రఘురామరాజు చెప్పినట్టుగా
వైరస్ అటాక్ కి కుట్ర?
రాజమండ్రి జైల్లో డెంగ్యూతో
చనిపోతున్న ఖైదీలు
విషయాన్ని దాచేస్తున్న
జైలు అధికారులు
చంద్రబాబు గారి భద్రత పై
అనుమానాలు
#CBNLifeUnderThreat